LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,236 | పేజీలు -12 | సోమవారం - 21 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## యెమెన్‌లో భీకర పోరు.. 24 గంటల్లో 44 మంది మృతి




- యెమెన్‌లో ప్రభుత్వ దళాలు, హౌతీల మధ్య భీకర పోరు
- తాయిజ్, లహజ్ ప్రావిన్సుల్లో కొనసాగుతున్న ఘర్షణలు
- వ్యూహాత్మక ప్రాంతాలకు బలగాలను తరలిస్తున్న ఇరు పక్షాలు

## సౌదీకి సాయం చేస్తే ఉక్కు పిడికిలితో బదులిస్తాం: పాక్, టర్కీకి హౌతీల హెచ్చరిక




సౌదీ అరేబియాకు సైనిక మద్దతివ్వొద్దని పాకిస్థాన్, టర్కీకి హౌతీల హెచ్చరిక

జోక్యం చేసుకుంటే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయన్న హౌతీ నేత మహ్మద్ అల్-బుఖైతీ

సౌదీ, పాక్, టర్కీ మధ్య కుదిరిన 'మక్కా రక్షణ ఒప్పందం'తో పెరిగిన ఉద్రిక్తతలు




## అండమాన్‌లో అల్పపీడనం.. మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండం

- ఉత్తర అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం
- వాయుగుండంగా బలపడి ఉత్తరాంధ్ర తీరం వైపు పయనం
- సోమవారం నుంచి కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం
- తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరిక
- మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ సూచన

## ఏపీలో 9 కొత్త రైల్వే లైన్లు.. పోర్టులకు పెరగనున్న కనెక్టివిటీ




- ఏపీలో కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు రైల్వే శాఖ సన్నాహాలు
- పశ్చిమ, మధ్య భారతం నుంచి ఏపీ పోర్టులకు మెరుగైన కనెక్టివిటీ లక్ష్యం
- రాయలసీమ నుంచి పోర్టులకు దూరం తగ్గించేలా కీలక ప్రతిపాదనలు
- తెలంగాణ నుంచి శ్రీశైలానికి రైలు మార్గం ఏర్పాటుకు ప్లాన్
- ప్రయాణ సమయం, సరుకు రవాణా ఖర్చులు తగ్గించడమే ప్రధాన ఉద్దేశం

# ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది

### మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక

- భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత
- వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి: ప్రజలను కోరిన సీఎం రేవంత్
- విమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది
- మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం



హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి మిగతా 2 లో




## ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి ముహూర్తం ఖరారు

- ఈ ఏడాది 12 రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు
- సెప్టెంబర్ 25న హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం
- శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతిగా దర్శనమిస్తున్న వినాయకుడు
- అనంత చతుర్దశి రోజున నిమజ్జన కార్యక్రమం

## జగన్ డిమాండ్ చేసిన మరుసటి రోజే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన

### వైఎస్ జగన్ వార్నింగ్‌తో దిగొచ్చిన చంద్రబాబు

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జారీ చేసిన అల్టిమేటం



విజయవాడ: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జారీ చేసిన అల్టిమేటం నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలో కదలిక కనిపించింది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, కరువు మండలాలను ప్రకటించాలని జగన్ డిమాండ్ చేసిన మరుసటి రోజే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై అధికారులతో సమీక్షించిన సీఎం.. అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించనున్నట్లు శనివారం స్వయంగా వెల్లడించారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు, రైతుల సమస్యలు, మిగతా 2 లో

## వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం..

### ఇక అప్పులపైనే ఆధారపడం

కీలక ప్రాజెక్టులకు నిధుల కోసం ప్రైవేటు పెట్టుబడులపై దృష్టిపెడతాం...

పెట్టుబడిదారుల నష్టభయం తగ్గించేలా ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగిస్తాం

30 వేల ఎకరాల్లో నెట్--జీరో మెగాసిటీగా భారత్ ఫ్యూచర్ సిటీ



న్యూఢిల్లీ: తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం మిగతా 2 లో




## మీ ఆస్తులు.. మా ఆస్తులపై విచారణకు సిద్ధమా?: హరీశ్‌రావు

- కాంగ్రెస్ పాలన వల్ల ఎవరికీ లాభం లేదు
- మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఎవరికైనా ఇచ్చారా?
- 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా?"
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క కాల్వ కూడా తవ్వలేదు
- " కాంగ్రెస్ నేతలు చేస్తున్న భూ కబ్జాపై మాట్లాడినందుకే మాపై దాడి చేశారు

# విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలి

### కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు

వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైంది



హైదరాబాద్: విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని చెప్పారు. విద్యార్థులకు అందించే యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ పిల్లలకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జత యూనిఫాంను నెలాఖరులోగా అందజేస్తామని సమావేశంలో అధికారులు తెలియజేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పంపిణీ పూర్తయిందన్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్పూన్లు, కప్పులు, కార్పెట్లు, బెడ్‌షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని అధికారులు వివరించారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున, అందుకు తగినట్లు ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైందని అన్నారు. సమీక్షలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి , ఎంపీ వేం నరేందర్ రెడ్డి తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలి

### రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ సవాల్




- ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి
- కరెంటు కోతలతో రైతులు అల్లాడుతున్నారని.. రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోం
- ప్రకృతి కావాల్సినన్ని నీళ్ళు ఇచ్చినా రైతులకు సాగునీరు లేదు"
- అక్రమాలు జరిగితే ప్రజలకు చూపించి యాక్షన్ తీసుకోవాలి

# వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం..

న్యూఢిల్లీ: తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఇకపై కేవలం ప్రభుత్వ రుణాలపైనే ఆధారపడే పాత విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూర్చుకొనే విధానంలో కచ్చితమైన మార్పు రావాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో శనివారం జరిగిన 'వికసిత్ భారత్ దిశగా దేశ ప్రయాణానికి ఆర్థిక వనరుల సమీకరణ'సదస్సులో తెలంగాణ నుంచి భట్టి విక్రమార్కతోపాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, ఇతర కీలక ప్రాజెక్టుల కోసం ఇకపై ప్రైవేటు పెట్టుబడులు, సంస్థాగత నిధులు, సావరిన్ ఫండ్స్‌ను భారీగా సమీకరించే నమూనా వైపు రాష్ట్రం దృష్టి సారిస్తోందని చెప్పారు. ప్రాజెక్టుల్లో పెట్టుబడిదారుల రిస్?కను తగ్గించడానికి, వయబిలిటీ గ్యాప్ పూడ్చడానికి ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగిస్తామన్నారు. ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్యాలు (పీపీపీ), గ్రీన్ బాండ్లు, బ్లెండెడ్ ఫైనాన్స్ మార్గాలను మరింత బలోపేతం చేస్తామని భట్టి వివరించారు.

వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం..

దేశాన్ని 2047 నాటికి అభివద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సాగుతున్న వికసిత్ భారత్ ప్రయాణంలో తెలంగాణ కీలక భూమిక పోషిస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 2025--26 నాటికి తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 17.82 లక్షల కోట్లకు చేరిందన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం ఇది 10.7 శాతం వృద్ధి అని.. స్థిర ధరల ప్రకారం వాస్తవ జీఎస్‌డీపీ వృద్ధి 8.5 శాతంగా అంచనా వేశామని తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం జాతీయ సగటు రూ. 2,19,575తో పోలిస్తే దాదాపు రెండింతలు ఎక్కువగా ఉండి రూ. 4,18,931కి చేరిందని భట్టి గుర్తుచేశారు. ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను ప్రస్తుతం ఉన్న 5 శాతం నుంచి 10 శాతానికి పెంచడమే లక్ష్యమని వివరించారు. రాష్ట్ర సమతుల్య అభివృద్ధి కోసమే క్యూర్, ప్యూర్, రేర్ అనే ప్రత్యేక నమూనాను అమలు చేస్తున్నట్లు భట్టి వివరించారు. అలాగే దేశంలోనే తొలి నెట్--జీరో, ఏఐ ఆధారిత గ్రీన్ మెగాసిటీగా 30 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని భట్టి వెల్లడించారు.

### యువతే తెలంగాణ అసలైన బలం...

రాష్ట్ర యువతే తెలంగాణ అసలైన బలమని భట్టి పేర్కొన్నారు. ఉన్నత విద్యకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించేందుకు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. సామాజిక భద్రత, మెరుగైన వైద్యం, మహిళా సాధికారతతో కూడిన సమ్మిళిత అభివృద్ధే రాష్ట్ర విధానమని భట్టి వివరించారు.

# జగన్ డిమాండ్ చేసిన మరుసటి రోజే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన

విజయవాడ: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జారీ చేసిన అల్టిమేటం నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలో కదలిక కనిపించింది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, కరువు మండలాలను ప్రకటించాలని జగన్ డిమాండ్ చేసిన మరుసటి రోజే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై అధికారులతో సమీక్షించిన సీఎం.. అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించనున్నట్లు శనివారం స్వయంగా వెల్లడించారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు, రైతుల సమస్యలు, సాగునీటి కొరత, వ్యవసాయ సంక్షోభంపై వైఎస్ జగన్ ఈ నెల 17న పార్టీ నేతలతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల అధ్యక్షులు, రీజనల్ కోఆర్డినేటర్లతో జరిగిన ఈ సమీక్షలో రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. కరువు మండలాలను ప్రకటించకపోతే ఉద్యమిస్తామని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు.

వైఎస్ జగన్ ఫైర్

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, సాగునీటి కొరత, వ్యవసాయ సంక్షోభంపై జగన్ సమీక్షించారు. కరువు కాలంలో రైతులను ప్రభుత్వం గాలికొదిలేసిందని ఆరోపించారు. ఎల్‌నినో కంటే 'ఎల్లో నినో'తోనే రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందంటూ చంద్రబాబు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జూన్ నుంచి వర్షపాతం లోటు కొనసాగుతున్నప్పటికీ కరువు మండలాలను ప్రకటించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిస్తే సాగు గణనీయంగా తగ్గిందని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు.

చంద్రబాబు ప్రకటన

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై అధికారులు సమర్పించిన నివేదికలను పరిశీలించారు. సెప్టెంబర్ 24 నాటికి జిల్లా స్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సెప్టెంబర్ 29 నాటికి రాష్ట్రస్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించాలని సూచించారు. రాష్ట్రంలో 513 మండలాల్లో కరువు ఛాయలు ఉన్నట్లు అధికారుల నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. పంటల పరిస్థితి, వర్షపాతం లోటు, సాగునీటి లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కరువు మండలాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నారు.

హైరిస్క్ కేటగిరీలో 1,357 ఆర్ఎస్‌కేలు

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ పరిస్థితులపై ప్రభుత్వం రిస్క్ ఆధారిత అంచనాలు చేపట్టింది. 1,357 రైతు సేవా కేంద్రాల పరిధిలో పంటలను హైరిస్క్ కేటగిరీలో గుర్తించినట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఖరీఫ్‌లో వర్షపాతం లోటు నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు పంటల పరిస్థితిని అంచనా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

### తాగునీటి సమస్యపైనా సమీక్ష

ఇదిలా ఉండగా.. సాగుతో పాటు తాగు నీటి విషయంలోనూ జగన్ వార్నింగ్ పని చేసింది. విశాఖపట్నంలో తాగునీటి సమస్యపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని కరువు పరిస్థితులతో పాటు తాగునీరు, సాగునీటి లభ్యతపై కూడా అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

## యెమెన్‌లో భీకర పోరు.. 24 గంటల్లో 44 మంది మృతి

ఢిల్లీ: యెమెన్‌లో ప్రభుత్వ దళాలు, హౌతీ తిరుగుబాటుదారుల మధ్య ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. గత 24 గంటల్లో జరిగిన భీకర పోరులో కనీసం 44 మంది మరణించినట్లు సైనిక వర్గాలు వెల్లడించాయి. దేశ నైరుతి ప్రాంతంలోని తాయిజ్, లహిజ్ ప్రావిన్సుల్లో ఈ ఘర్షణలు చోటుచేసుకున్నాయి. తాయిజ్ ప్రావిన్సులోని అల్-కదా, అల్-వాజియా ప్రాంతాల్లో హౌతీలు జరిపిన దాడులను ప్రభుత్వ బలగాలు తిప్పికొట్టాయి. ఈ ఘర్షణల్లో ఆరుగురు ప్రభుత్వ సైనికులు, 11 మంది హౌతీ సాయుధులు మరణించారు. మరోవైపు, లహిజ్ ప్రావిన్సులో వ్యూహాత్మకంగా కీలకమైన బాబ్ అల్-మండెబ్ జలసంధి సమీపంలోని కహబూబ్ పర్వత ప్రాంతం స్వాధీనం కోసం జరిగిన పోరులో 12 మంది సైనికులు, ఒక కమాండర్‌తో సహా 15 మంది హౌతీ తిరుగుబాటుదారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల ఆరంభంలో హౌతీ రెబల్స్ కీలకమైన మోఖా నౌకాశ్రయంతో పాటు బాబ్ అల్-మండెబ్ జలసంధిలోని మయూన్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో ఈ తాజా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం ఇరు పక్షాలు ఎర్ర సముద్ర మార్గంలోని వివాదాస్పద ప్రాంతాలకు భారీగా బలగాలను తరలిస్తున్నాయి. 2014లో హౌతీలు రాజధాని సనాతో పాటు దేశంలోని ఉత్తర ప్రాంతాలను ఆక్రమించడంతో యెమెన్‌లో అంతర్యుద్ధం ప్రారంభమైంది. అనంతరం 2015లో అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రభుత్వానికి మద్దతుగా సౌదీ అరేబియా నేతృత్వంలోని సంకీర్ణ దళాలు రంగంలోకి దిగాయి. అప్పటి నుంచి దేశంలో ఘర్షణలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నాయి.

## అండమాన్‌లో అల్పపీడనం..
## మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండం

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి వర్ష సూచన వెలువడింది. ఉత్తర అండమాన్, దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇది రానున్న రోజుల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, దీని ప్రభావంతో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్తుల నిర్వహణ సంస్థ కథనం ప్రకారం, ప్రస్తుతం అండమాన్‌లో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం క్రమంగా బలపడనుంది. సోమవారం నాటికి ఇది వాయుగుండంగా, మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉంది. అనంతరం వాయవ్య దిశగా పయనించి, బుధవారం ఉదయానికి దక్షిణ ఒడిశా - ఉత్తరాంధ్ర తీరాలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో వాతావరణం మారనుంది. ఆదివారం నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై, పలుచోట్ల విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపింది. ముఖ్యంగా సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో రానున్న ఐదు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నందున మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. తీరప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి ముహూర్తం ఖరారు

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం తేదీ ఖరారైంది. ఈ ఏడాది సెప్టెంబర్ 25న, శుక్రవారం రోజున గణనాథుడిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రకటించింది. అనంత చతుర్దశి పర్వదినం సెప్టెంబర్ 25న రావడంతో, అదే రోజు నిమజ్జన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ సంవత్సరం ఖైరతాబాద్ వినాయకుడు "శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతి"గా భక్తులకు దర్శనమిస్తుండడం తెలిసిందే. ప్రతి ఏటా 11 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు, ఈసారి ఒక రోజు అదనంగా 12 రోజుల పాటు కొనసాగనుండటం విశేషం. దీంతో భక్తులకు స్వామి వారిని దర్శించుకునేందుకు అదనపు సమయం లభించనుంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే, ఈసారి కూడా భారీ ఏర్పాట్ల మధ్య మహాగణపతిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నిమజ్జనం తేదీ ఖరారు కావడంతో, భక్తులు మరియు నగర వాసులలో ఉత్సాహం నెలకొంది.

## సౌదీకి సాయం చేస్తే ఉక్కు పిడికిలితో బదులిస్తాం
## పాక్, టర్కీకి హౌతీల హెచ్చరిక

ఢిల్లీ: యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్.. పాకిస్థాన్, టర్కీ దేశాలకు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. సౌదీ అరేబియాకు మద్దతుగా సైనిక బలగాలను పంపినా లేదా ప్రత్యక్షంగా జోక్యం చేసుకున్నా 'ఉక్కు పిడికిలి'తో బదులిస్తామని స్పష్టం చేశారు. సౌదీ అరేబియా, పాకిస్థాన్, టర్కీ మధ్య ఇటీవల కుదిరిన త్రైపాక్షిక రక్షణ ఒప్పందం నేపథ్యంలో ఈ హెచ్చరికలు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను మరింత పెంచాయి. హౌతీ అన్సార్ అల్లా పొలిటికల్ బ్యూరో సభ్యుడు మహ్మద్ అల్-బుఖైతీ ఇటీవలి ఇంటర్వ్యూలలో ఈ హెచ్చరికలు చేశారు. "దేవుడి సాక్షిగా చెబుతున్నా.. ఒకవేళ పాకిస్థాన్, టర్కీ ఈ యుద్ధంలో జోక్యం చేసుకుంటే, మేము వారిపై ఉక్కు పిడికిలితో విరుచుకుపడతాం. సౌదీ అరేబియాకు బుద్ధి చెబుతున్నట్లే, ఆ రెండు దేశాలకు కూడా క్రమశిక్షణ నేర్పుతాం" అని వ్యాఖ్యానించారు. తాము సౌదీ నేతృత్వంలోని సైనిక చర్యలు, ఆర్థిక దిగ్బంధనానికి వ్యతిరేకంగా ఆత్మరక్షణ పోరాటమే చేస్తున్నామని బుఖైతీ పునరుద్ఘాటించారు. పాకిస్థాన్, టర్కీ ప్రభుత్వాలు ఈ వివాదంలో తటస్థంగా ఉండాలని, తమ సరిహద్దులకు సంబంధం లేని యుద్ధంలో తలదూర్చవద్దని ఆయన సూచించారు. ఆగస్టు 7న సౌదీ అరేబియా, పాకిస్థాన్, టర్కీలు "మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్"పై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం, మూడు దేశాల్లో ఏ ఒక్కదానిపైన దాడి జరిగినా దానిని మూడింటిపై జరిగిన దాడిగా పరిగణిస్తారు. ఈ ఒప్పందం కింద సౌదీ భూభాగాన్ని రక్షించడానికి సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ అధికారులు ఇప్పటికే ప్రకటించారు. టర్కీ కూడా సౌదీకి అవసరమైన సైనిక, సాంకేతిక సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలిచ్చింది. సౌదీలోని కీలక పరిశ్రమలు, ప్రధాన నగరాల సమీప ప్రాంతాలపై హౌతీలు డ్రోన్లు, క్షిపణులతో దాడులు తీవ్రతరం చేసిన తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే, ఈ కొత్త రక్షణ ఒప్పందం కింద విదేశీ బలగాలను యెమెన్‌లో మోహరించినట్లు ఇంకా అధికారికంగా ధ్రువీకరణ కాలేదు.

## దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలి

వనపర్తి జిల్లా: కాంగ్రెస్ నేతలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని.. దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలన్నారు. శనివారం ఆయన వనపర్తి నియోజకవర్గం పెబ్బేరులో మీడియా సమావేశంలో మాట్లాడారు.. కరెంటు కోతలతో రైతులు అల్లాడుతున్నారని.. రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమంటూ తేల్చి చెప్పారు. "ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదన్న కేటీఆర్.. నీళ్లు ఇవ్వకపోతే గల్లా పట్టుకుని అడుగుతామన్నారు. తాము తప్పు చేశామని తేలితే చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమాలు జరిగితే ప్రజలకు చూపించి యాక్షన్ తీసుకోవాలన్నారు. రైతుల దుస్థితి, సాగునీటి కష్టాలు చెప్పుకున్నారు.. ప్రకృతి కాలాన్నిచ్చినా నీళ్లు ఇచ్చిన రైతులకు సాగునీరు లేదు" అని కేటీఆర్ పేర్కొన్నారు. "ఉమ్మడి రాష్ట్రంలో ఏడు మెగా వాట్ల సామర్థ్యం ఉండేది. 24 వేల మెగా వాట్లకు విద్యుత్ సామర్థ్యం పెంచాం. అత్యుత్తమంగా కృష్ణా నీళ్లను తెలంగాణ వాడుకున్నాం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ ద్వారా ఎక్కువ నీళ్లు వాడుకున్నాం. పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చాం. ఏడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. వరద వస్తుందంటే వెంటనే నీళ్లు మళ్లించే వాళ్లం. ..చెక్ డ్యామ్‌లు, చెరువులు నింపి పాలమూరులో నీళ్లు ఇచ్చాం. రెండు సబ్ స్టేషన్లకు రైతులతో కలిసి వెళ్లాం. అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారు. ఆరు గంటలకు మించి విద్యుత్ సరఫరా కావట్లేదని రైతులు చెప్తున్నారు. లో వోల్టేజ్, తరచూ కట్ చేయడంతో మోటార్లు కాలిపోతున్నాయని అంటున్నారు. నీళ్లు, కరెంట్ ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇవ్వలేకపోతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విద్యుత్ కష్టాలు, సాగునీటి కష్టాలు చూడాలని చెప్తున్నారు. అన్ని ఉన్నప్పటికీ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్ ఉంది" అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏపీలో 9 కొత్త రైల్వే లైన్లు.. పోర్టులకు పెరగనున్న కనెక్టివిటీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే నెట్‌వర్క్‌ను గణనీయంగా విస్తరించే లక్ష్యంతో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలను అనుసంధానిస్తూ, ముఖ్యంగా ప్రధాన ఓడరేవులను కలుపుతూ మొత్తం 9 కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించింది. మధ్య, పశ్చిమ భారతదేశంలోని తెలంగాణ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని పోర్టులకు నేరుగా కనెక్టివిటీని పెంచడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన ఉద్దేశం. దీనివల్ల ప్రయాణ దూరంతో పాటు సరుకు రవాణా వ్యయం కూడా గణనీయంగా తగ్గనుంది. రాయలసీమ, దక్షిణ ప్రాంతాల నుంచి ఓడరేవులకు అనుసంధానాన్ని మెరుగుపరచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా 120 కిలోమీటర్ల పొడవైన రాజంపేట - నెల్లూరు రైల్వే లైన్‌ను ప్రతిపాదించారు. ఇది రాయలసీమ, కర్ణాటక ప్రాంతాల నుంచి కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులకు నేరుగా రవాణా సౌకర్యాన్ని కల్పిస్తుంది. అలాగే, 41.5 కిలోమీటర్ల మేర గూడూరు - దుగరాజపట్నం పోర్టు లైన్‌కు సంబంధించి తుది లొకేషన్ సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. 88.3 కిలోమీటర్ల పుత్తూరు - అత్తిపట్టు మార్గం చెన్నై ఓడరేవులకు దూరాన్ని తగ్గిస్తుండగా, దీనికి సంబంధించిన డీపీఆర్ ప్రస్తుతం సిద్ధమవుతోంది. ఉత్తరాంధ్ర, ఏజెన్సీ ప్రాంతాల కనెక్టివిటీకి కూడా రైల్వే శాఖ ప్రాధాన్యమిచ్చింది. 150 కిలోమీటర్ల మేర ప్రతిపాదించిన చింతూరు - సామర్లకోట రైల్వే లైన్ ద్వారా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కాకినాడ పోర్టుతో నేరుగా సంబంధం ఏర్పడుతుంది. అదేవిధంగా, ఇప్పటికే మంజూరైన ఒడిశాలోని తెరుబాలి - గుణుపూర్ (73.6 కి.మీ) లైన్ ములపేట పోర్టుకు సరుకు రవాణాను మరింత సులభతరం చేయనుంది. వీటితో పాటు, తెలంగాణ నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలానికి రైలు మార్గాన్ని అందుబాటులోకి తెచ్చేలా 290 కిలోమీటర్ల పొడవైన సికింద్రాబాద్ - శ్రీశైలం - మార్కాపురం లైన్ కూడా ప్రతిపాదనల్లో ఉంది. గద్వాల - మాచర్ల (184.2 కి.మీ), దొనకొండ - ఒంగోలు (119.6 కి.మీ), దూపాడు - బేతంచెర్ల (53.9 కి.మీ) లైన్లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఈ మార్గాలు దొనకొండ, ఓర్వకల్ పారిశ్రామిక ప్రాంతాలను ఓడరేవులతో అనుసంధానిస్తాయి. ఈ ప్రాజెక్టులు పట్టాలెక్కితే రాష్ట్ర వాణిజ్య, ఆర్థిక రంగాలు సరికొత్త పుంతలు తొక్కుతాయని భావిస్తున్నారు.

## మీ ఆస్తులు.. మా ఆస్తులపై విచారణకు సిద్ధమా?

మోటకొండూరు: కాంగ్రెస్ పాలన వల్ల ఎవరికీ లాభం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఎవరికైనా ఇచ్చారా? 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా?" అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఆపేశారని విమర్శించారు. యాదాద్రి జిల్లా మోటకొండూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి, వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. సాధారణ యువతకు లబ్ధి చేకూరలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క కాల్వ కూడా తవ్వలేదని ఆక్షేపించారు. " కాంగ్రెస్ నేతలు చేస్తున్న భూ కబ్జాపై మాట్లాడినందుకే మాపై దాడి చేశారు. మీ ఆస్తులు, మా ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? ఇక్కడ యాత్రలు చేయడం కాదు.. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ఎంపీలు దిల్లీలో కొట్లాడాలి. మీ యాత్రలు రేవంత్‌రెడ్డి ఇంటికి చేయండి" అని హరీశ్‌రావు అన్నారు.

తెలంగాణలో పోలీసు వ్యవస్థ బతికే ఉందా?: ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

కాంగ్రెస్ నేతలు ప్రైవేటు ఆస్తులపై దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ బతికే ఉందా?అని ప్రశ్నించారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు భూముల పరిశీలనకు వెళ్లడంపై ఆయన మండిపడ్డారు. దాడులు చేస్తామన్నవారిని బందోబస్తుతో పంపిస్తున్నారని, తాము నిరసన చేస్తామంటే ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వడం లేదని ఆక్షేపించారు. ఫాంహౌస్‌ల చుట్టూ తిరుగుతున్న వారిని పోలీసులు ఎందుకు అడ్డుకోవట్లేదని ప్రశ్నించారు.

## పిఠాపురంలో రూ. 1,500 కోట్ల అభివృద్ధి
## పనులను ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్



అమరావతి: ఏపీ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, సుమారు రూ. 1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. పర్యటనలో భాగంగా సోమవారం, రూ. 9.59 కోట్లతో ఆధునికీకరించిన నాగులాపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకాన్ని పవన్ కళ్యాణ్ ప్రజలకు అంకితం చేయనున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ పథకం ద్వారా చివరి గ్రామాలకు నీరు అందడం లేదన్న సమస్యకు ఈ ఆధునికీకరణతో పరిష్కారం లభించనుంది. దీని ద్వారా 52 ఆవాసాల్లోని సుమారు 97 వేల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీంతో పాటు, పిఠాపురం పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం కోసం ఏర్పాటు చేసిన 'పీఠికాపుర వనం', చందుర్తి-తాటిపర్తి బీటీ రోడ్డును కూడా ఆయన ప్రారంభించనున్నారు. మంగళవారం నిర్వహించే బహిరంగ సభలో నియోజకవర్గ రూపురేఖలు మార్చే కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. పిఠాపురం ప్రజల చిరకాల వాంఛ అయిన రూ. 200 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్, రూ. 118 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జి, రూ. 323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి భారీ పనులకు ఆయన శ్రీకారం చుడతారు. వీటితో పాటు జల్ జీవన్ మిషన్, అమృత్ 2.0 పథకాల కింద పలు తాగునీటి ప్రాజెక్టులకు కూడా పచ్చజెండా ఊపనున్నారు. ఈ అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలకు కూడా పవన్ ప్రాధాన్యత ఇస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలను అందజేయనున్నారు. ఉప్పాడ తీరప్రాంత మత్స్యకారులకు ఆధునిక లైఫ్ జాకెట్లు, డ్రై ఫిష్ యూనిట్లు, ఐస్ బాక్సులతో కూడిన మోటార్ సైకిళ్లను పంపిణీ చేసి వారి జీవనోపాధికి భరోసా కల్పించనున్నారు. అదేవిధంగా, 89 మంది లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాలు అందించి వారి భూములపై హక్కులు కల్పించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటన ద్వారా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పవన్ కళ్యాణ్ పటిష్ఠమైన పునాదులు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్రాజెక్టును పదేళ్లుగా
## బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది



హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

మూడు ప్యాకేజీల్లో పనులు

విమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్‌వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ. 213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

## 1978 నుంచి జారీ చేసిన
## ఇంటర్ సర్టిఫికెట్లను డిజిటలైజ్ చేయాలి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యారంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా వైవిధ్యమైన సంస్కరణలకు తెరలేపారు. ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధ్యక్షతన జరిగిన ఇంటర్ బోర్డు 78వ పాలకవర్గ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకుంటూ అనేక కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేశారు. నకిలీ సర్టిఫికెట్ల అక్రమాలకు శాశ్వతంగా ముగింపు పలకాలనే దృఢ సంకల్పంతో 1978 నుంచి జారీ చేసిన ఇంటర్మీడియట్ విద్యార్హత పత్రాలన్నింటినీ సమగ్రంగా డిజిటలైజ్ చేయాలని ప్రతిపాదించారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు ఈ రికార్డులను అత్యాధునిక 'బ్లాక్‌చైన్ టెక్నాలజీ'తో అనుసంధానించనున్నారు. విద్యా పునర్నిర్మాణంతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి తీపి కబురు అందిస్తూ వారి పదవీ విరమణ వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ తుది తీర్మానం చేశారు. దీనికితోడు పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేసే క్రమంలో ఇన్విజిలేటర్లు, మూల్యాంకనదారుల శ్రమను గుర్తించి వారు అందుకునే భత్యాలను ఏకంగా 25 శాతం వరకు పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. పరీక్షల్లో విద్యార్థుల సౌకర్యార్థం థియరీ సబ్జెక్టులకు 32 పేజీల బుక్‌లెట్లను అందించనున్నారు. మూల్యాంకనంలో ఏమాత్రం అలసత్వం వహించినా లేదా తీవ్రమైన తప్పులకు పాల్పడినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది.

## తెలంగాణకు భారీ వర్ష సూచన..
## మూడు రోజులు అప్రమత్తం



హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉండటంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని ఆదివారం విడుదల చేసిన బులెటిన్‌లో స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే, ఆది, సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం ఉదయం ఉత్తర అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం, పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ఇది సోమవారం (సెప్టెంబర్ 21) నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా, మంగళవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. బుధవారం ఉదయానికి ఈ వాయుగుండం ఉత్తర ఆంధ్రప్రదేశ్-దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలోకి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో సెప్టెంబర్ 24న తెలంగాణలోని మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ ప్రత్యేకంగా హెచ్చరించింది. అలాగే ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల సహా మరికొన్ని జిల్లాల్లో గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇదిలా ఉండగా, దక్షిణ కోస్తాంధ్ర, దాని పరిసర పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ కేంద్రం వివరించింది. గడిచిన 24 గంటల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో అత్యధికంగా 13.9 సెం.మీ., ములుగు జిల్లా ఏటూరునాగారంలో 10.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. తాజా హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం: హరీశ్ రావు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు. "అవకాశం ఉన్నప్పటికీ విద్యుదుత్పత్తి చేయకుండా బొగ్గు కొరత అనే సాకుతో కరెంట్ కోతలు విధిస్తున్నారు. కేసీఆర్ గారి హయాంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. ఇప్పుడు కేవలం 6-7 గంటల నాణ్యత లేని విద్యుత్ మాత్రమే వస్తోంది. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. కృష్ణా నదిలో నీళు ్లన్నా కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి లిఫ్టులను ఆన్ చేయడం లేదు," అని హరీశ్ రావు మండిపడ్డారు. మూడు పంటల నుంచి రైతుబంధు నిధులు విడుదల చేయలేదని, కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఆపలేదని గుర్తుచేశారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిపై ప్రమాణం చేసి కూడా సీఎం రేవంత్ రెడ్డి దేవుణ్ని మోసం చేశారని ఆరోపించారు. బాండ్ పేపర్లపై ఇచ్చిన 420 హామీలు, గొర్రెల పంపిణీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ఊసే లేదని విమర్శించారు. తనను ప్రశ్నించినందుకు పిట్ట బెదిరింపులకు పాల్పడితే భయపడేది లేదని, ఆయన సంగతి చూస్తామని హెచ్చరించారు. "కేసీఆర్‌పై బురద చల్లితే రైతులకు న్యాయం జరగదు. పాలించడం చేతకాకపోతే నుదుటిపై 'నామమ్' రాసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని హరీశ్ రావు హితవు పలికారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

# కరువు కోరల్లో అన్నదాత

వానలు లేక పంటలు ఎండుతున్నా.. ప్రభుత్వ స్పందన ఎక్కడ? ఉక్లా, భూక్య శివ నాయక్ డిమాండ్



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్ న్యూస్) :** తెలంగాణలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని అన్నదాతలు ఆందోళనలో ఉన్నారని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ ఉక్లా అన్నారు. కారేపల్లి మండలం ఉమ్మడి గుంపెల్లగూడెం పంచాయతీ పరిధిలోని పాత చెన్నెగలగడ్డలో రైతులతో మాట్లాడిన ఆయన, జిల్లా నాయకులు భూక్య శివ నాయక్‌తో కలిసి కరువు పరిస్థితులను పరిశీలించారు. జూన్ నుంచి ఇప్పటివరకు సాధారణ వర్షపాతంతో పోలిస్తే 22.5 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. వర్షాభావంతో భూగర్భ జలాలు తగ్గిపోయి బావులు, బోర్లలో నీటిమట్టాలు అడుగంటుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కరువు పరిస్థితులు తీవ్రతరమవుతున్నాయని అన్నారు. వర్షాలు సక్రమంగా లేకపోవడంతో వరి, పత్తి, ఇతర మెట్ట పంటలపై తీవ్ర ప్రభావం పడుతోందని తెలిపారు. భూమిలో తేమ తగ్గడంతో పంటల ఎదుగుదల మందగించి ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణను కరువు రాష్ట్రంగా గుర్తించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఏఐకేఎంఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య శివ, వంగూరి వెంకన్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు సాంబ, చుంచు నాగమణి, కౌసల్య, వెంకటరమణ, నాగేశ్వరరావు, ఆర్.ఎం. కాంతమ్మ, పుల్లయ్య, శ్రీరాములు, కోటేష్, రవి, శాంతక్క తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి.

పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.

నల్లగొండలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా రైతులు తరలిరావాలి .



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** రైతు సంఘం జాతీయ మహాసభలను నవంబర్ 15 నుంచి 20వ తేదీ వరకు నల్లగొండలో నిర్వహిస్తున్న సందర్భంగా, మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నల్లగొండ మండలం చందనపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ మహాసభలకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, రైతుల మోటార్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తామనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు సమగ్రంగా ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో విద్యుత్ కోతల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి వ్యవసాయ అవసరాలకు సరిపడా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్, సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర వంటి అంశాలపై ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.నల్లగొండలోని ఎన్జీ కాలేజీలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. రైతాంగ సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించి, వాటి పరిష్కారం కోసం జరిగే ఈ మహాసభల్లో రైతులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.చందనపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు ఉప్పుల గోపాలు, పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న, గ్రామ కార్యదర్శి గంగుల యాదయ్య, నాయకులు రూపని లింగయ్య, తంతనపల్లి సైదమ్మ, నల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.రైతు సంఘం జాతీయ మహాసభలు నల్లగొండలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.

## ఆయిల్ ఫాం సాగును అడ్డుకుంటున్నదెవరు..

ఫ్యాక్టరీ నిర్మాణంపై నీలినీడలు

తాజాగా అసెంబ్లీలో లేవనెత్తిన ఎమ్మెల్యే ఏలేటి





నిర్మల్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తృతంగా సాగవుతున్న ప్పటికీ స్థానికంగా ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కాకపోవడం రైతులను తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సోన్ మండలం పాక్ పట్ల సమీపంలో తలపెట్టిన ఈ ఫ్యాక్టరీ నిర్మాణం శ్రీరామసా గర్ ప్రాజెక్టు బఫర్ జోన్ నిబంధనల కారణంగా నిలిచిపో యింది. కోసిన 48 గంటల్లోగా గెలలను ప్రాసెసింగ్ యూనిట్ కు చేర్చాల్సి ఉండగా, సుదూరంలోని ఖమ్మం జిల్లాకు తరలిం చడం కష్టసాధ్యంగా మారింది. ఈ ఏడాది భారీ దిగుబడులు వస్తుండటంతో రవాణా భారం, ఇబ్బందులు తాళలేక రైతులుతీవ్రంగా నష్టపోతున్నారు. అసెంబ్లీ వేదికగా ఈ సమస్యపై చర్చ జరగగా, అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు, ప్రతివి మర్శలు తారస్థాయికి చేరాయి. పార్టీల రాజకీయ లబ్ది కోసం జరుగుతున్న వాదనలతో అసలు సమ స్య పక్కదారి పడు తోందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జలాలు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుని అక్కడే ఫ్యాక్ట రీని పూర్తి చేయాలని లేదా ప్రత్యామ్నాయ ప్రాంతానికి తరలిం చాలని కోరుతున్నారు.

## దేశంలో ఏ ఎన్నిక జరిగిన బిజెపి దాని అనుబంధ సంస్థల విజయపరంపర

దేశ రాజధాని ఢిల్లీ యూనివర్సిటీలో ఏబీవీపీ ప్రభంజనం



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 20 :** దేశ రాజధాని ఢిల్లీ యూనివర్సిటీలో ప్రతిష్టాత్మకంగా జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికలలో ఏబీవీపీ ఘన విజయం సాధించడంపై బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాశీనాథ్ హర్షం వ్యక్తం చేశారు కాంగ్రెస్ అనుబంధం విద్యార్థి సంఘం అంబఈ పేరు మీద ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టులు సమాజ్వాది మమతా బెనర్జీ, ఆప్ తదితరులు ఏకమై పోటీచేసిన ఒక్క స్థానాన్ని కూడా గెలవలేకపోయారు. అధ్యక్ష కార్యదర్శులు సంయుక్త కార్యదర్శిగా ఏబీవీపీ బారి మెజార్టీతో గెలవడం జాతీయవాదుల విజయం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన వాళ్లు గోరంగా ఓడిపోవడం చెంపపెట్టు లాంటివి అదేవిధంగా ఇటీవల ఢిల్లీ కేంద్రంలో విద్యార్థులను రెచ్చు గొట్టి జెన్ జి లు అందరూ మోడీకి వ్యతిరేకంగా ఉన్నారని కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో విద్యార్థి ఉద్యమాలు చేసి విద్యార్థులు కాకుండా దేశద్రోహులను పోగుచేసి కేంద్ర ప్రభుత్వాన్ని బదనం చేయాలని చూసిన వీళ్లు ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థులు తగిన బుద్ధి చెప్పారు. దేశంలో జాతీయవాదులు దేశభక్తులకు తిరుగు లేదని ఎన్నికలు నిరూపించడం జరిగినాయి జాతీయవాదులతో పోరాటం నిప్పుతో తెల్లగడ్డమని ఇప్పటికైనా గ్రహించాలని రానున్న రోజుల్లో తప్పుడు ప్రచారాలు మానుకొని వాస్తవాలు మాట్లాడితే ప్రజలు మన్నిస్తారని కాంగ్రెస్కు ఇతవు చెప్పడం జరుగుతుంది.

# పిడుగుపాటుకు మూగజీవాలు బలి



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 20 :** (సారంగాపూర్ మండల్) నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం కౌట్లకి గ్రామంలో పిడుగుపాటుతో ఆరు బర్లు మృతి మృతి చెందాయి. దీంతో రైతు దిక్కు తోచని స్థితిలో పడిపోయారు. ఆరు బర్లు మృతి చెందడంతో దాదాపుగా లక్ష నుండి 1,50,000 నష్టం జరిగినట్లు ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అంతేకాకుండా జిల్లా సోన్ మండల్ జఫ్ఫా పూర్ గ్రామంలో నడి మధ్యలో ఉన్న ఇంటి లోని కొబ్బరి చెట్టుపై పిడుగు పడడం పచ్చని కొబ్బరి చెట్టు అగ్నికీలలు ఎగిరి పడడంతో గ్రామంలోని ప్రజలందరూ ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. పిడుగు పడిన సమయంలో భూమి కూడా కనిపించిందని గ్రామస్తులు చెబుతున్నారు.

## బ్రెయిన్ ట్యూమర్ బాధితుడికి ఎమ్మెల్యే అండ



**ఆదిలాబాద్ సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్) ఖానాపూర్ :** ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాలతో పాల మల్లేష్ బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న విషయం తెలుసుకుని వైద్యం కోసం రూ. 2.50 లక్షల ఎూజ మంజూరు చేయించారు. ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యేకు మల్లేష్ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. మల్లేష్ త్వరగా కోలుకోవాలని ఐజజ ఉపాధ్యక్షులు రాజరా సత్యం ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నిమ్మల రమేష్, గుమ్ముల అశోక్, తోట సత్యం, అమానుల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు

## ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య

**అదిలాబాద్ సెప్టెంబర్ 20,(లోకల్ గైడ్) :** ఇచ్చోడ: పేద, ధనికతేడా లేకుండా ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతోనే బస్సు యాత్ర ప్రారంభించినట్లు తెలంగాణ విద్యా కమిషన్ మాజీ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. యాత్రలో భాగంగా శనివారం రాత్రి మండలంలోని జామిడి గ్రామాన్ని సందర్శించి స్థానికులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి పీపు ల్స్ ఫ్రంట్ బస్యాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు. అందరికి సమానంగా నాణ్యమైన విద్య అందించడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ఇందులో చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు బాలాజీ, అనంద్, రమేశ్, దళిత బహుజన్ ఫ్రంట్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్థానికంగానే ఐటి ఉద్యోగాల కల్పనలో కృషి

అదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్

**అదిలాబాదు లోకల్ గాడ్ సెప్టెంబర్ 20 :** ఆదిలాబాద్: జిల్లా యువతకు స్థానికంగానే ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని డీసీసీ అధ్యక్షుడు నరేశ్ జాదవ్ అన్నారు. ఎన్హెచ్ 44ను ఆనుకుని నిర్మాణం పూర్తయిన ఐటీ టవర్ త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్రెడ్డితో పాటు పలువురు నాయకులతో కలిసి టవర్ను శనివారం సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు త్వరలో ఐటీ టవర్ను ప్రారంభించడంతో పాటు కంపెనీలు తమ కార్యకలాపాలు నిర్వహించేలా ఆహ్వానిస్తున్నట్లు ఇటీవల అసెంబ్లీలో ప్రకటించారని తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించే అవకాశాలున్నాయని వెల్లడించారు. మంత్రి శ్రీధర్ బాబు, ఇన్చార్జి మంత్రి జూపలి కృష్ణారావు తదితరులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఐటీ కంపెనీలు ఆదిలాబాద్లో కార్యకలాపాలు ప్రారంభిస్తే స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఇది జిల్లా అభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బట్టిసావర్గాం సర్పంచ్ శ్రీనివాస్రెడ్డి, నాయకులు దుర్గం శేఖర్, బాలూరి గోవర్ధన్రెడ్డి, గంద్రత్ సుజాత, సాజిద్ ఖాన్, గోక గణేశడ్డి, అంబకంటి అశోక్, బెజ్జంకి అనిల్, ప్రేమల తదితరులు పాల్గొన్నారు.

## చేపల విత్తన ఉత్పత్తి పై దృష్టి సారించని అధికారులు

డబ్బుల కోసం ప్రైవేట్ వారిపై ఆధారపడుతున్న అధికారులు

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 20:** అనువైన వాతావరణం.. అపారమైన వనరులున్నా.. చేప పిల్లల విత్తనోత్పత్తిపై అధికారులు దృష్టి సారించడం లేదు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఫిష్ సీడ్ ఫాంలలో చేప పిల్లల పెంపునకు అవకాశముంది. కానీ ఏటా మత్స్యశాఖ రూ.5 కోట్లు వెచ్చించి ప్రైవేట్గా చేపపిల్లలను కొనుగోలు చేస్తోంది. ఇది గుత్తేదారులకు వరంగా మారింది. ప్రభుత్వం ఏటా టెండర్లు నిర్వహించి ఉమ్మడి జిల్లాలోని చెరువుల్లో చేప పిల్లలు వదిలే బాధ్యత గుత్తేదారులకు అప్పగిస్తోంది. రూ. కోట్లు వెచ్చించి కొనుగోలు చేస్తున్నా.. ఆశించిన ప్రయోజనం నెరవేరడం లేదు. నాసిరకం, నాణ్యత లేనివి, పరిమాణం తక్కువగా ఉం చేప పిల్లలను వదిలి గుత్తేదారులు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో భారీ, మధ్యతరహా ప్రాజెక్టులతోపాటుఅనేక చిన్ననీటి వనరులు ఉన్నాయి. ఉన్న నీటి వనరుల్లో అయిదు కోట్ల చేపలు ఉత్పత్తి చేసేందుకు వీలున్నా ప్రభుత్వం దృష్టి సారించలేదు. సాత్నాల, కడెం ప్రాజెక్టుల పరిధిలో మత్స్య విత్తన క్షేత్రాలు ఉన్నాయి. జిల్లాలో 60 వేల మంది మత్స్యకారులు ఉన్నారు.ఇందులో 25 వేల మంది మత్స్య పరిశ్రమ వల్ల ఉపాది పొందుతున్నారు. 207 మత్స్య సహకార సంఘాలు ఉన్నాయి.

## స్వప్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శశి హార్ట్ కేర్ సెంటర్ ప్రారంభం




స్వప్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శశి హార్ట్ కేర్ సెంటర్ను బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన హార్ట్ కేర్ సెంటర్ ద్వారా ప్రజలకు ఆధునిక గుండె వైద్య సేవలు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

# డ్రోన్ల ద్వారా గంజాయి పట్టివేత

పంట పొలాల్లో సాగు చేస్తున్న గంజాయిని డ్రోన్ల ద్వారా పట్టుకుంటున్న అధికారులు



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 20:** జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో గంజాయి గుప్పుమంటోంది. అంతర పంటగా సాగుచేస్తున్నారు. కానీ పోలీసులు వివిధ ప్రాంతాల్లోని పంటలను డ్రోన్ ద్వారా పరిశీలించి సాగు చేసిన గంజాయి మొక్కలు గుర్తిస్తున్నారు. స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితులను పట్టుకుంటున్నారు. ఇటీవల గంజాయి సాగు చేసిన వ్యక్తుల్లో ఓ గ్రామ సర్పంచి భర్త ఉండటం కలకలం రేపుతోంది.ఆదిలాబాద్ గ్రామీణ మండలం మారుమూల పంచాయతీ అల్లికోరి పరిధిలోని పొటంలొద్ది గ్రామంలో రూ.38. లక్షల విలువైన 385 గంజాయి మొక్కలు లభించాయి. నిందితుల్లో సర్పంచి భర్త ఉండటం చర్చనీయాంశంగా మారింది. ఆయనపై కేసు నమోదైంది.కొందరు అటవీ హక్కు పత్రాలు ఉన్న భూముల్లో గంజాయి సాగు చేస్తున్నారు. ఈ వ్యవహారంలో కొంతమంది వ్యాపారులు గిరిజన రైతులను బలిపశువులను చేస్తున్నారు. ఇచ్చోడ మండలం సోన్పల్లి గ్రామంలో పంటల మాటున 420 గంజాయి మొక్కలను ఇచ్చోడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. గాంధీనగర్ గ్రామశివారులో పత్తిలో అంతర పంటగా సాగు చేసిన 5 గంజాయి మొక్కలు, 67 గ్రాముల ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గాదిగూడ మండలం పరస్వాడ-బి గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో పత్తి అంతర పంటగా సాగు చేసిన 60 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నారు. అల్లికోరి పంచాయతీలో 306 జనాభా ఉండగా..179 నివాసాలు ఉంటాయి. అందులో పొటంలొద్దిలో 50 కుటుంబాలు, 127 వరకు జనాభా ఉంటుంది. గ్రామానికి సమీపంలోనే గంజాయిని సాగు చేశారు. 6 ఎకరాల పొలంలో పత్తి మొక్కల మధ్య కన్పించకుండా గంజాయి మొక్కలు పెంచుతున్నారు. పోలీసులు డ్రోన్ సాయంతో పొలం మొత్తం గాలించి ఆ గంజాయి మొక్కలు గుర్తించారు. ఇక్కడ భారీగా గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# వణికిస్తున్న వైరల్ ఫీవర్లు

**అదిలాబాద్ సెప్టెంబర్ 20(లోకల్ గైడ్)ఉట్నూరు : :** వాతావరణ మార్పులతో ఏజెన్సీలోని ఉట్నూరు, ఇంద్రవెల్లి, నార్నూర్ మండలాల్లో వారం రోజులుగా జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఒకరి నుంచి మరొకరికి సోకుతున్నాయి. జ్వరం, జలుబు, దగ్గు, విరేచనాలు, ఒంటి నొప్పులతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై వైరస్, బ్యాక్టీరియా ప్రభావం చూపుతున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. వారం రోజుల నుంచి దంతనపల్లి, శ్యాంపూర్, హస్నాపూర్ పీహెచ్లలో పరీక్షలు నిర్వహించుకున్ని వారిలో 60 నుంచి 80 మంది జ్వరం బారినపడినట్లు వైద్యసిబ్బంది తెలిపారు.పలువురికి ప్లేట్లెట్లు తగ్గుతున్నాయి. కొందరు టైఫాయిడ్, మలేరియా జ్వరాల బారిన పడుతున్నారు. ఉట్నూరు, ఇంద్రవెల్లి మండలాల్లో పలువురు డెంగీ బారిన పడ్డారు. హస్నాపూర్ పీహెచ్సీ పరిధిలో వారం కిందట జ్వరంతో ఓ వ్యక్తి ప్రైవేటు వైద్యుడిని సంప్రదించం రక్త పరీక్షలు నిర్వహించి డెంగీగా నిర్ధారించారు.చికిత్స కోసం ఆదిలాబాద్ వెళ్లగా అక్కడ పరీక్షలు చేయించిన వైద్యులు ఆయనకు డెంగీ సోకలేదని తేల్చారు.శ్యాంపూర్ పీహెచ్సీ పరిధిలో ఓ చిన్నారి డెంగీ బారిన పడగా, ఆదిలాబాద్లో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఉట్నూరు మండలం శాంతినగర్కు చెందిన ఒకరు, మండల కేంద్రంలో మరొకరు డెంగీ బారిన పడి నిర్మల్, మంచిర్యాల ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.

వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం

గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. ప్రజలు రోగాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్నాం. జ్వర లక్షణాలు కనిపిస్తే వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నాం.

నిర్మల్ జిల్లా డి ఎం ఐ హెచ్ ఓ రాజేందర్

**పిడుగు పడి ఆరు గేదెల మృతి... కన్నీళ్ల పర్యంతమైతున్న రైతులు..**

**ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ సెప్టెంబర్ 21, (లోకల్ గైడ్) :** నిర్మల్ జిల్లా నిర్మల్ రూరల్ మండలంలోని కౌట్లకే గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షంలో పిడుగు పడి ఆరు గేదెలు మృతి చెందాయి. సిద్దులకుంట రోడ్డులో ఉన్న పశువుల మందలో ఉన్న ఈ గేదెలపై పిడుగు పడడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాయి. భారీ శబ్దంతో పిడుగు పడడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. మందలో ఉన్న గేదెలు భయంతో పరుగులు తీశాయని ప్రత్యక్ష శాశ్వతం తెలిపారు. గేదెల మందపై కురుస్తున్న వర్షం లోనే భారీ శబ్దంతో పిడుగు పడడంతో ఆరు గేదెల మృతి వాతపడ్డాయి దీంతో సంబంధిత గేదెల యజమానులు రైతులు కన్నీళ్ళ పర్యంతం అవుతూ తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ప్రభుత్వం తమను తక్షణమే ఆదుకోవాలని కోరారు.భయంతో ఉలిక్కి పడ్డాం... ఆదివారం మధ్యాహ్నం ఒకేసారి వాతావరణం లో మార్పు వచ్చేసి ఉరుములు మెరుపులతో వర్షం కురవడంతో పాటు భారీ శబ్దంతో పిడుగు పడటంతో తమంత ఉలిక్కిపడ్డామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మల్ రూరల్ మండలంలోని కౌట్ల(కే) జాఫ్రాపూర్ గ్రామాలలో వేరువేరుగా పిడుగులు పడడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. జాఫర్ గ్రామ నడిబొడ్డున ఉన్న పాత పటేల్ ల గృహ ఆవరణలో ఉన్న కొబ్బరి చెట్టుపై పిడుగు పడి మంటలు చెల్లరేగాయి. దీంతో గతంలో ఎప్పుడు లేని విధంగా తమ గ్రామంలో భారీ శబ్దము రావడంతో గ్రామస్తులు ఉలికి పడడంతో పాటు ఎక్కడ ఏమి జరిగిందన్న దానిపై ఆరా తీసి గ్రామ నడిబొడ్డున కొబ్బరి చెట్టుపై పిడుగు పడినట్లు గమనించి తక్షణమే అప్రమతమయ్యారు. చెట్టు సమీపంలో చెట్టు కింద ఎవరైనా ఉండి ఉంటే ఎంత పెద్ద ప్రాణాపాయం జరిగి ఉండేదోనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా రూరల్ మండలంలో మూడు కిలోమీటర్ల మేర దూరంలోనే ఉన్న రెండు గ్రామాలలో సంఘటనలు చోటు చేసుకోవడంతో స్థానికులు భీతిల్లిపోతున్నారు.

## పిడుగు పడి ఆరు గేదెల మృతి...
## కన్నీళ్ల పర్యంతమైతున్న రైతులు..



ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ సెప్టెంబర్ 21, (లోకల్ గైడ్) : నిర్మల్ జిల్లా నిర్మల్ రూరల్ మండలంలోని కౌట్లకే గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షంలో పిడుగు పడి ఆరు గేదెలు మృతి చెందాయి. సిద్దులకుంట రోడ్డులో ఉన్న పశువుల మందలో ఉన్న ఈ గేదెలపై పిడుగు పడడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాయి. భారీ శబ్దంతో పిడుగు పడడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. మందలో ఉన్న గేదెలు భయంతో పరుగులు తీశాయని ప్రత్యక్ష శాశ్వతం తెలిపారు. గేదెల మందపై కురుస్తున్న వర్షం లోనే భారీ శబ్దంతో పిడుగు పడడంతో ఆరు గేదెల మృతి వాతపడ్డాయి దీంతో సంబంధిత గేదెల యజమానులు రైతులు కన్నీళ్ళ పర్యంతం అవుతూ తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ప్రభుత్వం తమను తక్షణమే ఆదుకోవాలని కోరారు. భయంతో ఉలిక్కి పడ్డాం... ఆదివారం మధ్యాహ్నం ఒకేసారి వాతావరణం లో మార్పు వచ్చేసి ఉరుములు మెరుపులతో వర్షం కురవడంతో పాటు భారీ శబ్దంతో పిడుగు పడటంతో తమంత ఉలిక్కిపడ్డామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మల్ రూరల్ మండలంలోని కౌట్ల(కే) జాఫ్రాపూర్ గ్రామాలలో వేరువేరుగా పిడుగులు పడడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. జాఫర్ గ్రామ నడిబొడ్డున ఉన్న పాత పటేల్ ల గృహ ఆవరణలో ఉన్న కొబ్బరి చెట్టుపై పిడుగు పడి మంటలు చెల్లరేగాయి. దీంతో గతంలో ఎప్పుడు లేని విధంగా తమ గ్రామంలో భారీ శబ్దము రావడంతో గ్రామస్తులు ఉలికి పడడంతో పాటు ఎక్కడ ఏమి జరిగిందన్న దానిపై ఆరా తీసి గ్రామ నడిబొడ్డున కొబ్బరి చెట్టుపై పిడుగు పడినట్లు గమనించి తక్షణమే అప్రమతమయ్యారు. చెట్టు సమీపంలో చెట్టు కింద ఎవరైనా ఉండి ఉంటే ఎంత పెద్ద ప్రాణాపాయం జరిగి ఉండేదోనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా రూరల్ మండలంలో మూడు కిలోమీటర్ల మేర దూరంలోనే ఉన్న రెండు గ్రామాలలో సంఘటనలు చోటు చేసుకోవడంతో స్థానికులు భీతిల్లిపోతున్నారు.

## బావాపూర్‌లో సర్పంచ్ లక్ష్మి దంపతులను పరామర్శించిన కూచాడి శ్రీహరిరావు





**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 (నిర్మల్) :** లక్ష్మణ్‌చందా మండలం బావాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ లక్ష్మి, ఆమె భర్త అంజయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో లక్ష్మణ్‌చందా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహార్ కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాల జారీలో సరళత కోసం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 ఖానాపూర్ :** మహార్ కులస్తులకు ప్రస్తుతం ఆర్డీఓ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతున్న నేపథ్యంలో, వాటిని మండల స్థాయిలోనే ఎంఆర్ఓ (తహసీల్దార్) ద్వారా జారీ చేసేలా చర్యలు తీసు కోవాలని అసె ంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారిని ఈ ప్రాంత మహార్ కులస్తులు సన్మానించారు.కుల ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రక్రియను సరళతరం చేయాలన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారి చొరవకు కృతజ్ఞతలు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




## యూపిఐ చెల్లింపులపై మోదీ చార్జిలను రద్దు చేయాలి

### నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



**లోకల్ గైడ్ కురవి సెప్టెంబర్ 20 :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో యూపీఐ చెల్లింపులపై చార్జీలను వేసే విధానాన్ని మోదీ కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు కురవి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తురక రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నగదు రహిత ఆర్థిక వ్యవస్థ అని, యూపీఐ చెల్లింపులకు ప్రజలను అలవాటు చేసిన మోదీ ప్రభుత్వం, పేద,మధ్యతరగతి వర్గం ప్రజలపై భారం పడే విధంగా మోసపూరిత విధానాలతో యూపీఐ వినియోగదారులపై కేంద్ర ప్రభుత్వం 0.4% చార్జీలను వసూలు చేయడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు సామాన్యులపై భారం పడదని చెబుతూనే వ్యాపారస్తులపై వేసే యూపిఐ,ఎం డి ఆర్ చార్జిలు,వినియోగదారులపైనే వేస్తారానే నగ్న సత్యం మోడీ ప్రభుత్వానికి తెలియనిది కాదని, తదుపరి వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలపై కూడా చార్జీలు వేసేప్రమాదం లేకపోలేదని, అమెరికా ఒత్తిళ్లకు తలోగ్గి సామాన్యులకు కుచ్చుటోపి పెట్టే, మోస పూరిత పన్నుల విధానాలు విడనాడాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరావు, బుడమ వెంకన్న, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య,బస్వ కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు

## బయ్యారం చెరువుకు గోదావరి జలాలను తరలించాలని అసెంబ్లీలో ప్రస్తావించిన

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 20 బయ్యారం :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి మాట్లాడుతూ బయ్యారం పెద్ద చెరువుకు గోదారి జలాలను అందించడం వల్ల బయ్యారం మండలం సశ్యామలం కానుంది బయ్యారం మండలంలో రెండు పంటలతో పాటు గార్ల ,డోర్నకల్ మండలాలు బీడు భూములు సాగు భూములుగా మారుతాయి దీనితోపాటు బి ఎన్ గుప్తా ప్రాజెక్టు నీ జలాలను తరలించడం వల్ల కుడి కాలువ ద్వారా మహబూబాబాద్ పట్టణం తాగునీరు అందించవచ్చు అదేవిధంగా గూడూరు మండలంలో కూడా అందించవచ్చు పాలకులు అనేక దశాబ్దాలుగా బయ్యారం పెద్ద చెరువును నిర్లక్ష్యానికి గురిచేస్తున్నారు గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు బయ్యారం పెద్ద చెరువును మీడియం ఇరిగేషన్ గా చేస్తామని చెప్పి హామీలు ఇచ్చారు 2016 రోళ్ళపాడు వద్ద గోదారి జలాలను బయ్యారం చెరువుకు తరలిస్తామని శంకుస్థాపన చేశారు కానీ రీడిజన్ పేరుతో అటు రోల్లపాడుకు బయ్యారం పెద్ద చెరువుకు గోదావరి నీళ్లను అందించకపోగా బయ్యారం పెద్ద చెరువు కు గోదారి జలాలను అందించాలని ది 18 9 2026 సిపిఐ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు బయ్యారం పెద్ద చెరువు కు సిపిఐ పార్టీ జిల్లా పార్టీ కార్యదర్శి విజయ సారధి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్, బయ్యారం మండల పార్టీ కార్యదర్శి సారిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో బయ్యారం పెద్ద చెరువుకు గోదారి జలాలు ఇవ్వాలని మెమోరండం ఇవ్వగా అదే రోజు ఎమ్మెల్యే సాంబశివరావు అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగింది. గోదావరి జలాలు బయ్యారం పెద్ద చెరువుకు ఇవ్వకపోతే పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు చేపడుతామని పెద్ద చెరువుకు గోదారి జలలు వచ్చేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు భూక్య హరి నాయక్, మండల సహాయ కార్యదర్శి గంగరబోయిన రాజు, బండెల కళింగ రెడ్డి, రైతు సంగం మండల అధ్యక్షులు మందనపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ ప్రిలిమినరీ పరీక్షకు విశేష స్పందన

### జిల్లా వ్యాప్తంగా 2,250 మంది నిరుద్యోగ యువతీ, యువకులు హాజరు

### -- స్క్రీనింగ్ ద్వారా 500 మంది అభ్యర్థుల ఎంపిక .





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రానున్న ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు నిర్వహించిన ప్రిలిమినరీ స్క్రీనింగ్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. ఆదివారం నిర్వహించిన ఈ పరీక్షకు 2,250 మంది అభ్యర్థులు హాజరయ్యారు.పరీక్షలో ప్రతిభ కనబరిచిన అర్హులైన అభ్యర్థుల్లో 500 మందిని ఎంపిక చేసి, నల్లగొండ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉచిత శిక్షణ అందించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఎంతో బాధ్యతగా తీసుకుని క్రమశిక్షణతో శిక్షణకు హాజరై, పట్టుదలతో చదివి, శారీరక దృఢత్వంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ ఉద్యోగం కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కాదని, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు.శిక్షణ సమయంలో అభ్యర్థులకు ప్రిలిమినరీ పరీక్షతో పాటు సబ్జెక్ట్ నిపుణులతో బోధన, పరీక్షల విధానం, మోడల్ టెస్టులు, సందేహాల నివృత్తి, శారీరక దారుఢ్యానికి అవసరమైన మార్గదర్శకత్వం అందించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ అందిస్తున్న ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎంపికైన 500 మంది అభ్యర్థులు పట్టుదలతో శ్రమించి పోలీస్ ఉద్యోగాలు సాధించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకాంక్షించారు.

## సుల్తానాబాద్‌లో గణేశుడికి మహా నైవేద్యం

### 171 నైవేద్యాలు సమర్పించిన భక్తులు




**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్) :** ఆది దేవుడైన గణేశుడికి భక్తులు మహా నైవేద్యం సమర్పించారు, 171 రకాల నైవేద్యాలను సమర్పించి భక్తిని చాటుకున్నారు, ఆదివారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య భవన్ లో గణేశుడి వద్ద జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రత్యేకంగా తయారు చేసిన వివిధ రకాల ప్రసాదాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య భవన్ భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గణేషుడు వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ లక్ష్మి , కొమురవెల్లి అక్షిత హరీష్ దంపతులు పూజలో పాల్గొనగా అర్చకులు పారువెల్ల అభిషేక్ శర్మ దంపతులచే పూజలు చేయించారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# మాదారం సర్పంచ్ 16 నెలల వేతనం.. దేవాలయాలకు దానం!

### వినాయక ఉత్సవాలకు రూ.1.05 లక్షల సాయం..

### సర్పంచ్ ఉమా నరేష్ సంచలన నిర్ణయం





**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్ న్యూస్) :** పదవి అంటే హోదా మాత్రమే కాదని.. ప్రజా సేవకు ఒక బాధ్యత అని చాటుతూ మాదారం సర్పంచ్ ఉమా నరేష్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తనకు సర్పంచ్‌గా వచ్చే గౌరవ వేతనాన్ని దేవాలయాల అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు వినియోగించేందుకు ముందుకొచ్చారు. ఇప్పటివరకు వచ్చిన గౌరవ వేతనంతో పాటు ఇకపై వచ్చే 16 నెలల గౌరవ వేతనాన్ని సైతం విరాళంగా ప్రకటించారు. మాదారం గ్రామపంచాయతీ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్న నేపథ్యంలో వివిధ వినాయక విగ్రహాలు, దేవాలయాల అభివృద్ధికి సుమారు రూ.1.05 లక్షల ఆర్థిక సహాయాన్ని ఉమా నరేష్ అందించారు. ఎస్టీ కాలనీ రామాలయంలో వినాయక యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయ అభివృద్ధికి రూ.20 వేలు, వినాయక విగ్రహానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఎస్టీ కాలనీ తండాలోని ప్రతి కుటుంబంలోని మహిళలకు నాణ్యమైన చీరలను పంపిణీ చేశారు. బీసీ కాలనీలోని వినాయక విగ్రహానికి రూ.5 వేలు, ఎస్టీ కోయ కాలనీలోని విగ్రహానికి రూ.5 వేలు, గోవిందతండా వినాయక విగ్రహానికి రూ.5 వేలు అందించారు. మాదారం గ్రామంలోని ఇతర వినాయక ఉత్సవ కమిటీలకు కూడా తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు.

గౌరవ వేతనం కూడా ప్రజలకే..

సర్పంచ్‌గా తనకు నెలకు రూ.6,500 చొప్పున వచ్చే గౌరవ వేతనాన్ని వ్యక్తిగత అవసరాలకు కాకుండా గ్రామంలోని దేవాలయాల అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు వినియోగించాలని నిర్ణయించుకున్నట్లు ఉమా నరేష్ తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన మొత్తంతో పాటు ఇకపై వచ్చే 16 నెలల గౌరవ వేతనాన్ని కూడా ఇదే విధంగా వినియోగించనున్నట్లు ప్రకటించారు.

ఎనిమిది నెలల్లో అభివృద్ధికి భారీ నిధులు

సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన ఎనిమిది నెలల్లోనే మాదారం గ్రామానికి పలు కీలక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించినట్లు ఉమా నరేష్ తెలిపారు. రూ.3.20 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్, రూ.20 లక్షలతో డ్రైనేజీ, రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, రూ.20 లక్షలతో మహిళా భవనం నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. అదనంగా 30 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించినట్లు తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పూర్తయితే మాదారం పరిధిలోని పలు గ్రామాలు, తండాలకు విద్యుత్ సమస్యల నుంచి ఉపశమనం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం

మాదారం గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సహకారం అందిస్తున్నారని ఉమా నరేష్ తెలిపారు. వారి సహకారంతో గ్రామానికి మరిన్ని అభివృద్ధి పనులు తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. సర్పంచ్ భర్త నరేష్ గత ప్రభుత్వ హయాంలో మూడుసార్లు ఉత్తమ సర్పంచ్ అవార్డులు అందుకున్నట్లు కార్యక్రమంలో పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిగా గ్రామాభివృద్ధి, సామాజిక సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలు మంగ, వార్డు సభ్యులు అజ్మీర శారద, అజ్మీర రజిని, అజ్మీర బాలాజీ, పాయం మునిందర్, వంకుడోతు భారతి, బానోత్ సౌందర్య, నగేష్, వినాయక యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కాసాని లక్ష్మీనారాయణ, కిలారి అప్పారావు, కిలారి వెంకటేశ్వర్లు, గుర్రం నరసింహారావు, తుమ్మోజు రామ్మూర్తి, చిన్న సైదయ్య, అజ్మీర రవి, అజ్మీర మోతిలాల్, సహదేవ్, రవి, జి.కిట్టు, బానోత్ కోటేశ్వరరావు, పునేం ఎర్రయ్య, తిరుమలగిరి నరేష్, బట్టు నరసయ్య, కె.శ్రీనివాస్ రావు, బడ్ల చారి, రావుల నాగేశ్వరరావు, దుప్పటి గోవిందు, ఏనుగు శివయ్య, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## రాంబాబు 20 ఏళ్ల సేవకు అరుదైన గౌరవం!

### బొక్కల తండా అధ్యాపకుడికి తమిళనాడులో ఉత్తమ అధ్యాపక పురస్కారం.. పుదుచ్చేరి ఎమ్మెల్యే డా. వి. విగ్నేశ్వరన్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్ న్యూస్) :** సింగరేణి మండలం మారుమూల బొక్కల తండాకు చెందిన వాంకుడోత్ రాంబాబు రెండు దశాబ్దాలుగా అందిస్తున్న అధ్యాపక సేవలకు అరుదైన గుర్తింపు లభించింది. తమిళనాడు రాష్ట్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఉత్తమ అధ్యాపక పురస్కారం అందజేశారు. తమిళనాడు రాష్ట్ర రిజిస్టర్డ్ సంస్థ అయిన తమిళనాడు ఎక్సలెంట్ ఉపాధ్యాయ సంఘం, శ్రీ శంకర--శారద ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల్లో సేవలందిస్తున్న ఉత్తమ అధ్యాపకులను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరువారూర్ జిల్లా పేరాళం పట్టణంలోని శంకర మెట్రిక్ హయ్యర్ సెకండరీ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో రాంబాబుకు పురస్కారం అందజేశారు. పుదుచ్చేరి ఎమ్మెల్యే డా. వి. విగ్నేశ్వరన్ చేతుల మీదుగా వాంకుడోత్ రాంబాబు ఉత్తమ అధ్యాపక అవార్డును స్వీకరించారు. రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో అందిస్తున్న సేవలు, విద్యార్థుల పట్ల చూపుతున్న అంకితభావాన్ని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా డా. మహేశ్వరీ నారాయణన్ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా తమిళనాడు రాష్ట్ర మాత్స్య శాఖ కార్యదర్శి వి.ఆర్. ఇళయరాజా, నాగపట్నం జిల్లా కార్యదర్శి ఎన్.ఆర్. అరుల్ కుమార్, మదర్ గ్లోరీ వ్యవస్థాపకులు ఎం. అంటోయిన్, ఈజీపీఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎండీ కరీకులన్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. మారుమూల బొక్కల తండా నుంచి అధ్యాపకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి 20 ఏళ్లపాటు విద్యారంగంలో కొనసాగిన రాంబాబుకు తమిళనాడు వేదికగా అవార్డు లభించడం పట్ల స్థానికులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని రాంబాబు తెలిపారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న

### మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు కృష్ణ



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ పట్టణంలోని జవహర్ నగర్ లో భవాని యూత్ క్లబ్ వారు నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ బిరుదు రాధాకృష్ణ మీడియాతో మాట్లాడుతూ వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ అధ్యక్షులు సభ్యులు మంచిగానిర్వహించుకోవాలని నిమజ్జనం రోజు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మొత్తానికి వినాయక నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆకుల కరుణాకర్ ఆకుల అంజయ్య భవాని యూత్ క్లబ్ సభ్యులు ఆకుల విష్ణువర్ధన్ డి మధు కొయ్యడ సాయి శివకుమార్ ఆకుల జయవర్ధన్ శెట్టి శ్రీనివాస్ దేవానంద సాయికిరణ్ ఇతర యూత్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు సాదుల సుగుణాకర్‌కు సన్మానం



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్) :** నాలుగు దశాబ్దాలుగా ఈనాడు, ఆంధ్రజ్యోతి వంటి ప్రముఖ దినపత్రికల్లో పాత్రికేయుడిగా సేవలందిస్తూ ప్రజా సమస్యలను తన కథనాల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చిన సీనియర్ జర్నలిస్టు సాదుల సుగుణాకర్ పెద్దపల్లి ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్‌గా నియమితులైన సందర్భంగా అంతటి అన్నయ్యగౌడ్, పుష్పలత దంపతులు ఘనంగా సన్మానించారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై స్పందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా అనేక ప్రత్యేక కథనాలు రాశారని వారు కొనియాడారు. పాత్రికేయ రంగంతో పాటు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ సుగుణాకర్ తనవంతు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్‌గా మరింత బాధ్యతతో ప్రజల పక్షాన పనిచేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

అంతటి అన్నయ్యగౌడ్, పుష్పలత దంపతులు
జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు, పెద్దపల్లి

## గణనాధునికి ఉత్సవ సమితి ప్రత్యేక పూజలు

### మండపాల వద్ద అన్నదానం



**నారాయణపేట సెప్టెంబర్ 20 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద సమితి సభ్యులు అన్న దాన కార్యక్రమం ప్రారంబించారు.ఆదివారం బహార్ పేట నీలకంటేశ్వర ఆలయ గణేష్ మండపంలో ఉత్సవ సమితి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంబించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ,గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు భీమ్ చందర్ గౌడ్, కార్యద ర్శి మిర్చి వెంకటయ్య మాట్లాడుతు గణేష్ నిమ జ్జనం ఉత్సవాన్ని ప్రశాంతం గా భక్తిని పెంపొందించేలా నిర్వహించాలని నిర్వాహ కులను కోరారు.ఈ సంద ర్భంగా ఉత్సవ సమితి సభ్యులను నిర్వాహకులు శాలువాలతో సన్మానించా రు.ఈ కార్యక్రమంలో ఉత్స వ సమితి సభ్యులు రవి కుమార్ గౌడ్,ప్రవీణ్ కడు దాస్,మురళి భత్తడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:1.అన్నదానం ప్రారంభించిన ఉత్సవ కమిటీసభ్యులు.2.సన్మానిస్తున్న నిర్వాహకులు

## మక్తల్ లో ఏ బి వి పి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ



**నారాయణపేట సెప్టెంబర్ 20 :** స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఆదివారం మక్తల్ నియోజక వర్గ కేంద్రంలో స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టా పన కమిటీ, ఏబీవీపీ ఆధ్వ ర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీనిర్వహించారు.మక్తల్ పట్టణంలోని రామ్ లీలా మైదానం నుంచి ప్రారంభ మైన బైక్ ర్యాలీ నగరంలోని పురవీధుల గుండా స్వామి వివేకానంద చౌరస్తా వరకు నిర్వహించారు. అనంతరం ఈ నెల 21 జరిగే వివేకా నంద విగ్రహ ఆవిష్కరణ కు పెద్ద ఎత్తున తరలిరా వాలని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపన కమిటీ,వివిధ క్షేత్రాల నాయకులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:3.మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన కార్యకర్తలు

## భజన పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం



**నారాయణపేట సెప్టెంబర్ 20 :** ఊట్కూర్ మండల కేంద్రంలో వినాయక ఉత్సవ కమిటి ఆధ్వ ర్యంలో మండల స్థాయి భజన పోటీలు భవానీ మందిర్ గణపయ్య సన్నిధిలో నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 9 భజన బృందాలు పాల్గొని భజన కీర్తనలు,తత్వాలు పోటాపోటీగా పాడారు. ఈ పోటీలో మొదటి నగదు బహుమతి బిజ్వార్ శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయ స్వామి భజన మండలికి 5వేలు, రెండవ నగదు బహుమతి పులిమామిడి శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి భజన మండలికి 3వేలు,మూడవ నగదు బహుమతి పెద్దజట్రం శ్రీశ్రీశ్రీ లింగమయ్య భజన మండలికి 2వేల రూపాయ లు నగదు బహుమతిని నిర్వాహకులు యం. భరత్, కర్ణాకర్, సి.నరసిం హ, భాస్కర్, రాఘవేంద్ర, రణవీర్, రాములు, భీమ్ రాజ్, వెంకటనారాయణ తదితరులు అందచేశారు. మండల స్థాయి భజన పోటీలో పాల్గొన్న అన్ని టీంలకు వేయి రూపాయల ప్రోత్సాహక నగదు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాగనూరు సర్పంచ్ తనయుడు దండు సత్యనారాయణ, కె కృష్ణ య్య, పెద్ద జట్రం సర్పంచ్ వాకిటి వెంకటేష్ ,దొరోళ్ళ కృష్ణయ్య,భరత్,సూర్యప్రకాష్ రెడ్డి,హన్మంతు, కేశవ్ రావు, హెచ్. నర్సింహా, సుధాకర్ రెడ్డి, మహేందర్, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:4.విజేతలకు బహుమతులు అందజేసిన నిర్వాహకులు

## కొనసాసాగుతున్న లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 20:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట్ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 81వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కొనసాగింది.కిరణ్ బాందిగి తన కూతురు డాక్టర్ జ్యోతి జన్మదిన సందర్భంగా అన్నదానం స్పాన్సర్ చేశారు.అన్న దాన కార్యక్రమం స్థానిక సత్యనారాయణ స్వామి చౌరస్తా,సెంటర్ చౌక్ లో రెండు చోట్ల నిర్వహించా రు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమా ర్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిలగ్ వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైట్అప్:5.అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

## ఉట్కూర్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంపును ప్రారంభిం చిన మంత్రి శ్రీహరి



**నారాయణపేట సెప్టెంబర్ 20 :** మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండల కేంద్రం లో బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంపును రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉట్కూర్‌లో ఇంత పెద్ద స్థాయిలో మెగా హెల్త్ క్యాంపును తొలిసా రిగా ఏర్పాటు చేసిన బీకే ఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సేవ చేసే గుణం కొందరికే ఉంటుందని,మనం చేసిన సేవే మనలను కాపాడు తుందని మంత్రి అన్నారు. కార్పొరేట్ వైద్యం చేయిం చుకోలేని పేద, మధ్యత రగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల కు నాణ్యమైన వైద్య సేవ లు అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మెగా హెల్త్ క్యాంపును ప్రతి ఒక్క రూ సద్వినియోగం చేసుకో వాలని మంత్రి వాకిటి శ్రీహ రి సూచించారు. ఈ సంద ర్భంగా పేద పిల్లలకు డిజి టల్ పలకలు, రోగులకు మందులు, దుప్పట్లు పంపి ణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉట్కూర్ గ్రామ సర్పంచ్ రేణుక భరత్, బీకేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:6.వైద్య శిబిరం ప్రారంబించిన మంత్రి శ్రీహరి

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## ఘనంగా సత్య యాదవ్ జన్మదిన వేడుకలు





**నారాయణపేట సెప్టెంబర్ 20 :** నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ జన్మదిన వేడుకలు ఆదివారం పార్టీ నాయకులుకార్యకర్తలు,అభిమానులు ఘనంగా నిర్వహించారు.తెల్లవారు జామున బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు.అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.జన్మదినం సందర్భంగా సత్య యాదవ్,ఎంపి.డి కే.అరుణ,రాజకీయ గురువు రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగు రావు నామాజీ,సీనియర్ నాయకులు కే. రతంగ్ పాండురెడ్డి,కొండయ్య,పి.శ్రీనివాసులు ఆశీస్సులు తీసుకున్నారు. సత్య యాదవ్ జన్మదిన సందర్భంగా కౌన్సిలర్ల ,ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

ఫోటో రైట్ అప్:7. కుటుంబ సభ్యుల తో కలిసి పూజలు నిర్వహించిన సత్య యాదవ్,8.అభిమానులతో కలిసి కేక్ కట్ చేసిన సత్య యాదవ్

## ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ . :** ఆటో జీపు కారు లారీ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ల కు భవన నిర్మాణ కార్మికుల తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం దేవరకొండ రోడ్ లో ట్రాలీ ఆటో డ్రైవర్ & వర్కర్స్ యూనియన్ (సిఐటియు) దేవరకొండ రోడ్డు అడ్డా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ దేవరకొండ రోడ్డులో గల సిమెంటు, ఐరన్,బండలు, సామిల్, వివిధ కిరాణా షాపుల దగ్గర సరుకుల రవాణా వినియోగదారులకు అందిస్తూ ట్రాలీ ఆటో కార్మికులు జీవనం గడుపుకుంటున్నారని అన్నారు. పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరల కారణంగా ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెంచుకోవలసిన అవసరం ఏర్పడిందని అన్నారు. యూనియన్ గా సంఘటితమై చార్జీలు పెంచుకోవడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికుల తరహాలో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని అన్నారు.అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న సంక్షేమ బోర్డు జాడ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఆన్లైన్ ఏజెన్సీలు ద్వారా సరుకుల రవాణా పెరగడంతో కూలి గిట్టుబాటు గాక కుటుంబాలు గడవని దుర్భర పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ పట్టణంలో అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్న ట్రాలీ ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం నిర్మించే ఇందిరమ్మ టవర్స్ లలో ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు . అనంతరం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, అధ్యక్షులు జడల సోములు, ఉపాధ్యక్షులు గంగనబోయిన నరసింహ, కార్యదర్శి ఈర్ల శ్రీశైలం సహాయ కార్యదర్శి పగిళ్ల చెన్నయ్య, కోశాధికారి ఈసం హుస్సేన్ లను ఎన్నుకోవడం జరిగింది .ఈ సమావేశంలో శ్రీనివాస్ మహేందర్ అశోక్ నరసింహ మారయ్య లక్ష్మయ్య రవి యాదయ్య వెంకన్న క్రాంతి కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వివిధ ప్రాంతాల్లో గణేశ్ విగ్రహాలను దర్శించుకున్న బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21(నిర్మల్) :** నిర్మల్ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో కొలువుదీరిన కర్ర గణపతిని, గాంధీ చౌక్, ఇండియన్ ఆర్మీ నిర్మల్ సైనిక్ అచీవర్స్, నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహాలను బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, శ్రీ వినాయకుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సంఘాల ప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్... మీ పోలీస్...

**ముధోల్ గణేష్ నిమజ్జన శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు**



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21(నిర్మల్) :** 500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు.. రామాలయంలో సార్వజనిక వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రకు శ్రీకారం చుట్టిన ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ముధోల్ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ముధోల్‌లోని రామాలయంలో ప్రతిష్ఠించిన సార్వజనిక వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గణపతి బప్పా మోరియా నినాదాల మధ్య నిమజ్జన శోభాయాత్రకు శ్రీకారం చుట్టారు. అనంతరం భక్తులతో కలిసి శోభాయాత్రలో పాల్గొన్నారు. ఎస్పీ నిమజ్జన శోభాయాత్ర మార్గాన్ని స్వయంగా పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. శోభాయాత్ర ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముఖ్య కూడళ్ల వద్ద బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ డైవర్షన్లు, పార్కింగ్ ప్రాంతాలు తదితర ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. శోభాయాత్రలో మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.దప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి గణేష్ నిమజ్జన శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ కోరారు. ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని సూచించారు. ముధోల్ పట్టణంలో నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వప్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శశి హార్ట్ కేర్ సెంటర్ ప్రారంభం



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 20(నిర్మల్) :** నిర్మల్: స్వప్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శశి హార్ట్ కేర్ సెంటర్‌ను బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. నూతనంగా ప్రారంభమైన శశి హార్ట్ కేర్ సెంటర్ ద్వారా నిర్మల్ ప్రాంత ప్రజలకు ఆధునిక గుండె వైద్య సేవలు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. హార్ట్ కేర్ సెంటర్ నిర్వహణకు కృషి చేస్తున్న ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రామనాథ్, జమాల్, మెడిసెమ్మ రాజు, కౌన్సిలర్లు గంజి రాజు, జింక సురేందర్ , శ్రీరామోజీ నరేష్, శశాంక్, అర్జున్, సాత్విక్, సూరజ్ నాయక్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి మరియు సరికెల గంగన్న (మాజీ ఎంపీపీ,) అలాగే బీజేపీ నాయకులు పొన్నం నారాయణ గౌడ్, గిల్లి విజయ్, స్వప్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది, వైద్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ జలాలు.. కారేపల్లికే!

**సీతారామ ప్రాజెక్టు డిజైన్‌లో కారేపల్లి సాగుభూములను చేర్చాలి..**

**రైతులకు నీరు అందకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం: బొంత రాంబాబు, దుగ్గి కృష్ణ**




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్ న్యూస్) :** సీతారామ ప్రాజెక్టు ద్వారా కారేపల్లి మండలంలోని సాగుభూములకు గోదావరి జలాలు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంత రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. ప్రాజెక్టు డిజైన్‌లో కారేపల్లి మండల సాగుభూములకు నీరు అందించేలా కాలువల నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. కారేపల్లి రైతులకు సాగునీరు అందకుండా ప్రాజెక్టు పనులు కొనసాగితే రైతులతో కలిసి ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఆదివారం తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు రేలకాయలపల్లి రెవెన్యూ పరిధిలో జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బొంత రాంబాబు, దుగ్గి కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కారేపల్లి, కామేపల్లి మండలాల్లోని అనేక సాగుభూములకు ప్రభుత్వాల నుంచి తగిన సాగునీటి సౌకర్యం అందలేదన్నారు. కాకతీయుల కాలం నాటి చెరువులు, నైజాం కాలం నాటి కుంటలు, వర్షాధార పంటలపైనే రైతులు ఆధారపడుతున్నారని తెలిపారు.

డిజైన్‌లో కారేపల్లి సాగుభూములకు చోటివ్వాలి

2016 ఫిబ్రవరిలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సమయంలో టేకులపల్లి మండలం రోళ్లపాడు నుంచి కారేపల్లి, కామేపల్లి మండలాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం ప్రాజెక్టు డిజైన్‌లో మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. ప్రస్తుతం రేలకాయలపల్లి రెవెన్యూ పరిధిలో అండర్ టన్నెల్ నిర్మాణం ద్వారా నీటిని దిగువ ప్రాంతాలకు తరలించి, కామేపల్లి మీదుగా గార్ల, డోర్నకల్ ప్రాంతాల మీదుగా పాలేరు రిజర్వాయర్‌కు తరలించే విధంగా పనులు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఈ నిర్మాణ విధానం వల్ల రేలకాయలపల్లి, చీమలపాడు, బాజుమల్లాయిగూడెం, పాటిమీదగంపు తదితర ప్రాంతాల మీదుగా కాలువలు వెళ్లినా కారేపల్లి మండలంలోని సాగుభూములకు సాగునీరు అందే అవకాశం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

రైతులకు మరోసారి అన్యాయం వద్దు

కారేపల్లి మండలంలోని సాగుభూములకు గోదావరి జలాలు అందించేలా సీతారామ ప్రాజెక్టు డిజైన్‌ను సవరించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు మరోసారి అన్యాయం చేయడం సరికాదన్నారు. కారేపల్లి మండలానికి సాగునీరు అందించాల్సిన బాధ్యత జిల్లా మంత్రులపై ఉందని పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా కారేపల్లి రైతులకు నీరు అందించే వరకు రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే రైతులను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, మాజీ సర్పంచులు భూక్యా రమణ, బానోతు సక్రామ్, రైతు నాయకులు పిప్పల కృష్ణ, తారాచంద్, అజ్మీర శోభన్, బుడిగె వెంకన్న, నరసింహారావు, రాజయ్య, ఎర్రిపోతు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంట, పొలాలు ఎందుకు ఎండుతున్నాయో సీఎం, మంత్రులు సమాధానం చెప్పాలి.

**కృష్ణకు నీళ్లు వచ్చిన పంటలను ఎండబెడుతున్నారు.**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి నేరపూరిత చర్య.**

**మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి.**





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** పంటలు ఎందుకు ఎండబెడుతున్నారో...సీఎం మంత్రులు సమాధానం చెప్పాలని మాజీమంత్రి జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి, కనగల్ మండలం తే లకంటి గూడెం గ్రామంలో ఎండిన పంట పొలాలను పరిశీలించి, భైరవని పెదలింగయ్య యాదయ్యలతో ఎండిన పంట పొలంలోనే కూర్చొని, రైతులతో మాట్లాడి పరామర్శించి.... వారికి ధైర్యం చెప్పి అనంతరం మీడియాతో మాట్లాడారురైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానిది నేరపూరిత చర్య అన్నారు.కృష్ణాకు నీళ్లొచ్చినా పంటలు ఎందుకు ఎండబెడుతున్నరు అని ప్రశ్నించారు .నీళ్లు, కరెంట్ కష్టాల గురించి రైతుల స్పందన తెలుసుకోండి అన్నారు.. నీళ్లు వాడుకున్నామని అబద్దం చెప్పిన ఉత్తమ్ రైతులకు ఏం సమాధానం చెపుతాడు అని అన్నారు ..ఎల్నినో ఎంత అబద్ధమో బొగ్గు కొరత కూడా అంతే అబద్ధం అన్నారు .రాజకీయాల కోసమే అని మాట్లాడేటోళ్లు.. పంటలు ఎండిన రైతుల వద్దకు వెళ్లి మాట్లాడాలి అన్నారు .గతంలోనూ కోమటిరెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పంటలు సాగుచేసుకోలేకపోయినమని రైతులే చెబుతున్నారు అన్నారు .కేసీఆర్ వచ్చినంకనే పంటలు సాగుచేసుకుని.. బ్రహ్మాండంగా పండించుకున్నమంటున్నారు.మళ్లీ ఈ మూడేండ్లుగా పంటలు ఎండబెడుతున్నరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంకా ఎన్నాళ్లు ఎల్నినో పేరు చెప్పి డ్రామాలు అడుతారు.ఆనాడే 21 వేల మెగావాట్ల పవర్ జనరేట్ చేయడానికి కావాల్సినంత చేసిండు కేసీఆర్.కెసిఆర్ హయంలో వరుసగా నాణ్యమైన విద్యుత్తు 24 గంటలు అందించినం..అందుకు విద్యుత్ వినియోగించుకున్న మీరంతా ప్రత్యక్ష సాక్షులే అన్నారు .యాదాద్రి, భద్రాద్రి లో ఉత్పత్తి అయ్యే విద్యుత్ యూనిట్లు ఎందుకు బంద్ పెట్టింద్రు..నీళ్లు లేవని ఒకరు , బొగ్గు లేదని మరొకరు విద్యుత్, నీళ్లు బంద్ పెడుతున్నారు. మిల్లర్లను భయపెట్టి మిల్లులు బంద్ పెట్టిస్తున్నరు. కోమటిరెడ్డి, ఉత్తమ్, భట్టి మీరే సమాధానం చెప్పాలి అన్నారు .ఎండిన పొలాలకు ఏం సమాధానం చెబుతారో చెప్పండి..ఇందులో రాజకీయాలు అవసరంలేదు.. రైతులకు సమాధానం కావాలి..ఇందిరమ్మ రాజ్యమంటే రైతులను ఇబ్బందులు పెట్టడమేనా..ఓట్లేసి ఎన్నుకున్న ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీపై ఉన్నది.. వెంటనే రైతుల కు సరిపడా నీళ్లు, 24 గంటల కరెంట్ అందించాలి.. లేకుంటే రైతుల పక్షాన ఎటువంటి పోరాటానికైనా బి ఆర్ ఎస్ పార్టీ సిద్ధంగా ఉంటది అని హెచ్చరించారు.. ఈ పర్యటనలో.. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేగట్ట మల్లికార్జున్రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా, గోన రవీందర్ రావు,నల్గొండ మాజీ జెడ్పిటిసి తుమ్మల లింగస్వామి,కనగల్ నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య, దేప వెంకటరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, కార్పొరేటర్లు, మారగొని భవాని గణేష్, పెరికె యాదయ్య దొడ్డి రమేష్, బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్, రావుల శ్రీనివాసరెడ్డి, రామగిరి శ్రీధర్ రావు,జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి బైరగోని వెంకన్న గౌడ్ సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి,సర్పంచ్ కారింగు జానయ్య, గుండెబోయిన జంగయ్య రాము,మర్రి రేణుక నర్రా నిర్మల చెనగొని యాదగిరి చెనగొని నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరిగే ఏ.ఐ.కే.ఎం.ఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

**సెప్టెంబర్ 28న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి.**

**అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరుగు అఖిల భారత రైతు-కూలీ సంఘం జాతీయ మహాసభల పోస్టర్ ను నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి మాట్లాడుతూ.. అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) నాలుగవ జాతీయ మహాసభల సందర్భంగా ఖమ్మంలో ఈ నెల 28న వేలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభలో ప్రజలు, రైతు కూలీలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఉన్న రైతాంగ సమస్యలు, వ్యవసాయ రంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం, దేశాన్ని రక్షించుకోవడం తదితర అంశాలను ఈ మహాసభలలో చర్చించుకుని భవిష్యత్తు ప్రణాళికను, కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయక విప్లవమే ప్రధానంగా ఈ మహాసభలలో చర్చలు జరుగుతాయన్నారు. భూమి సమస్య, పట్టాదారు పాసుపుస్తకాల సమస్య, రైతుల రుణమాఫీ, కౌలు రైతుల సమస్యలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం అఖిలభారత రైతు కూలీ సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములు, మిగులు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు కల్పించి రైతాంగానికి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈనెల 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరుగు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి, కోశాధికారి పుట్ట సత్తయ్య, జిల్లా నాయకులు కల్లూరి అయోధ్య, ఐ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొంగరాల నర్సింహా, బొమ్మిడి నగేష్, పీ వై యల్ జిల్లా కార్యదర్శి బి.వి చారి, రావుల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రావుల కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్



**నారాయణపేట సెప్టెంబర్ 20:** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ సమీపంలో కానాయపల్లిలోని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల రవినాథ్ రెడ్డి స్వగృహం లో ఆయన 83వ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ దంపతులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాలమూరు జిల్లాకు చెందిన రాష్ట్ర బిజెపి నాయకులు పద్మజా రెడ్డి ,బురుజు రాజేందర్ రెడ్డి,గద్వాల జిల్లా అధ్యక్షుడు నాయకులు శాలన్న మహేందర్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి కొమ్ము భరత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:9.రావులకు శుభాకాం క్షలు తెలిపిన రఘువీర్ యాదవ్ దంపతులు

## వైభవంగా బసవేశ్వర పల్లకి సేవా



**నారాయణపేట సెప్టెంబర్ 20:** నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ సరాప్ బజార్లో కొలువైన బసవేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రావణమాస ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మ కర్త బుస్సయ్యస్వామి ఆధ్వ ర్యంలో అర్చకులు మడపతి మంజునాథ స్వామి, రాజు స్వామి,మణి స్వామి ఆల యంలోని మూలవిరాట్కు పవిత్ర గంగాజలంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం బసవేశ్వ రుడు, వీరభద్ర స్వామి ఉత్సవ విగ్రహాలతో పట్టణ పురవీధులగుండా లింగయ్యగుడి వరకు పల్లకీ సేవ కనుల పండువగా నిర్వహించారు. కార్య క్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ బాలింగం, ముర్లపల్లి జగదీష్, సంగన్ బసప్ప, సిద్ధి లింగయ్య స్వామి,జాజాపూర్ మణి కంఠ,రవి,పవిత్ర,సునీత,శైలు, మాధు, పార్వతి, మహిళలు, వీరశైవ సమా జం సభ్యులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:10.పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు

## సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే కఠిన చర్యలు:ఎస్పీ వినీత్



**నారాయణపేట సెప్టెంబర్ 20 :** నారాయణపేట జిల్లా లో గణేష్ పండుగ, తాఖీ బాబా దర్గా ఉర్సు వేడుకలు ప్రశాంతంగా, సోదరభావం తో, ఎలాంటి అవాంఛనీయ ఘట నలకు తావులే కుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మత విశ్వాసాలు, కులాలు, వర్గా లు, మత పెద్దలు లేదా ఇత ర సముదాయాలను కించ పరిచేలా, అవమానించేలా, రెచ్చగొట్టేలా సోషల్ మీడి యాలో పోస్టులు, కామెం ట్లు, వీడియోలు, ఫోటోలు లేదా మార్ఫింగ్ చేసిన చిత్రా లను ప్రచారం చేయడం, ఫార్వర్డ్ చేయడం చట్ట రీత్యా నేరమని స్పష్టం చేశారు.జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ అధికారులు నిరం తరం సోషల్ మీడియాను పర్యవేక్షిస్తున్నారని తెలి పారు. ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే ఉద్దే శంతో తప్పుడు సమాచా రం, పాత వీడియోలు, వదంతులు లేదా అభ్యం తరకరమైన కంటెంట్‌ను సోషల్ మీడియాలో వైరల్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. మతపరమైన భావోద్వేగా లను దెబ్బతీసే పోస్టులు చేయవద్దు. ఇతర మతా లు, వర్గాలను కించపరిచే వ్యాఖ్యలు, మీమ్స్, వీడియోలు, ఫొటోలు షేర్ చేయవద్దు. మత విద్వేషాలను రెచ్చగొట్టే లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమాచారాన్ని ఫార్వర్డ్ చేయవద్దు. నిజానిజాలు నిర్ధారించుకోకుండా ఎలాం టి వార్తలు, వీడియోలు, ఆడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దు అన్నారు. ఇతరులు చేసిన అభ్యంతర కర పోస్టులను లైక్, షేర్, ఫార్వర్డ్ చేయడం ద్వారా వాటి ప్రచారానికి సహక రించవద్దు.సోషల్ మీడియా లో నకిలీ ఖాతాలు, మార్ఫింగ్ ఫొటోలు, తప్పు డు సమాచారం, రెచ్చగొట్టే పోస్టులు, మతపరమైన విద్వేషాన్ని పెంచే కంటెం ట్పై ప్రత్యేక నిఘా కొనసా గుతోందని ఎస్పీ తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా సోషల్ మీడియాను ఉపయోగిస్తే, వారి పోస్టుల ఆధారంగా సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాం టి ఉపేక్ష ఉండదు అని ఎస్పీ స్పష్టం చేశారు.

ఫోటో రైట్ అప్:11.ఎస్పి.వినీత్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## లింగం బంజారాలో అన్నప్రసాద వితరణ

### సురపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం.. భారీగా హాజరైన భక్తులు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్ న్యూస్) :** మండల కేంద్రంలోని లింగం బంజారా ప్రాంతంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సురపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సురపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణకు స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. చిన్నారులు, మహిళలు, యువతతో పాటు స్థానిక ప్రజలు కార్యక్రమంలో పాల్గొని ఉత్సవాలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. అన్నప్రసాద వితరణ సందర్భంగా మండపం పరిసర ప్రాంతంలో భక్తి వాతావరణం నెలకొంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లను పర్యవేక్షించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమం ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.

## ఎర్రగుంటపల్లిలో ఘనంగా సామూహిక కుంకుమ పూజలు



**కాటారం, లోకల్ గైడ్ :** కాటారం మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో కొలువుదీరిన గణేష్ మండపంలో ఆదివారం సామూహిక కుంకుమ పూజలు, లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఎర్రగుంటపల్లి గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన చేశారు. లలితా సహస్రనామ పారాయణతో మండప ప్రాంగణం మార్మోగింది. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. విరాళాలు అందించిన దాతలకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు,

## గణేష్ నునిమజ్జనంచేసిన నామాజీ కుటుంబసభ్యులు



**నారాయణపేట సెప్టెంబర్ 20:** నారాయణపేట జిల్లా కేంద్రంలో అధికారం బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ కుటుంబ సభ్యులు 5 రోజుల పాటు ప్రతిష్టించిన మట్టి వినాయకుడిని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు.ఆదివారం సాయంత్రం కుటుంబ సభ్యులు ఒక్కొక్కరుగా గణనాతుడిని తలపై మోస్తూ పట్టణంలోని కొండా రెడ్డి చెరువులో భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ దంపతులు,ప్రముఖ న్యాయవాది ప్రవీణ్ నామా జీ దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:12.వినాయకుణ్ణి నిమజ్జనానికి తరలించిన నామాజీ కుటుంబ సభ్యులు

## నాణ్యతలో రాజీ వద్దు.. గడువులోగా ఆసుపత్రి పూర్తి చేయాలి

"ఆమనగల్లు వైద్యానికి మహా భరోసా!"

'50 పడకల ఆసుపత్రిపై ఎమ్మెల్యే ఫోకస్.. పనుల్లో వేగం పెంచాలని ఆదేశం"

వైద్య పరికరాలు, లిఫ్టు, మార్చురీ, డైట్ ఏర్పాట్లపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదేశాలు





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 20:** ఆమనగల్లు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మిస్తున్న 50 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రూ.17.50 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని ఆయన అధికారులతో కలిసి పరిశీలించి, నిర్మాణ నాణ్యత, వివిధ విభాగాల ఏర్పాటు, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్మాణం ప్రజల ఆరోగ్య అవసరాలకు అత్యంత కీలకమైనదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, గుత్తేదారుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి ఆసుపత్రిలో ఏర్పాటు చేయాల్సిన వైద్య పరికరాలు, లిఫ్టు, మార్చురీ, డైట్ విభాగం తదితర సదుపాయాలపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. ఆసుపత్రి ఆవరణను ముందున్న రహదారి కంటే ఎత్తుగా నిర్మించాలని సూచించారు. సీహెచ్‌సీ భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చేందుకు మిగిలిన అసంపూర్తి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. సిబ్బంది నియామకాలపై మంత్రి దృష్టికి ఆసుపత్రి భవనం పూర్తయిన అనంతరం ప్రజలకు అవసరమైన వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా సిబ్బంది అవసరాలపై కూడా ఎమ్మెల్యే దృష్టి సారించారు. సీహెచ్‌సీకి అవసరమైన సిబ్బంది సంఖ్య, సిబ్బంది కేటాయింపుల అంశాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఆమనగల్లు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఆధునిక వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆసుపత్రి పనులను నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం.

## చీఫ్ టోల్ కంట్రోలర్ కృష్ణమూర్తి



**మహేశ్వరం, ( లోకల్ గైడ్ ): శంషాబాద్ లో ఘనంగా గణేశుని పూజ,** : అన్నదాన కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ 16 పూజలు చేసిన ఉన్నతాధికారులు, పోలీసులు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. విధి నిర్వహణతోపాటు సమాజానికి ఉపయోగపడే విధంగా భక్తి భావంతో ఆధ్యాత్మికంగా సమాజానికి సేవ చేస్తే సంతృప్తి నిస్తుందని హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ సిబ్బంది తెలియజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా గణనాధుని సేవలో స్మరిస్తూ సభ్యులందరికీ కలిసి అన్నదాన కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఐ. ఆర్ . బి రింగ్ రోడ్డు సిబ్బంది , పోలీస్ ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో చీఫ్ టోల్ కంట్రోలర్ కృష్ణమూర్తి, సునీల్ సింగ్, అరుణ్ సింగ్ , మహేందర్ సింగ్, అఖిల్ సింగ్, విశ్వజిత్ సింగ్,కార్తీక్ రెడ్డి, ఖదీర్, రామకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం సందర్భంగా ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

ఎన్. శ్వేత ఐపీఎస్

కమిషనర్ ఆఫ్ పోలీస్

వరంగల్ కమిషనరేట్




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్20(లోకల్ గైడ్ న్యూస్)** : వినాయక నిమజ్జనం సందర్భంగా 23-09-2026 ఉదయం 10:00 గంటల నుండి, 25-09-2026 మధ్యాహ్నం 17:00 గంటల వరకు ఝొతీఝఅస్త్రుశ్రీ ౧తీఱ-జఱఎ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు చీ.ా౩వీష్టు, శ్రూా, జశీఎఎఱం౦ఱశీఅవతీ శీట ాశీశ్రీఱఎవ, ఝొతీఝఅస్త్రుశ్రీ. వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రై సిటి పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలో శోభాయాత్ర నిర్వహించబడుతుంది. కావున నగరంలో పెద్ద స్థాయిలో నిమజ్జనానికి విగ్రహాలను తరలించే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకుగాను ట్రై సీటి పరిధిలో వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్. వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షలు లో భాగంగా 23.09.2026 ఉదయం 10:00 గంటల నుండి తేదీ:25.09.2026 సాయంత్రం 17:00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయి అన్నారు. భారీ వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు,1).ములుగు-భూపాలపల్లి వైపు నుండి వచ్చు బారీ వాహనములు హైదరాబాద్ కు వెళ్ళవలసినవి ఆరెపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి వెళ్ళవలెను.2). భూపాలపల్లి-పరకాల నుండి ఖమ్మం వెళ్ళవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కికరుణాపురం- వెంకటాపురం- ఐనవోలు- పున్నేలు క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం రోడ్ ఎక్కి వెళ్ళవలెను. 3). భూపాలపల్లి-పరకాల నుండి వచ్చు బారీ వాహనాలు నర్సంపేట వైపు వెళ్ళవలసినవి కొత్తపేట-రెడ్డిపాలెం-జాన్ పిరీలు- గొర్రెకుంట నుండి వెళ్ళవలెను.4).కరీంనగర్ నుండి ఖమ్మం వైపు వెళ్ళు భారీ వాహనాలు చింతగట్టు వద్ద ూ== పైకి వెళ్లి ఖ-టర్న్ తీసుకొని కరుణాపురం- వెంకటపూర్- ఐనవోలు- పున్నేలు క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం రోడ్డు ఎక్కి వెళ్ళవలెను. 5). ఖమ్మం నుండి కరీంనగర్- హైదరాబాద్ వైపు వెళు ౄ భారీ వాహనాలు పున్నేలు క్రాస్ రోడ్, ఐనవోలు ఆర్చ్- వెంకటపూర్- కరుణాపురం మీదుగా వెళ్ళవలెను.6).హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్లు భారీ వాహనాలు కరుణాపురం- వెంకటపూర్- ఐనవోలు-పున్నేలు క్రాస్ రోడ్ నుండి ఖమ్మం వెళ్ళవలెను. 7).సిటి లోపలికి వచ్చు బారీ వాహనములు సిటి అవతల ఆపుకోవలెను. నిమజ్జన సమయంలో ఎలాంటి వాహనములు సిటి లోపలికి అనుమతించబడవు అన్నారు.8).హైదరాబాద్ నుండి నర్సంపేట వైపు వెళ్లు భారీ వాహనాలు కరుణాపురం నుండి ూ== మీదికి వచ్చి ఆరేపల్లి వద్ద వయా ఆత్మకూరు, కటాక్షపూర్, మల్లంపల్లి, మీదుగా నర్సంపేట వెళ్ళవలెను. 9).నర్సంపేట వైపు నుండి వరంగల్, హైదరాబాద్ వెళ్లు భారీ వాహనాలు వయా మల్లంపల్లి, కటాక్షపూర్ ఆత్మకూరు, ఆరెపల్లి -ూ== మీదుగా వెళ్ళవలెను.వరంగల్ నగరంలో తిరుగు అన్ని రకాల వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు 1).ములుగు, పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కెయుసి, సి.వి.పి. అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్కు చేరుకోవాల్సి ఉంటుంది.2).హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు వైపు,కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సి.పి.ఓ ద్వారా కెయుసి, జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.3).హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్ళు బస్సులు వయా బాలసముద్రం,అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళవలెను.4).వరంగల్ బస్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జి నుండి రంగశాయిపేట్ మీదుగా నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్ మీదుగా హన్మకొండకు చేరుకోవాలి.5).ఖాజీపేట నుండి వరంగల్ వైపు వెళ్ళవలసిన, కార్లు ఇతర చిన్న వాహనాలు ఫాతిమా జంక్షన్, వడ్డేపల్లి చర్చి, ఖ.ఖ.జ జంక్షన్, పెద్దమ్మగడ్డ, ములుగు రోడ్డు, వీ+వీ, జెమిని, పోతన జంక్షన్, అండర్ బ్రిడ్జి, హెడ్ పోస్టాఫీసు, వరంగల్ బస్టాండ్, వెంకట్రామ సర్కిల్ మీదుగా వెళ్ళవలెను.6).వరంగల్ వైపు నుండి ఖాజీపేట వైపు వెళ్ళవలసిన, కార్లు, ఇతర చిన్న వాహనాలు వెంకట్రామ్- వరంగల్ బస్టాండ్- హెడ్ పోస్టాఫీసు- అండర్ బ్రిడ్జి- పోతన జంక్షన్- జెమిని-వీ+వీ- ములుగు రోడ్డు-పెద్దమ్మగడ్డ- ఖ.ఖ.జ జంక్షన్- వడ్డిపల్లి చర్చి పాతిమా జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.వినాయక నిమజ్జన వాహనాలకు ట్రాపిక్ అంక్షలు:- 1).సిద్దేశ్వర గుండములో నిమజ్జనం చేసిన తరువాత వాహనాలు శాయంపేట వైపు వెళ్ళే రోడ్డు ద్వారా వెళ్ళవలెను.2).శాయంపేట వైపు నుండి వచ్చు వినాయక విగ్రహా వాహనాలు వయా హంటర్ రోడ్, అదాలత్, హన్మకొండ చౌరస్తా మీదుగా ప్రయాణించవలెను.3).ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలని, వడ్డిపల్లి ప్రాంతాల నుండి వచ్చే వినాయక విగ్రహాలు అన్ని బంధంచెరువులో నిమజ్జనం చేయవలెను.4).చిన్న వడ్డిపల్లి చెరువులో నిమజ్జనం చేసిన వాహనాలు ఎనుమాముల రోడ్ నుండి నర్సంపేట రోడ్ వైపునకు వెళ్ళవలెను.5).నిమజ్జనం రోజున శోభా యాత్రకు వెళ్ళే, మార్గములో, నిమజ్జనం జరిగే ప్రదేశంలో వాహనాలు నిలుపరాదు అన్నారు.ఈ సందర్భంగా ప్రజలు అందరూ ట్రాఫిక్ పోలీసులకు సహకరిచగలరని తెలియజేశారు.

## బిఆర్ఎస్ నాయకుల ఫామ్‌హౌస్‌లు పూర్తిగా నిబంధనలు విరుద్ధంగా ఉన్నాయి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.



**లోకల్ గైడ్ (షాద్ నగర్ ):** తెలంగాణలో బీఆర్ఎస్ నేతలకు సంబంధించిన ఫామ్‌హౌస్‌లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బి ఆర్ ఎస్ నేతల భూముల వ్యవహారాలపై అసెంబ్లీలో జరిగిన చర్చలు, సవాళ్లు--ప్రతిసవాళ్ల నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో కూడిన బృందం క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి సంబంధించిన ఫామ్‌హౌస్‌లు, భూములను కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది. ప్రజాభవన్ నుంచి బయలుదేరిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ రెవెన్యూ పరిధిలోని అక్కడి ఫామ్‌హౌస్‌లు, భూములను పరిశీలించారు. ఇటీవల సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలో హరీశ్ రావు బంధువులకు సంబంధించిన భూములను కూడా కాంగ్రెస్ బృందం పరిశీలించిన విషయం తెలిసిందే. మొయినాబాద్‌లోని హరీశ్ రావు ఫామ్‌హౌస్‌ను పరిశీలించిన అనంతరం ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఫామ్‌హౌస్ నిర్మాణాల విషయంలో ఎఫ్‌టీఎల్ పరిధి ఉల్లంఘనలు జరిగాయని ఆరోపించారు. ఈ అంశంపై వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడమే తమ ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..గతంలో కాంగ్రెస్ నాయకుల సారథ్యంలో భూదానోద్యమం జరిగిందన్నారు. వినోబా భావే స్ఫూర్తితో భూమి లేని నిరుపేదలకు భూములు అందించేందుకు భూస్వాములు ముందుకు వచ్చారని, భూదానోద్యమం ద్వారా సమకూరిన భూములను పేదలకు పంచిపెట్టిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ఉద్యమకారుల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పు రాలేదని, మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం మాత్రం బాగుపడిందని ఆరోపించారు. కెసిఆర్ సంపాదించిన ఆస్తుల దాంట్లోంచి ఉద్యమకారులకు పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి, నవీన్ యాదవ్ తదితర కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆరు మండలాలు.. ఆరు మెగా కంటి శిబిరాలు!

19,791 మందికి కంటి పరీక్షలు..

15,497 మందికి ఉచిత కంటి అద్దాలు

876 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు

కడ్తాల్‌లో ముగిసిన ఆరో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం





**లోకల్ గైడ్ కడ్తాల్, సెప్టెంబర్ 20 :** గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు కంటి వైద్యాన్ని చేరువ చేయాలనే లక్ష్యంతో కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య సేవల పరంపరలో మరో కీలక ఘట్టం పూర్తయింది. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో కడ్తాల్‌లో నిర్వహించిన ఆరో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. వెల్దండలో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం ఆమనగల్, కల్వకుర్తి, మాడ్గుల, తలకొండపల్లి మీదుగా కడ్తాల్ వరకు విస్తరించింది. ఆరు మండలాల్లో నిర్వహించిన ఆరు మెగా కంటి వైద్య శిబిరాల ద్వారా ఇప్పటివరకు 19,791 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, 15,497 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు అందించారు. అలాగే 876 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించారు. కడ్తాల్‌లో వేలాది మందికి కంటి పరీక్షలు కడ్తాల్‌లో ఆరు రోజుల పాటు నిర్వహించిన శిబిరానికి 5,500 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. వారిలో 3,591 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 2,422 మందికి ఉచిత కంటి అద్దాలు అందించారు. కంటి శుక్లాలతో బాధపడుతున్న 154 మందికి ఉచితంగా శస్త్రచికిత్సలు పూర్తి చేశారు. శంకర నేత్రాలయ వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఈ వైద్య సేవలు అందించారు.

"పేదరికం కారణంగా కంటి చూపు కోల్పోకూడదు"

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అని పేర్కొన్నారు. ప్రతి మనిషి జీవితంలో కంటి చూపు ఎంతో ముఖ్యమైనదని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేదలు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేసే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రారంభించినట్లు తెలిపారు.వెల్దండలో ప్రారంభమైన సేవా కార్యక్రమం ఆరు మండలాలకు విస్తరించి, వేలాది మందికి కంటి పరీక్షలు, అద్దాలు, ఆపరేషన్లు అందించడం సంతృప్తినిస్తోందన్నారు. ఆర్థిక స్థోమత వైద్యానికి అడ్డంకి కాకూడదని, పేదరికం కారణంగా ఎవరూ కంటి చూపును కోల్పోయే పరిస్థితి రాకూడదన్నదే తమ లక్ష్యమని తెలిపారు.కడ్తాల్ శిబిరాన్ని విజయవంతం చేసిన శంకర నేత్రాలయ వైద్యులు, సిబ్బందికి, శిబిరానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులకు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

"కడ్తాల్ శిబిరం ముగిసింది.. సేవకు ముగింపు లేదు"

"కడ్తాల్‌లో శిబిరం ముగిసింది కానీ పేదల కళ్లలో వెలుగులు నింపే సేవకు ముగింపు లేదు. ప్రజల కోసం సాగించే ప్రయాణానికి విరామం లేదు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి రంగాల్లో ఉపయోగపడే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేశారు."మాకు పునర్జన్మనిచ్చారు"ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కంటి చూపు సరిగా లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న సమయంలో ఉచిత కంటి వైద్య శిబిరం తమకు ఎంతో ఉపయోగపడిందన్నారు. ఆపరేషన్ అనంతరం మళ్లీ స్పష్టంగా చూడగలుగుతున్నామని తెలిపారు."డబ్బులు లేని మా లాంటి పేదలకు ఉచితంగా వైద్యం అందించి మా కళ్లలో వెలుగు నింపారు. దేవుడు జన్మనిస్తే.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాకు పునర్జన్మనిచ్చినట్టుగా అనిపిస్తోంది" అంటూ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ వైద్యులు విష్ణు భరత్, సూపర్‌వైజర్ భానుప్రకాష్ రెడ్డి, సర్పంచ్ దాస్ నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు, ఎగిరిశెట్టి లింగం, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, చంద్రశేఖర్, జగన్, కొండల్ యాదవ్, రమేష్ యాదవ్, మల్లేష్, శ్రీపతి, శేఖర్, మల్లేష్ నాయక్, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేతివృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి.

చేతి వృత్తు దార్ల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులునారి ఐలయ్య .



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** కార్పొరేటీకరణ పేరుతో రోజురోజుకు కనుమరుగవుతున్న గ్రామీణ చేతి వృత్తులను ప్రభుత్వాలు ఆధునీకరించి తగిన విధంగా ప్రోత్సహించివృత్తిదారులను ఆదుకోవాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నాడు గంజి మురళి అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన చేతి వృత్తిదారుల జిల్లాసమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఒకనాడు పల్లెలకు పట్టుగొమ్మలుగా ఉన్నటువంటి చేతివృత్తులు మారుతున్న పరిస్థితులు మార్కెట్ దోపిడీకి తట్టుకొని నిలబడలేక వృత్తులకు దూరమై ఉపాధి కోసం వెతుక్కుంటూ వృత్తిదారులు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లుగీత వృత్తిని ఆధునీకరించి కల్లు ఉప ఉత్పత్తుల తయారీకి తగిన ఆర్థిక సహకారం ప్రభుత్వం అందించి తద్వారా వృత్తిదారులకు ఉపాధి కల్పించాలని, గొర్రెల మేకల పెంపకం దారుల కుటుంబాల నిరుద్యోగ యువతీ యువకులకు ఎలాంటి బ్యాంకు షరతులు లేకుండా ప్రభుత్వం షూరిటీ ఇచ్చి గొర్రెల ఫారాలను ఏర్పాటు చేయించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, చేనేత కార్మికుల ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కార్పొరేషన్ ద్వారా తగిన ఆర్థిక సహకారం అందించాలని, మత్స్య కార్మికులకు చాప పిల్లల పెంపకానికి మధ్య దళారులను లేకుండా చేసి నేరుగా పెంపకం దారులకు చేప పిల్లలను అందించాలని మత్స్య సొసైటీల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని, ప్రభుత్వం ప్రకటించిన రజక ,నాయి బ్రాహ్మణుల ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి విద్యుత్ అధికారుల ఒత్తిడి నుండి కాపాడాలని, ఇతర చిన్న చిన్న చేతివృత్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించి వృత్తులన్నింటినీ కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, అధ్యక్షులు కొండా వెంకన్న, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, దొంగరి వెంకన్న నెలికంటి నరసింహ, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కందగట్ల గణేష్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొదిళ్ల శీను, చెరుకు పెద్దలు, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఇటికాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## గణనాథుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ పట్టణంలోని సుగులాంపల్లి (శ్రీరాములపల్లి) పెద్దపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్లో ఏర్పాటు చేసిన గణనాథుని మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. విఘ్నాలు తొలగించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని గణనాథుని ప్రార్థించారు. వారి వెంట మాజీ కౌన్సిలర్ సంపత్,మహేష్,మురళి రెడ్డి,పూర్ణసాయి,నరేష్,హరీష్,శంకర్, తదితరులు ఉన్నారు.

## శ్రీనగర్ కాలనీ శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన సిఐలు ఆదిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి లు .

**పెద్ది రమేష్ నాగలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం.**





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. :** శ్రీ శ్రీ గణేష్ ఉత్సవాలలో భాగంగా నల్లగొండ పట్టణం పానగల్ రోడ్ శ్రీనగర్ కాలనీ, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం లో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద నల్లగొండ పట్టణం వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి టూ టౌన్ సిఐ ఆదిరెడ్డిలు దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ఆవరణలో పెద్ది రమేష్ నాగలక్ష్మిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వికరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అకునూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మాడుగుల కిషన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సంధి శ్రీనివాసరెడ్డి ,కోశాధికారి ఎల్లంల సైదులు ,నాగరాజు, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, శంకర్, రవి, భక్తులు ఉత్సవ కమిటీ సభ్యులు యువజన నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా

**కుంకుమ పూజ రజక యూత్ తరపున.అన్నదాన కార్యక్రమం**



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ రజక సంఘం ఆధ్వర్యంలో రజక యూత్ తరఫున సుల్తానాబాద్ లో ఘనంగా కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమంనిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక సంఘ ఐక్యతను చాటుతూ, ప్రతి ఏటా లాగే ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో వినాయకుడికి కుంకుమ పూజ నిర్వహించి, అనంతరం భక్తులకు మరియు ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్న భక్తులకు, ప్రజలకు, రజక బంధువులకు స్వాగతం సుస్వాగతం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ పెద్దలు మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నిట్టూరి మైసయ్య మాజీ అధ్యక్షులు రాజేశం, అంజయ్య, కృష్ణ, శ్రీనివాస్, దీపక్,సంతోష్ చాతల శివ,యూత్ సభ్యులు భక్తులు మహిళలు. పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెద్దమనుషులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో క్యాథ్ ల్యాబ్ సెంటర్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన కూచాడి శ్రీహరిరావు**




**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 20 (నిర్మల్) :** నిర్మల్ పట్టణంలోని స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాథ్ ల్యాబ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు ముఖ్య అతిథిగా హాజరై క్యాథ్ ల్యాబ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు మరియు సిబ్బంది శ్రీహరిరావుకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం క్యాథ్ ల్యాబ్‌లో అందుబాటులో ఉండనున్న వైద్య సేవలు, ఆధునిక పరికరాలు, చికిత్స విధానాల గురించి వైద్యులు వివరించారు. డాక్టర్ నాలం శశికాంత్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ క్యాథ్ ల్యాబ్ ద్వారా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. గుండెకు సంబంధించిన పరీక్షలు, అవసరమైన వైద్య విధానాలు, అత్యవసర సమయంలో మెరుగైన సేవలు అందించేందుకు క్యాథ్ ల్యాబ్ ఉపయోగపడుతుందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా కూచాడి శ్రీహరిరావు మాట్లాడుతూ నిర్మల్ పట్టణంలో అధునాతన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గేలా స్థానికంగా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. క్యాథ్ ల్యాబ్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్ నాలం శశికాంత్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, నిర్వాహకులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్... మీ పోలీస్...

**గణేష్ నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలి**

**విద్యుత్ తీగలు, హైటెన్షన్ వైర్ల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి -- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 20 :** జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గణేష్ మండపాల నిర్వాహకులు, నిమజ్జనంలో పాల్గొనే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ సూచించారు. నిమజ్జన సమయంలో విద్యుత్ తీగలు, హైటెన్షన్ వైర్ల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగలకు తగలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. నిర్మల్‌లో నేడు నిమజ్జనానికి విగ్రహాన్ని తరలించే సమయంలో హైటెన్షన్ వైర్ తగిలి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు : నాగేశ్వర్ రెడ్డి



**నారాయణపేట సెప్టెంబర్ 20 :** క్రీడలతో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సబ్ జూని యర్ బాలికల, జూనియర్ బాలుర కబడ్డీ ఎంపికలు జిల్లా మినీ స్టేడియంలో జరిగాయి. ఈ సందర్భంగా కబడ్డీ అసోసి యేషన్ ప్రెసిడెంట్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులు క్రీడలలో రాణిస్తే ఉద్యోగ అవకాశాలలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ ఎంపికలకు జిల్లా నుంచి దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. ఇందులో ఎంపికైనటువంటి క్రీడా కారులు ఈనెల 26 నుంచి 29 వరకు వేములవాడలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ చెన్నారం వెంకటప్ప తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి కి వెళ్ళేటటువంటి జిల్లా జట్టులకు క్రీడా దుస్తువు లను జిల్లా కబడ్డీ అసోసి యేషన్ ట్రెజరర్ కథలప్ప స్పాన్సర్ చేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు కోశాధికారి కథలప్ప వాలీబాల్ ఆర్గనైజ్ సెక్రెటరీ సాయినాథ్ లైన్స్ క్లబ్ నారాయణపేట ప్రెసిడెంట్ రవి కుమార్ గౌడ్ లైన్ మెంబర్స్ శ్రీనివాస్ లాహోటి భీమ్ చందర్గౌడ్ కృష్ణమూర్తి ఎక్స్ ఎంపిటిసి చంద్రశేఖర్ వ్యాయామ ఉపాధ్యాయు లు బాలరాజ్ అనంతసేన రామకృష్ణ రాజశేఖర్ బీరప్ప రాజేశ్వరి మీనా సౌమ్య రేణుక యాదమ్మ అనిత మమత ఆర్గనైజ్ సెక్రెటరీ భీమిరెడ్డి అంజి తదితరులు పాల్గొన్నారు

ఫోటో రైట్ అప్:13.రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు

## గణేష్ నిమజ్జనం సందర్భంగా మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మండలంలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రశాంతంగా సుర క్షితంగా నిర్వహించేందుకు గణేష్ మం డపా ల నిర్వాహకులతోపద్మనాయక ఫంక్షన్ హాల్‌లో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్ పాల్గొని గణేష్ నిమజ్జన ఊరేగింపు సందర్భంగా నిర్వాహకులు పాటించాల్సిన శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, డీజే వినియోగం, విద్యుత్ భద్రత, ఊరేగింపు మార్గంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై తగిన సూచనలు చేశారు. అదేవిధంగా ఎమ్మార్వో బహిరుద్దీన్, ఏఈ ఎలక్ట్రిసిటీ శ్రీ కిషోర్, మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గణేష్ మండపాల నిర్వాహకులు సమావేశంలో పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్, మున్సిపల్ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తారని అధికారులు తెలిపారు.

## పోలీసుల విధులకు అడ్డొస్తే కఠిన చర్యలు తప్పవు.

**నిబంధనలు ఉల్లంఘించిన డీజే నిర్వాహకుడిపై కేసు**

**విధుల్లో ఉన్న పోలీసులను బెదిరించి డీజే ఆటోతో పరారీ**

**పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్**



**లోకల్ గైడ్/తాండూర్:** పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ హెచ్చరించారు. ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పెద్దేముల్ మండలం ఇందూర్ గ్రామంలో వినాయక నిమజ్జన బందోబస్తు సందర్భంగా అనుమతి లేకుండా డీజే ఏర్పాటు చేసి, విధుల్లో ఉన్న పోలీసులను బెదిరించి విధులకు ఆటంకం కలిగించిన డీజే నిర్వాహకుడు బాబా హుస్సేన్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో నిమజ్జన బందోబస్తులో ఉన్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనాథ్, కానిస్టేబుల్ జగన్‌లు అనుమతి లేని డీజేను అడ్డుకున్నారు. దీంతో నిర్వాహకుడు పోలీసులతో దురుసుగా ప్రవర్తించి, సిబ్బందిని నెట్టివేసి డీజే ఆటోతో అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. వినాయక నిమజ్జనాలు, ఉత్సవాల సందర్భంగా పోలీసుల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అనుమతి లేని డీజేలు, అధిక శబ్ద పరికరాలు వినియోగించినా, పోలీసుల విధులకు ఆటంకం కలిగించినా కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## నిర్లక్ష్యంగా నిలిపిన ట్రాక్టర్.. నిండు ప్రాణం బలి.

**---మన్సన్‌పల్లి శివారులో రోడ్డు ప్రమాదం.**

**--ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు**

**--ఎలాంటి లైట్లు, హెచ్చరికలు లేకుండా రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్ నిలిపిన వైనం.**

**--ట్రాక్టర్ యజమాని/డ్రైవర్‌పై కేసు నమోదు.**

**పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ వెల్లడి.**



**లోకల్ గైడ్/తాండూర్ :** నిర్లక్ష్యంగా రోడ్డుకు అడ్డంగా నిలిపిన ఓ ట్రాక్టర్.. నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. చీకటి వేళ ఎలాంటి లైట్లు, ముందస్తు హెచ్చరికలు లేకుండా రోడ్డుపై నిలిపిన ట్రాక్టర్‌ను మోటార్‌సైకిల్ ఢీకొనడంతో ఓ కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం మన్సన్‌పల్లి గ్రామ శివారులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం... పెద్దేముల్ మండలం దుగ్గాపూర్ గ్రామానికి చెందిన వడ్డే రుక్కయ్య (38) తాపీ మేస్త్రీగా పనిచేస్తూ కుటుంబంతో కలిసి ధారూర్‌లో నివాసం ఉంటున్నారు. బంధువైన వడ్డే అంజమ్మ అనారోగ్యంతో బాధపడుతుండటంతో నాటు వైద్యం చేయించేందుకు రుక్కయ్య, ఆయన భార్య వడ్డే భీమమ్మ, అంజమ్మ కలిసి ఈ నెల 19న మోటార్‌సైకిల్‌పై దుగ్గాపూర్‌కు వచ్చారు. వైద్యం చేయించుకుని రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో తిరిగి ధారూర్‌కు వెళ్తుండగా మన్సన్‌పల్లి శివారులోని వాటర్ బ్రిడ్జి వద్ద గణేష్ నిమజ్జనం పనుల నిమిత్తం నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్‌ను ఎలాంటి లైట్లు, ముందస్తు జాగ్రత్తలు లేకుండా రోడ్డుకు అడ్డంగా నిలిపి ఉంచారు. చీకట్లో ట్రాక్టర్ కనిపించకపోవడంతో మోటార్‌సైకిల్ దానిని ఢీకొట్టింది. దీంతో ముగ్గురూ రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో వడ్డే రుక్కయ్య నుదిటిపై, పొట్ట భాగంలో తీవ్ర గాయాలై అధిక రక్తస్రావం జరిగింది. భీమమ్మ, అంజమ్మలకు కూడా గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రులను అంబులెన్స్‌లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే రుక్కయ్య మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ క్రమంలో మృతుడి భార్య వడ్డే భీమమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అంతేకాకుండా రోడ్డుపై భద్రతా చర్యలు చేపట్టకుండా ట్రాక్టర్‌ను నిర్లక్ష్యంగా నిలిపిన యజమాని/డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## అత్తా కోడళ్ల పాలనలో పేట జిల్లా ప్రజలు ఆగం

**పాలకుల వైఫల్యం వల్లనే ఫుడ్ ఫాయిజన్**

**పాలించడం చేతగాక పోతేరాజీనామా చేయండి**

**బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**



**నారాయణపేట సెప్టెంబర్ 20 :** అత్తా కోడళ్ల పాలనలో నారాయణపేట జిల్లా ప్రజలు,విద్యార్థులు ఆగమ వుతున్నారని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఘాటు విమర్శలు చేశారు. ధన్వాడ గ్రామంలో ని ప్రభుత్వ మోడల్ స్కూల్ లో జరిగిన ఫుడ్ ఫాయిజన్ వల్ల 30మందికి పైగా విద్యా ర్థులు అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిం చి,వివరాలు తెలుసుకున్నా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బిడ్డలు చదువుకునే ప్రభుత్వ పాఠ శాలల పట్ల పాలక వర్గాలకు ఎందుకింత వివక్షత ఉందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి,ఎంపీ డీకే అరుణ కు పాలించడం చేత గాకపోతే మీ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో గెలిచి,ప్రజల సొమ్ముతో జీతాలు తీసు కుంటూ ప్రజా సమస్యలపై ఏమాత్రం సోయి లేకుండా ఏసీ రూములో కూర్చొని పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. సొంత గ్రామంలో పేద బిడ్డలు చదివే ప్రభుత్వ బడుల్లో టాయిలెట్లు కూడా కట్టిం చలేని మీది ఒక పాలననే నా? అంటూ దుయ్యబ ట్టారు. ప్రభుత్వ బడుల్లో విషాహారం తిని విద్యార్థు లు అస్వస్థతకు గురైతే ఎమ్మెల్యే,ఎంపీ ఎక్కడున్నా రని ప్రశ్నించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి,జిల్లా, మండల,విద్యాధికారులను సస్పెండ్ చేయాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రాజు,జిల్లా కోశాధికారి అజయ్, నియో జకవర్గ అధ్యక్షుడు దాసరి అశోక్,ఇంచార్జ్ శివ, కార్యదర్శి అరవింద్, కోశాధికారి రమేష్,మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు కొక్కు గౌతం,ధన్వాడ మండల కోశాధికారి జడల బాల రాజ్,బీఎస్పీ నాయ కులురాము,చందు,వెంకటయ్య ముదిరాజ్, నారా యణ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:14.ఆస్పత్రిలో విద్యార్థులను పరామర్శించిన శ్రీనివాస్

## పెద్దపల్లి 14వ వార్డులో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**పెద్దపల్లి , సెప్టెంబర్ 20:(లోకల్ గైడ్ ) :** పెద్దపల్లి పట్టణంలోని 14వ వార్డులో గణపతి భక్తుల కోసం స్థానిక కౌన్సిలర్ అస్లం పర్వేజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కౌన్సిలర్ అస్లం పర్వేజ్ స్వయంగా కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వంటల తయారీ నుంచి భక్తులకు భోజనం వడ్డించే వరకు ప్రతి అంశాన్ని దగ్గరుండి పరిశీలించారు. భక్తులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించడంతో కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా సాగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు, భక్తులు మాట్లాడుతూ.. అస్లం పర్వేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. 'హిందూ--ముస్లిం భాయీ భాయీ' అనే స్ఫూర్తితో పాటు తెలంగాణలోని గంగా--జమునా తెహజీబ్ సంస్కృతిని ప్రతిబింబించేలా అందరినీ కలుపుకొని కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు

## భారత్ రక్తదాన్ ఉత్తమ సేవా పురస్కారం 2026 అందుకున్న ఆదరణ ఫౌండేషన్ నిస్సి



**మధిర, సెప్టెంబరు,20: లోకల్ గైడ్ :** తెలంగాణ రాష్ట్రం భువనగిరి యాదాద్రి జిల్లా ఆత్మకూర్ పట్టణంలోని పి యస్ పంక్షన్ హాల్ నందు భారత్ రక్తదాన్ సేవా మిషన్ అసోసియేషన్ వారు ఆదివారం దక్షణ భారతదేశం లోని ఐదు రాష్ట్రాలలోని రక్తదాతలకు గాసామాజిక సేవకులకు ఉత్తమ సేవా పురస్కారం సన్మానం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో ముఖ్య అతిథులు 320 సార్లు రక్తదానం చేసి ప్రపంచ స్థాయి పేరుగాంచిన సంపత్ కుమార్ సంస్థ వ్యవస్థాపకులు కురిమేటి నవీన్ సర్వే నీడ్ గౌతమ్ గార్ల చేతులమీదుగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి ఉత్తమ సేవా పురస్కారం 2026 అందుకున్నారు. మధిర పట్టణంలో మధిర రెస్క్యూ టీం ను స్థాపించి రోడ్డు యాక్సిడెంట్లో గాయపడిన వారిని హాస్పిటల్ లో చేర్చడం అత్యవసర పరిస్థితుల్లో రక్తశీ అవసరమైన వారికి దాతలు సహకారంతో రక్తం అందించడం అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడం ఫంక్షన్లలో మిగిలిపోయిన ఆహారాన్ని పేదలకి అందించడం పాత బట్టలను సేకరించి అడవి ప్రాంతంలో ఉన్న వారికి అందించడం మరి ముఖ్యంగా ఆదరణ సేవ వృద్ధుల ఆశ్రమం స్థాపించి ఎంతోమంది వృద్ధులకు వసతి కల్పించి సేవ చేస్తున్నందుకు గాను ఈ అవార్డును అందించడం జరిగింది ఈ అ వార్డ్ అందించిన కే నవీన్ గారికి వారి కమిటీకి సంస్థ కు ఆదరణ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ అవార్డ్ అందుకున్న నిస్సి కి పలువురు అభినందనలు తెలిపారు.

## దళిత ఎంపి దళితులనే మర్చిపోవడం సిగ్గుచేటు...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** గత 2రోజుల కింద మంచిర్యాల పట్టణంలో పెద్దపెల్లి ఎంపి వంశీకృష్ణ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో దళిత సామజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధుల ఫోటోలు పెట్టక పోవడం సిగ్గుచేటు అని మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్,కార్పొరేటర్ హరికృష్ణ లు అన్నారు. ఆదివారం మంచిర్యాల పట్టణం ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు దళిత సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు,కుల సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎంపి వంశీకృష్ణ అధికారిక పర్యటన సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన దళిత సామజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధుల ఫోటోలు ఫ్లెక్సీలలో పెట్టక పోవడం దళితులను అవమానించడమేనని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎంపి గెలుపు కోసం తాము అహర్నిశలు కృషి చేశామని గుర్తు చేశారు. ఒక దళిత ఎంపి దళితులనే పట్టించుకొక పోవడం విడ్డురంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పట్టణ సుందరికరణలో భాగంగా మున్సిపల్ అధికారులు తొలగించారని అన్నారు. అధికారులు,సిబ్బంది జోలికి వస్తే చూస్తు ఊరుకొబోమని హెచ్చరించారు.

మంచిర్యాలలో మంత్రుల పర్యటన

ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఉదయం 8గంటలకు మంచిర్యాల బాలుర ప్రభుత్వ పాఠశాలలో సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా నాణ్యమైన ఉచిత అల్పాహారం పంపిణీ,మధ్యాహ్నం12గంటలకు మంచిర్యాల ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం,3.30గంటలకు శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం నుండి మంచిర్యాల పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు బైక్,కార్ లతో ర్యాలీ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లు హాజరుకానున్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం, గుండ్లగడ్డ కిష్టబావి అన్న ప్రసాదవితరణ





**జనగామ జిల్లా. (ప్రతినిధి, లోకల్ గైడ్ ) :** జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కిష్టబావి 7వ రోజు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి దాత:- బాల్య ప్రవీణ్, జ్యోతి రణధీర్ జయరథ్ ఆ గణనాథుడు వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, ఇంకా ఉన్నత పదవులు పొందే విధంగా ఆయన కరుణ,కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం. కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు: వద్దుల లింగమూర్తి అధ్యక్షులు: గట్టు రమేశ్ ఉపాధ్యక్షులు: చిదురాల బాబురావు కోశాధికారి: కోయల్ కార్ శేషు విరాట్ జీ ప్రధాన కార్యదర్శి: గుధినేని త్రయంబకేశ్ సహాయ కార్యదర్శులు: ఆకుల నరేష్ గోగికర్ శివాజీ కొత్తపల్లి సత్తయ్య ఆర్గనైజర్: చెల్లోజు నవీన్ చారి ముఖ్య సలహా దారులు: ఎర్రమళ్ళ సుధాకర్, దుబాయ్ శ్రీనువాస్, గట్టు దామోదర్, మిర్యాల రమేష్,ఆకుల శ్రీనివాస్,ఎనగందుల సుధాకర్, మిట్టి ప్రవీణ్, రోకాటి మురళి, గట్టు కిరణ్, కార్యవర్గ సభ్యులు, కట్కూరి శ్రీను,మామిడాల శంకర్, బాలదే యోగేష్ కట్కూరి మహేష్,సిరిమల్లె అనిల్ బొల్లం నరేష్, నార్ల సాయి, బొల్లం కార్తీక్, సాయబోయిన సాయి, రమేష్, నీలం రవితేజ, శ్రీనాథ్, మహిళా సోదరులు పిల్లలు వాడకట్టు సభ్యులు ప్రముఖులు పాల్గొన్నారు,

## వినాయక మండపాలను దర్శించుకున్న జలిగాం రాకేష్

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు




**కుత్బుల్లాపూర్ । సెప్టెంబర్ 20 । (లోకల్ గైడ్ ప్రతినిధి) :** 131వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జలిగాం రాకేష్దర్శించుకున్నారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయా ప్రాంతాలకు చేరుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా జలిగాం రాకేష్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని శ్రీ విఘ్నేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. వివిధ వినాయక మండపాల వద్ద భక్తులు, స్థానికులు ఆయనకు ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మండపాల నిర్వాహకులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## దూరపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో 77వ వారం క్షరం పూల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

జిమహనీయ చౌరస్తాలో సేవా కార్యక్రమం.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



**జూబ్లీహిల్స్ । సెప్టెంబర్ 20 । నగర నిజం ప్రతినిధి :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని రోడ్ నంబర్–3, రోడ్ నంబర్–5 మహనీయ చౌరస్తాలో చైర్మన్ దూరపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో 77వ వారం పూల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికుల భాగస్వామ్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులు హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ కో–ఇన్‌చార్జి పి. మహేష్, జూబ్లీహిల్స్ కో–ఇన్‌చార్జి దూరపల్లి సురేష్ మాదిగ, రహమత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు అలిగే రాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి తాండూరు రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ ఇన్‌చార్జి రామకృష్ణ, ప్రవీణ్, కాలేజ్ తదితరులు హాజరై కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా కృషి చేయడం తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత కమిటీ అధ్యక్షులు దూరపల్లి రమేష్, ఉపాధ్యక్షులు ఇంద్రపల్లి రవి, గోవర్ధన్, ప్రవీణ్, హాలీద్ భాయ్, గణేష్ తదితరులు కార్యక్రమ నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. వీరితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చివరగా "జై భీమ్.. జై జీవన్" నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

## మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎసిపి రమణమూర్తి



**ఖమ్మం: లోకల్ గైడ్ :** శ్రీనివాస్ నగర్ 17వ డివిజన్ శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ రెండవ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎసిపి రమణమూర్తి , త్రీ టౌన్ సిఐ మోహన్ రావు , 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ ల చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని , అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదని అది మహా పుణ్యం అని అన్నారు . వినాయకుని కృప కటాక్షం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నం శ్రీనివాసరావు , రాజశేఖర్ , ఖయ్యూం , వల్లూరి తిరుపతిరావు , దొడ్డ నాగరాజు , గును గుండ్ల నాగార్జున , చిదిరాల సుధాకర్ , జక్కుల లక్ష్మణరావు , కొమ్ము మల్లయ్య , మాలే విజయ్ , సతీష్ , సంతోష్ , జాల నాగేశ్వరరావు , షేక్ పాషా , ప్రసాద్ , కొమ్ము మల్లయ్య తదితరులు పాల్గొన్నారు .

## గణేష్ మండపాలను సందర్శించిన సిపి



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం రాత్రి స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం రోజు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సిఐ హనోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు

అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్



**కల్లూరు, సెప్టెంబర్ 20:** లోకల్ గైడ్ వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా కల్లూరు పట్టణంలోని పలు వినాయక మండపాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సందర్శించారు. ఆయా మండపాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయక భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు వేణుగోపాలస్వామి ఆలయం చైర్మన్ దారా రంగా,కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉస్మాన్ అలీ, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రు అర్జున్ రావుతో పాటు కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలి....

టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి.




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** నేటి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించి ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించాలని టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి ఆకాంక్షించారు. బెల్లంపల్లి మండలం సోమగూడెంలోని ఓ ఫంక్షన్ హాలులో కుందేళ్ళ రవి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 6వ రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ కరాటే పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా మందమర్రి సింగరేణి జిఎం రాధకృష్ణ,కమిటీ అధ్యక్షులు మల్లేష్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి,పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలకు వివిధ స్థాయిల మాస్టర్స్,విద్యార్థులు,తల్లిదండ్రులు 600వందల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆత్మ రక్షణకోసం కరాటే వంటి శిక్షణ చాలా అవసరమని,ఇలాంటి శిక్షణవల్ల పిల్లలు చెడు అలవాట్ల బారిన పడకుండా ఉంటారని,అంతేకాకుండా మానసిక ఉల్లాసం,మనోధైర్యానికి సైతం కరాటే క్రీడ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా ఆటలతో పాటు చదువులకు సైతం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలలో సంబంధిత మాస్టర్లకు తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర స్థాయి పోటీలు మన ప్రాంతంలో నిర్వహిస్తున్నందుకు మాస్టర్ రవి ని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిదంగా భీమిని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పంతంగి ప్రమోద్ గౌడ్ గత నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆదివారం వడాల గ్రామంలోని ఆయన స్వగృహానికి వెళ్లి దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ మండల వైస్ చైర్మన్ గడ్డం మహేందర్ గౌడ్,సీనియర్ నాయకులు బ్రహ్మయ్య,బండి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# లారీ ఢీకొని స్కూటీపై వెళ్తున్న వ్యక్తి మృతి

పెద్దపల్లిలో విషాద ఘటన.. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై కేసు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 20:(లోకల్ గైడ్ ) :** పెద్దపల్లి పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటీపై వెళ్తున్న ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పెద్దపల్లి టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూమ్‌నగర్‌కు చెందిన బరిబద్దాల ఆనంద్ (39), మధు కుమారుడు, పద్మశాలి, తన ూణమీా కంపెనీకి చెందిన ఛార్జింగ్ స్కూటీపై కమాన్ చౌరస్తా వైపు నుంచి కునారం చౌరస్తా వైపు వెళు తున్నాడు. మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో జకోటియా పెట్రోల్ బంక్ (ఇండియన్ ఆయిల్ బంక్) వద్దకు చేరుకోగానే, కరీంనగర్ వైపు నుంచి గోదావరిఖని వైపు వెళ్తున్నూూ16+9468 నంబరు గల లారీ స్కూటీని వెనుక నుంచి ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. లారీ డ్రైవర్ కాసిపేట సతీష్, గోదావరిఖనికి చెందిన వ్యక్తి, వాహనాన్ని అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు మృతుడి తండ్రి మధు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. లారీ ఢీకొనడంతో ఆనంద్ స్కూటీతో సహా రోడ్డుపై పడిపోగా, లారీ వెనుక టైరు అతని తలపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసుల ప్రాథమిక వివరాలు వెల్లడిస్తున్నాయి. కుటుంబానికి విషాదంమృతుడు ఆనంద్ పెద్దపల్లి--కునారం చౌరస్తా వద్ద ప్రైవేట్ అపోలో డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన భార్య శారద నర్సుగా పనిచేస్తున్నారు. ఈ దంపతులకు ఒక కుమారుడు ఉన్నాడు. ఆనంద్ మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడి తండ్రి మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దపల్లి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ముగ్గురిని ఢీకొంటా ప్రజల అండతో అధికారంలోకి వస్తా

కోస్గి సంకల్ప సభలో టి ఆర్ ఎస్ అధినేత్రి కవిత

భారీగా తరలివచ్చిన జనం





**నారాయణపేట సెప్టెంబర్ 20:** కాంగ్రెస్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న సి ఏం రేవంత్ రెడ్డిని,బి ఆర్ ఎస్ అద్యక్షుడు కేసీఆర్ ను,బిజెపి కి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ ఏముగ్గురు ఉద్దండులను ఢీ కొట్టి ప్రజల మద్దతుతో తెలంగాణలో టి ఆర్ ఎస్ ను అధికారంలోకి తీసుకు వస్తానని టి ఆర్ ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ధీమా వ్యక్తంచేశారు. ఆదివారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజక వర్గంలోని కోస్గి లో జరిగిన పాంచజన్య సంకల్ప సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆ ముగ్గురు ఉద్దండులు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. విరి పాలనతో ప్రజలు ఆగం అవుతున్నారని అందుకే ప్రజలు కొత్త పార్టీ అవసరమనీ బావిస్తుండడంతో టి ఆర్ ఎస్ ను స్తాపించాన న్నారు. ప్రజలకు భరోసా కల్పిస్తూ తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ అధికా రంలోకొస్తే విద్య వైద్యం పైన దృష్టి పెట్టి పేద బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా ఉపాధి కల్పిస్తూ మళ్లీ కొత్తగా ప్రభం జనం సృష్టిస్తానని అన్నా రు. మీ ఆశీస్సులతో అధికా రం వైపు సాగుదా మన్నారు. దోచుకున్న తెలంగాణని ఆగం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి లేకపోవడం వల్ల తెలంగాణ ప్రజలు విలవిల లాడుతూ కాలయాపన చేస్తున్నటువంటి సమయం చూస్తున్నము కాబట్టి మీరందరూ సహకరించాలని కోరారు. ఈ సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు. కవితకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టి స్వాగతం పలికారు.

ఫోటో రైట్ అప్: 15. ప్రజలకు అభివాదం చేస్తున్న కవిత, 16. సభకు హాజరైన జనం

# కాంగ్రెస్ కార్యాలయం వద్ద బోర్వెల్ ప్రారంభం...



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం బోర్వెల్ మోర్టార్ ప్రారంభించారు. అధికార ప్రతినిధి దేవసాని ఆనంద్ మోటార్ స్విచ్ ఆన్ చేసి బోర్ పంపును ప్రారంభించి,అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న టాయిలెట్స్ పనులు సైతం ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా కార్యాలయ ఆవరణలో బోర్వెల్,టాయిలెట్స్ లేక కార్యాలయానికి వచ్చి పోయే ప్రజలతో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అనేక సందర్భాలలో ఇబ్బంది పడినట్లు వారు పేర్కొన్నారు. అందుకే బెల్లంపల్లి ఎమ్మెల్యే చొరవతో అందరి సౌకర్యార్థం బోర్వెల్,టాయిలెట్స్ నిర్మాణం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరిగిరి అంజయ్య,కృష్ణ,లక్ష్మణ్,సదానందం,వెంకన్న,ఎంఎ ఖలీల్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బసవతారకం ఆసుపత్రిలో చేయూత ఆధ్వర్యంలో అన్నదానం

సుమారు 300 మందికి అన్నప్రసాద వితరణ..

పాల్గొన్న 70 మందికి పైగా అవుట్‌పేషెంట్లు



**బంజారాహిల్స్ సెప్టెంబర్ 20(( లోకల్ గైడ్ ప్రతినిధి) :** బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆవరణలో చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి సహాయకులు, ఇతరులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది అన్నప్రసాదాన్ని స్వీకరించగా, 70 మందికి పైగా అవుట్‌పేషెంట్లు కూడా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ద్వారా మానవతా సేవకు చేయూత అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా చేయూత వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ "సేవే మహాదానం.. అదే నిజమైన పుణ్యం" అనే భావనతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో అవసరమైన వారికి తమ వంతు సహాయం అందించేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన దాతలు, చేయూత సొసైటీ సభ్యులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి చేయూత సొసైటీ సభ్యులు టి. సురేష్ కుమార్, ఏ. కొండల్ రావు, చిరంజీవి శ్రీ నిహాన్ష్ కుటుంబ సభ్యులు తమ వంతు సహకారం అందించారు. వారి ఉదార సహకారం కార్యక్రమం విజయవంతం కావడానికి దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. "కలిసి సేవ చేద్దాం.. కలిసి మార్పు తీసుకువద్దాం" అనే సందేశంతో కార్యక్రమాన్ని కొనసాగించారు. అన్నదాతల కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ "అన్నదాత సుఖీభవ" అని నిర్వాహకులు పేర్కొన్నారు.

# పాల్వంచ మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గండమాల అచ్చమ్మ

ఎం.పి.యు.పి.ఎస్. ఆర్సీ బంజారా పాఠశాల ఉపాధ్యాయురాలికి మండల స్థాయి అవార్డు.. ఘనంగా సత్కరించిన విద్యాశాఖ అధికారులు



**పాల్వంచ, సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్ న్యూస్) :** పాల్వంచ మండల పరిధిలోని ఎం.పి.యు.పి.ఎస్. ఆర్సీ బంజారా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు గండమాల అచ్చమ్మ మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డును సొంతం చేసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి, విధుల పట్ల చూపుతున్న అంకితభావాన్ని గుర్తిస్తూ ఆమెకు ఈ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అచ్చమ్మను మండల విద్యాశాఖ అధికారి, మండల రెవెన్యూ అధికారి డి. ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి రాజారావు ఘనంగా సత్కరించి అభినందించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందడం పట్ల అచ్చమ్మకు పలువురు విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాధవరావు, యానంబైలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. ప్రకాష్‌రావు, పాల్వంచ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. రమ, పాతపాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. పద్మ, కేటీపీఎస్ పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బీపీఆర్ఎల్ కుమారి, పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. మంగమ్మ, పాండురంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునందిని, నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాల్య తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన గండమాల అచ్చమ్మను సహచర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు అభినందించారు.

# సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ అభ్యర్థులకు మాక్ టెస్ట్

విష్ణు ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణ..

ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి పూర్తి స్థాయి మార్గదర్శకత్వం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్20(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ,ప్రముఖ విష్ణు ఐఏఎస్ అకాడమీ ఫౌండర్ విష్ణు వర్ధన్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆదివారం మాక్ టెస్ట్ నిర్వహించారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని నయీంనగర్ వాగ్దేవి కళాశాలలో నిర్వహించిన ఈ పరీక్షకు అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా విష్ణు వర్ధన్ గౌడ్ మాట్లాడుతూ సీనియర్ ఫ్యాకల్టీతో రూపొందించిన ప్రశ్నపత్రంతో వాస్తవ పరీక్షా ప్రమాణాలకు అనుగుణంగా మాక్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. అభ్యర్థులకు పరీక్షా విధానంపై అవగాహన కల్పించడం, ఆత్మవిశ్వాసం పెంచడం, తమ బలాలు, బలహీనతలను గుర్తించేలా చేయడం ఈ పరీక్ష ప్రధాన ఉద్దేశమన్నారు. ముఖ్యంగా తొలిసారి పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులకు ఇది మంచి అనుభవంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మాక్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచి ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్‌లోనూ విజయం సాధించేలా అకాడమీ తరఫున పూర్తి స్థాయి మార్గదర్శకత్వం, సహకారం అందిస్తామని వెల్లడించారు. అనంతరం ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రిలో గర్భిణులు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు.

# అప్‌గ్రేడేషన్ ఫైల్‌పై వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టి

భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యపై వినతిపత్రం..

త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అప్‌గ్రేడేషన్ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గత సెప్టెంబర్ 11న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ అంశంపై వినతిపత్రం సమర్పించిన విషయాన్ని గుర్తుచేశారు. అప్‌గ్రేడేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్పందిస్తూ ఉపాధ్యాయుల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించిన దస్త్రం స్థితిగతులను పరిశీలించి, సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యపై సానుకూలంగా స్పందించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు గిరిజన ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# యజమాని చితి వరకు వెంట నడిచిన శునకం...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** తన యజమానిపై ఉన్న విశ్వాసాన్ని ఓ పెంపుడు శునకం చాటుకున్న విషాద ఘటన మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూర్‌లో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన పెట్టం వెంకన్న(65)అనారోగ్యంతో బాధపడుతు శనివారం రాత్రి మృతి చెందారు.ఆదివారం నిర్వహించిన అంత్యక్రియల్లో ఆయన పెంపుడు శునకం విషాద వదనంతో యజమాని అంతిమయాత్ర వెంట చితి వరకు నడిచింది.అంతిమయాత్రలో కుటుంబ సభ్యులు,బంధువులతో కలిసి నడిచిన శునకం చివరకు చితి వరకు వెళ్లి అక్కడే ఉండిపోయింది.యజమానితో తనకు ఉన్న అనుబంధాన్ని చివరి వరకు వీడని శునకాన్ని చూసిన స్థానికులు భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు.పెంపుడు శునకాలకు తనను పెంచిన యజమాని పట్ల ఎంతో విశ్వాసంగా ఉంటాయనే నమ్మకానికి ఈ సంఘటన ఓ పెద్ద ఉదాహరణగా గ్రామంలో అందరు చర్చించుకుంటున్నారు.

## ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**గణేష్ పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు.. మృతుల కుటుంబాలకు పరామర్శ**

**కాంగ్రెస్ నాయకులతో సమావేశం.. అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చ**








**ఆమనగల్, సెప్టెంబర్ 20:** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం హైదరాబాద్, ఆమనగల్లు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. వివిధ ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి అండగా నిలిచారు. హైదరాబాద్‌లోని కొత్తపేటలో నిర్వహించిన శ్రీ గణేష్ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కర్మన్‌ఘాట్‌లో వార్ధక్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లట్టుపల్లి నరహరిరెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజలకు, నియోజకవర్గానికి నరహరిరెడ్డి అందించిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకున్నారు. అనంతరం మంగళపల్లి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే బంధువు గుమ్మల్ల రాములమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమనగల్‌లో కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఆమనగల్ పట్టణానికి చేరుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలు, స్థానిక సమస్యలు తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. గణేష్ పూజలో పాల్గొని అన్నదానంఅనంతరం ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో నిర్వహించిన శ్రీ గణేష్ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అవ్వారి శివలింగం, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఫరీద్, ఎంగిలి ప్రసాద్, పూసల సత్యం పరమేష్, కుమార్, కెఎన్ఆర్ సేవాదళ సభ్యుడు మెకానిక్ బాబా, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో పోటీల్లోరాణించిన బుడో ఖాన్ కరాటే విద్యార్థులు

**వివిధ కేటగిరీలో మెడల్స్ సాధించిన విద్యార్థులు**

**అభినందించిన కరాటే మాస్టర్స్**




**( లోకల్ గైడ్ షాద్ నగర్ ):** ఆదివారం హైదరాబాద్లోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్ ఛాంపియన్షిప్ పోటీల్లో షాద్ నగర్ పట్టణంలోని యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ కు చెందిన విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. కటాస్, కుమితే విభాగంలో విద్యార్థులు పాల్గొని బంగారు వెండి పతకాలను సాధించారు. రాష్ట్రంలోని నలువైపుల నుంచి పాల్గొన్న కరాటే విద్యార్థులలో షాద్ నగర్ కు చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొని పథకాలు సాధించడం పట్ల యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు కరాటే మాస్టర్స్ అభినందించారు.

## 2వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో 10లక్షల ఎమ్మెల్యే గ్రాంటు సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన నిచ్చకోల వంశీకృష్ణ నిత్యం వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తుండడం అభినందనీయమని అన్నారు.వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం,సల్లేజ్ డ్రైన్ లు,మురికి కాలువలు,వీధిలైట్లు ఏర్పాటు కోసం ప్రతినిత్యం తమతో పాటు అధికారులను సైతం నిధులు మంజూరు చేయాలంటు ప్రతీరోజు కోరుతుంటారని ఆమె పేర్కొన్నారు.వార్డు అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తున్న ఆయన సేవలు అభినందనీయమని అన్నారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో 2వ వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఆమె తెలిపారు.అనంతరం కౌన్సిలర్ ఆహ్వానం మేరకు వార్డులో నెలకొల్పిన గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు ఇప్ప కుమార్,పోలు ఉమాదేవి,కొక్కుల రామ్మూర్తి,రాయమల్లు,నాయకులు దావ రమేష్,శంకర్ సింగ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖాకీ చొక్కాపై లంచం మరక!

**రక్షకులే భక్షకులైతే ప్రజలకు దిక్కెవరు అవినీతి కోరలకు కళ్లెం పడాల్సిందే**




ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజలది. పాలకులు, అధికారులు దానికి సంరక్షకులు మాత్రమే. ఆ అధికారాన్ని ప్రజాసేవకు వినియోగించాల్సిన వారు స్వప్రయోజనాలకు మళ్లిస్తే.. నష్టం ఒక్క వ్యక్తికే పరిమితం కాదు. మొత్తం వ్యవస్థపై ప్రజల నమ్మకమే దెబ్బతింటుంది. లంచం, అక్రమార్జన, అధికార దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘన.. అవినీతి రూపాలు అనేకం. చిన్న అక్రమాన్ని సహించడమే చివరికి పెద్ద అవినీతికి దారితీస్తుంది.ముఖ్యంగా చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసు వ్యవస్థలో అవినీతి ఆరోపణలు వినిపించడం మరింత ఆందోళనకరం. పోలీసు అంటే ప్రజలకు రక్షణ, న్యాయం, భరోసా. అదే వ్యవస్థలోని కొందరిపై లంచం ఆరోపణలు రావడం ఆ విశ్వాసానికే సవాలు.కీసర ఘటన చెప్పే పాఠంహైదరాబాద్ శివారులోని కీసరలో ఇటీవల వెలుగుచూసిన ఘటన ఈ అంశాన్ని మరోసారి చర్చకు తెచ్చింది. రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసులో నిందితుడికి స్టేషన్ బెయిల్ ఇప్పించేందుకు లంచం డిమాండ్ చేశారన్న ఆరోపణలపై కీసర సీఐ, ఎస్ఐలను ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు వెల్లడించారు.ఆగస్టు 31న 650 బస్తాల రేషన్ బియ్యంతో పట్టుబడిన వ్యక్తిపై పౌరసరఫరాల శాఖ ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఈ కేసు నుంచి బయటపడేందుకు ఎస్ఐ రూ.10 లక్షలు డిమాండ్ చేశారని, అనంతరం సీఐ వద్ద బేరసారాల తర్వాత రూ.8.35 లక్షలకు వ్యవహారం కుదిరిందని ఏసీబీ పేర్కొంది. మొదట రూ.3.50 లక్షలు ఇచ్చినట్లు, మిగిలిన మొత్తంతో పాటు బిర్యానీలు, శీతల పానీయాలు తీసుకురావాలని ఒత్తిడి చేశారన్న ఆరోపణలతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. గణేశ్ నిమజ్జన బందోబస్తులో ఉన్న ఎస్ఐ కారులో రూ.5 లక్షలు తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నట్లు సమాచారం.

సోదాల్లోనూ నగదు, పత్రాలు లభించినట్లు ఏసీబీ వెల్లడించింది. ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు జరిగి వాస్తవాలు వెలుగులోకి రావాలి.

అయితే ఇక్కడ అసలు ప్రశ్న లంచం మొత్తం ఎంత అన్నది కాదు. చట్టాన్ని అమలు చేయాల్సిన వ్యవస్థలోనే చట్టాన్ని డబ్బుతో తూకం వేయాలనే పరిస్థితి ఎలా వచ్చింది? అన్నదే.

ప్రజల స్పందనను తేలిగ్గా తీసుకోరాదు

అధికారులు ఏసీబీకి చిక్కిన అనంతరం కీసర పోలీస్‌స్టేషన్ ఎదుట కొందరు స్థానికులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. భూ వివాదాలు, ప్లాట్ల తగాదాలు, కేసుల సెటిల్‌మెంట్ల పేరుతో ఇబ్బందులు పెట్టారన్న ఆరోపణలు కూడా స్థానికుల నుంచి వినిపించాయి. ప్రజలు పోలీసులను ఆశ్రయించేది న్యాయం కోసం. కానీ ఒక పోలీసు అధికారి చర్యలకు గురైనప్పుడు ప్రజలు ఉపశమనంగా స్పందించే పరిస్థితి వస్తే.. అది శాఖకు ఒక హెచ్చరికగా భావించాలి. ఆ ఆరోపణల్లో వాస్తవం ఎంత? గతంలో ఎలాంటి ఫిర్యాదులు వచ్చాయి? వాటిపై ఏ చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై సమగ్ర పరిశీలన అవసరం.

అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతి వ్యక్తినీ దర్యాప్తు పూర్తికాకముందే దోషిగా చూడటం కూడా న్యాయం కాదు. ఆధారాలు సేకరించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి, తప్పు రుజువైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి.

హెచ్చరికలతోనే అవినీతి ఆగుతుందా?

అవినీతికి దూరంగా ఉండాలని ఉన్నతాధికారులు పదేపదే హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ లంచం ఆరోపణలు వరుసగా వెలుగులోకి రావడం పర్యవేక్షణ వ్యవస్థపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. సస్పెన్షన్, బదిలీ వంటి శాఖాపరమైన చర్యలతోనే వ్యవహారం ముగిసిపోతే.. అక్రమాలకు పాల్పడేవారిలో నిరోధక భయం తగ్గే ప్రమాదం ఉంది. దర్యాప్తు వేగంగా సాగాలి. శాఖాపరమైన విచారణలు కాలపరిమితిలో పూర్తికావాలి. న్యాయస్థానాల్లో కేసులు సత్వర పరిష్కారానికి చేరాలి.తప్పు చేస్తే శిక్ష తప్పదన్న నమ్మకం అధికారుల్లో ఉండాలి. అదే సమయంలో నిర్దోషులు అన్యాయానికి గురికాకుండా దర్యాప్తు నిష్పక్షపాతంగా సాగాలి. పోస్టింగుల వ్యవస్థలో పారదర్శకత అవసరం లాభదాయకమైన స్టేషన్లు, విభాగాల్లో పోస్టింగుల కోసం సిఫార్సులు, పలుకుబడి, ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయన్న ఆరోపణలు అప్పుడప్పుడు వినిపిస్తుంటాయి. ఇవి నిజమైతే అవినీతికి మరో ద్వారం తెరుచుకున్నట్లే. పోస్టింగ్ కోసం అక్రమంగా ఖర్చు చేసిన వ్యక్తి.. ఆ మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే ప్రయత్నం చేసే అవకాశం ఉంది. అందుకే బదిలీలు, పోస్టింగుల ప్రక్రియలో స్పష్టమైన ప్రమాణాలు, పారదర్శకత, డిజిటల్ రికార్డు, బాధ్యత నిర్ధారణ అవసరం.ఈ ఆరోపణలపై ఆధారాలు ఉంటే శాఖాపరంగా పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలి. వ్యవస్థలో లోపాలు ఉంటే వాటిని సరిదిద్దాలి. పట్టుబడిన తర్వాత కాదు.. ముందే అడ్డుకోవాలి అవినీతిని అరికట్టడంలో ఏసీబీ దాడులు ముఖ్యమే. కానీ ఒక అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడిన తర్వాత చర్యలు తీసుకోవడం మాత్రమే పరిష్కారం కాదు. ఆ వ్యవహారం ఇంతకాలం ఎలా కొనసాగింది? పర్యవేక్షణ ఎక్కడ విఫలమైంది? ప్రజల ఫిర్యాదులు ముందే ఎందుకు గుర్తించబడలేదు? ఇవే కీలక ప్రశ్నలు. ఆదాయానికి మించిన ఆస్తులు, అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు వంటి అంశాలపై చట్టబద్ధమైన పర్యవేక్షణ ఉండాలి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు స్పందించే అంతర్గత వ్యవస్థ బలోపేతం కావాలి. ఇ-గవర్నెన్స్, ఆన్‌లైన్ సేవలు, డిజిటల్ చెల్లింపులు, ప్రతి దశకు ఎలక్ట్రానిక్ రికార్డు, సమర్థ ఆడిట్ వ్యవస్థలు అవినీతి అవకాశాలను తగ్గించగలవు. అయితే సాంకేతికత ఒక్కటే పరిష్కారం కాదు. దాన్ని అమలు చేసే వ్యవస్థలో జవాబుదారీతనం కూడా ఉండాలి. ఫిర్యాదుదారులకు రక్షణ అవసరం కీసర ఘటనలో బాధితుడు ధైర్యంగా ఫిర్యాదు చేయడం వల్లే వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు చేసిన వ్యక్తికే వేధింపులు ఎదురైతే.. భవిష్యత్తులో ఎవరూ ముందుకు రారు. అందుకే లంచం, అధికార దుర్వినియోగంపై ఫిర్యాదు చేసే వారికి చట్టబద్ధమైన రక్షణ, గోప్యత, అవసరమైనప్పుడు భద్రత కల్పించే విధానం బలపడాలి. ప్రజలు కూడా ఆధారాలతో, చట్టబద్ధ మార్గాల్లో ఫిర్యాదు చేయాలి. నిర్ధారణ కాని ఆరోపణలను ప్రచారం చేయడం కూడా వ్యక్తుల హక్కులకు, వ్యవస్థ విశ్వసనీయతకు నష్టం కలిగిస్తుంది. చిన్న లంచాన్ని సహించడమే పెద్ద అవినీతికి బీజం 'పని త్వరగా కావాలంటే కొంత ఇవ్వాలి', 'అందరూ ఇస్తున్నారు', 'ఇది లంచం కాదు.. ఖర్చు' అనే భావన సమాజంలో సాధారణమైతే అవినీతి మరింత బలపడుతుంది.ధ్రువపత్రం, భూ రికార్డు, అనుమతి, ప్రభుత్వ సేవ.. ఏదైనా లంచం లేకుండా జరగదనే భావన ప్రజల్లో ఏర్పడకూడదు. కింది స్థాయి అవినీతిని సహిస్తే.. పై స్థాయి భారీ అక్రమాలకు అదే పరోక్ష బలంగా మారుతుంది. ప్రజల విశ్వాసమే అసలు పరీక్ష అవినీతి నిర్మూలన దాడులు, అరెస్టులు, కేసులతో మాత్రమే పూర్తికాదు. ప్రభుత్వ సేవలు లంచం లేకుండా, నిర్ణీత సమయంలో అందేలా వ్యవస్థను మార్చాలి. ప్రజలూ 'మనకెందుకు?' అనే మౌనాన్ని వీడాలి. అక్రమాన్ని చూసి ప్రశ్నించే పౌర సమాజం బలమైన నిరోధక శక్తిగా మారాలి. ఖాకీ చొక్కా ప్రజలకు రక్షణకు ప్రతీక. దానిపై లంచం మరక పడితే అది ఒక అధికారి ప్రతిష్ఠకే కాదు.. మొత్తం పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసానికే మచ్చ. అధికారం ప్రజాసేవ కోసం. వ్యక్తిగత సంపాదన కోసం కాదు. అవినీతికి పాల్పడితే చట్టపరమైన పరిణామాలు తప్పవన్న భయం ఉండాలి. లంచం లేకుండా పని జరుగుతుందన్న నమ్మకం ప్రజల్లో కలగాలి. పారదర్శకత, పర్యవేక్షణ, జవాబుదారీతనం, సత్వర దర్యాప్తు, చట్టబద్ధమైన చర్యలు---ఇవన్నీ కలిసినప్పుడే అవినీతి కోరలకు నిజమైన కళ్లెం పడుతుంది. ప్రజల విశ్వాసాన్ని కాపాడే పాలనకు అదే పునాది.

వనం రామకృష్ణ , మేడ్చల్ జిల్లా ప్రతినిధి,
లోకల్ గైడ్.

## పీజీ, పీహెచ్‌డీ పట్టాల ప్రదానంతో ఎన్ఐటీ వరంగల్ 24వ స్నాతకోత్సవం ముగింపు

**డైరెక్టర్ గోల్డ్ మెడల్స్ అందుకున్న అడెపు అంజలి, జలుమేడి భరణి**

**ఉత్తమ పీహెచ్‌డీ థీసిస్, ఉత్తమ ఎం.టెక్ డిసర్టేషన్ అవార్డుల ప్రదానం**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్20 (లోకల్ గైడ్ న్యూస్) :** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ రెండు రోజులుగా నిర్వహించిన 24వ స్నాతకోత్సవం నేడు పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు పట్టాల ప్రదానంతో ముగిసిందని తెలిపారు. స్నాతకోత్సవం రెండో రోజు పీజీ, డాక్టరల్ విద్యార్థులకు అంకితం కాగా, వివిధ పీజీ, పీహెచ్‌డీ కార్యక్రమాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీలు, అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం చేశారు. డిగ్రీలను ఎన్ఐటీ వరంగల్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్ డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి, ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుది ప్రదానం చేశారు. డిగ్రీలు, అవార్డులు అందుకున్న విద్యార్థులను చైర్‌పర్సన్, డైరెక్టర్ అభినందించి, వారి భవిష్యత్ ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు పట్టాల ప్రదానం స్నాతకోత్సవం రెండో రోజు 945 మంది పీజీ, 100 మంది పీహెచ్‌డీ గ్రాడ్యుయాండ్స్‌కు డిగ్రీలను ప్రదానం చేశారు. ఇంజినీరింగ్, సైన్సెస్, మేనేజ్‌మెంట్ తదితర విభాగాలకు చెందిన వివిధ పీజీ కార్యక్రమాల విద్యార్థులతో పాటు వివిధ విభాగాల్లో డాక్టరల్ పరిశోధన పూర్తి చేసిన స్కాలర్లకు డిగ్రీలు అందజేశారు.అడెపు అంజలి, జలుమేడి భరణికి డైరెక్టర్ గోల్డ్ మెడల్స్ పీజీ విద్యార్థుల్లో అత్యుత్తమ విద్యా ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు ప్రతిష్టాత్మక డైరెక్టర్ గోల్డ్ మెడల్స్ ప్రదానం చేశారు. అడెపు అంజలికి ఇంజినీరింగ్ విభాగాల్లో ఓవరాల్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ టాపర్గా డైరెక్టర్ గోల్డ్ మెడల్ లభించింది. జలుమేడి భరణికి సైన్సెస్ అండ్ మేనేజ్‌మెంట్‌లో ఓవరాల్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ టాపర్గా డైరెక్టర్ గోల్డ్ మెడల్ ప్రదానం చేశారు. ఇద్దరు మెడల్ గ్రహీతలను చైర్‌పర్సన్, డైరెక్టర్ వారి అత్యుత్తమ విద్యా ప్రతిభకు అభినందించారు. ఉత్తమ థీసిస్ అవార్డుల ప్రదానం ఉత్తమ పీహెచ్‌డీ థీసిస్ అవార్డును కెమిస్ట్రీ విభాగానికి చెందిన డా. అపూర్వ బోరాకు ప్రదానం చేశారు. ఆయన థీసిస్ శీర్షిక: ఉత్తమ ఎం.టెక్ డిసర్టేషన్ అవార్డును అట్కారే సార్థక్ వినోద్కు ప్రదానం చేశారు. ఆయన డిసర్టేషన్ శీర్షిక: "ఇవజవశ్రీశీజూఎవత్ శీట ఖ ఎఎతీఱఎ ఇఖ్ఘు ఐతీఱజవఅ ూాతీవఎఅబ్ఱశీఅ వీశీఎవశ్రీ టశీతీ దీశీశ్రీ ూశీశీంవఅవం ఇవ్వవ్ఱశీఅ." ఉత్తమ థీసిస్, డిసర్టేషన్ అవార్డు గ్రహీతలను వారి విశిష్ట పరిశోధనా కృషి, విద్యా ప్రతిభకు అభినందించారు. 24వ స్నాతకోత్సవం ఘనంగా ముగింపు రెండు రోజుల పాటు జరిగిన 24వ స్నాతకోత్సవంలో అండర్‌గ్రాడ్యుయేట్, పీజీ, పీహెచ్‌డీ కార్యక్రమాల్లో కలిపి మొత్తం1,997 మంది గ్రాడ్యుయేట్లకు డిగ్రీలు ప్రదానం చేశారు. విద్యార్థుల విద్యా విజయాలను, అత్యుత్తమ ప్రతిభను పతకాలు, అవార్డులతో గుర్తిస్తూ నిర్వహించిన స్నాతకోత్సవం నేడు పీజీ, పీహెచ్‌డీ డిగ్రీల ప్రదానంతో ముగిసింది. డిగ్రీలు, పతకాలు, అవార్డుల ప్రదానం అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగియగా, అకడమిక్ ప్రొసెషన్ నిష్క్రమించడంతో 24వ స్నాతకోత్సవం అధికారికంగా ముగిసిందని తెలియజేశారు.

## 75 సార్లు రక్తదానం చేసిన డాక్టర్ మణిమణి ఆనంద్ కుమార్‌కు బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు

**20 ఏళ్లుగా రక్తదాన సేవలు.. సమాజ సేవకు గుర్తింపుగా ఘన సన్మానం**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ టౌన్‌లోని పీఎస్ ఫంక్షన్ హాల్‌లో భారత్ రక్తదాన్ సేవా సమితి అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాతలు, సమాజ సేవకులకు బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు--2026 ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అత్యధికంగా రక్తదానం చేసిన రక్తదాతలు, సామాజిక సేవకులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మణిమణి ఆనంద్ కుమార్ గత 20 సంవత్సరాలుగా స్వచ్ఛందంగా రక్తదానం చేస్తూ వస్తున్నారు. ఇప్పటివరకు 75 సార్లు రక్తదానం చేసి, ఆపదలో ఉన్న పలువురికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడేందుకు తనవంతు సహకారం అందించినందుకు ఆయనకు బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు--2026తో పాటు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మణిమణి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. అవసరమైన సమయంలో సాటి మనిషికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు.కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన గౌతమ్ సరోనేట్ ఎన్జీవో ప్రతినిధులు, వరల్డ్ రికార్డు బ్లడ్ డోనర్ డాక్టర్ సంపత్ కుమార్తో పాటు పలువురు ప్రముఖ రక్తదాతలు, సామాజిక సేవకులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది రక్తదానం చేశారు. రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రక్తదాతలను భారత్ రక్తదాన్ సేవా సమితి సభ్యులు నవీన్, బాబు, హేమంత్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

## వరంగల్ జిల్లా సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడిగా దండెం సంపత్ నియమాకం




**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్20(లోకల్ గైడ్ న్యూస్) :** వరంగల్: తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి, తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ గౌరవ అధ్యక్షులు వి. శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడిగా దండెం సంపత్ను నియమించారు. తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ దండెం సంపత్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. మాజీ సర్పంచుల సంఘం కార్యదర్శి మెడెం సాగర్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ( ఎస్ ఎఫ్ సి) నిధులను ప్రతి నెల విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్య పనిచేస్తున్న సర్పంచులకు ప్రస్తుతం అందుతున్న గౌరవ వేతనాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ఖర్చులు, సర్పంచుల బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని గౌరవ వేతనాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పెంచాలని అన్నారు.వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన నల్లబెల్లి మండలం నార్కపేట గ్రామపంచాయతీ సర్పంచ్ దండెం సంపత్ మాట్లాడుతూ, జిల్లాలోని సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సర్పంచుల హక్కులను కాపాడేందుకు తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ తరపున ముందుండి పనిచేస్తానని, గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ గౌరవ అధ్యక్షులు వి. శ్రీనివాస్ గౌడ్ మార్గదర్శకత్వంలో, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ నాయకత్వంలో సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేస్తానని దండెం సంపత్ సర్పంచ్ నార్కపేట వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జేఏసీ నాయకులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

# ఆకుపచ్చ తపస్సుకు దక్కిన అరుదైన గౌరవం

### దైద వెంకన్నకు బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 20మహబూబాబాద్:** మొక్కలే ఊపిరిగా, సేవే జీవితంగా బతుకుతున్న ఓ నిస్వార్థ ప్రకృతి ప్రేమికుడి 32 ఏళ్ల తపస్సుకు తగిన గుర్తింపు దక్కింది. మహబూబాబాద్ పట్టణానికి చెందిన హరితయోధుడు దైద వెంకన్న తన సేవలకు గాను ప్రతిష్టాత్మక బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు ను అందుకున్నారు. ఆదివారం యాదాద్రి జిల్లా, ఆత్మకూర్ లోని పి.ఎస్ ఫంక్షన్ హాల్ లో భారత్ రక్తదాన్ మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ సేవా సంస్థల ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డును వెంకన్నకు అందజేశారు.ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా సేవా రంగంలో ఉన్నాను.ఇప్పటివరకు 18 లక్షల మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేశాను.నేడు అవి లక్షల సంఖ్యలో వృక్షాలుగా ఎదిగి ప్రాణవాయువును పంచుతున్నాయి.ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది" అని భావోద్వేగంగా తెలిపారు.నిస్వార్థ సేవకుడికి అవార్డు దక్కడంతో జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపారు.

# మల్టీపర్పస్ స్టాల్ లో అదనపు చార్జీల వసూలు ప్రయాణికుల దగ్గర దోపిడి

### టర్ వాటర్ బాటిల్ పైన అదనపు 6 రూపాయలు




**వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్ :** దక్షిణ మధ్య రైల్వే వికారాబాద్ రైల్వే జంక్షన్ లో మల్టీ పర్పస్ స్టాల్ వికారాబాద్ బేగంపేట్ సికింద్రాబాద్ మల్టీ పర్పస్ స్టాల్లో ఒక లీటర్ వాటర్ బాటిల్ పై ఎమ్మార్పీ రేట్స్ 14 రూపాయలు ఉండగా అదనపు చార్జీ ఆరు రూపాయలు తో అమ్మడం దాన్ని ప్రశ్నించినందుకు ప్రయాణికులపై స్టాల్ సిబ్బంది దాడికి పాల్పడుతున్నారు. అదనపు చార్జీలు వసూలు చేస్తే రైల్వే శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని ప్రజలకు నమ్మకం ఉంది అయినా స్టాల్లో ఇష్టానుసారంగా ప్రయాణికుల దగ్గర ఫ్రిడ్జికూలింగ్ చార్జీలతో వసూలు చేయడం జరుగుతుంది రైలులో నిర్దిష్ట ధర ఎంఆర్పి కంటే ఎక్కువ చేయడంపై ప్రయాణికులు ఫిర్యాదు చేసినప్పుడు జరిగిన కొన్ని ప్రధాన దాడులు ఘటనలు జరుగుతున్నాయి. వాటిపై రైల్వే శాఖ చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు జరిమానాలు ఎమ్మార్పీ కంటే ఎక్కువగా విక్రయిస్తే రైల్వే శాఖ సంబంధిత క్యాటరింగ్ సంస్థలపై లేదా వండర్లపై చర్యలు తీసుకుంటారా వేచి చూడలి. అదనంగా వసూలు చేసిన వెండర్లపై రైల్వే అధికారులు సదరు కాంటాక్టపై చర్యలు తీసుకుంటారాని ప్రజల్లో నమ్మకం ఉంది బేగంపేట్ వికారాబాద్ దక్షిణ మధ్య రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించారు వారిని వివరణ కోరగా : మల్టీపర్పస్ స్థాలపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రిటైర్డ్ ఉద్యోగి వీర్లపల్లి శ్రీరాములు ను పరామర్శించిన వీఆర్ఎస్ నాయకులు.



రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): రాజేంద్రనగర్ కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి డాక్టర్ వీర్లపల్లి శ్రీరాములు ను బి ఆర్ ఎస్ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. గత కొన్ని రోజులుగా రిటైర్డ్ ఉద్యోగి డాక్టర్ వీర్లపల్లి శ్రీరాములు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య , రాపోలు సత్తయ్య, సరికొండ దుర్గేష్, కావలి గూడెం గిరిబాబు, రవి యాదవ్,దేవదాస్, సందీప్ రెడ్డి, విజయ్ శ్రీనివాస్ శ్రావణ్ కుమార్ తదితర నాయకులు అయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. ఆ భగవంతుడి ఆశీర్వాదంతో తన ఆరోగ్యం కుదుటపడాలని కోరారు.

# ఉస్మాన్ సేవలు అభినందించిన మాజీ ఎమ్మెల్యే



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి పట్టణంలోని 28వ వార్డులో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్,కనకరాజు ఆధ్వర్యంలో గణపతి మండపం ఆవరణలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి ఉస్మాన్ హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ అన్నదాన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి ఉస్మాన్ ను ఆప్యాయంగా పలకరించి,ఆయన సేవలను అభినందించారు.తన సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రోత్సహించడం మరింత సేవ చేసేందుకు స్ఫూర్తినిస్తుందని ఆయన తెలిపారు.ద

# పోలీస్ నియామకాల్లో ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు కటాఫ్ మార్కులు తగ్గించాలని అసెంబ్లీలో లేవనెత్తిన నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి కి , రెడ్డి జాగృతి నల్లగొండ జిల్లా పక్షాన కృతజ్ఞతలు.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** తెలంగాణ పోలీస్ నియామక ప్రిలిమినరీ పరీక్షల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వర్తింపచేయాలని, కట్ ఆఫ్ మార్కులు 50గా నిర్ణయించాలని రాష్ట్ర శాసనసభలో ప్రస్తావించినందుకుగాను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కి రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులు ఏమి రెడ్డి నర్సిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . రెడ్డి జాగృతి జిల్లా పక్షాన నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్లో శాసనసభ్యులు కూశీదూరు జై వీర్ రెడ్డి కి ఆదివారం పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులు ఏమిరెడ్డి నర్సిరెడ్డి రెడ్డి మాట్లాడుతూ ఈ డబుల్ ఎస్ వర్గాలకు 50 శాతం కట్ ఆఫ్ మార్కులు అమలు చేయని పరిస్థితిలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జాగృతి మహిళా అధ్యక్షురాలు జినుగు జ్యోతి రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు రేగట్టే శ్రీనివాస్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు మా రెడ్డి వెంకట్ రెడ్డి, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల విజయ రెడ్డి ,నల్గొండ టౌన్ మహిళా అధ్యక్షురాలు గాదే పుష్పారెడ్డి. కోశాధికారి మైనంపాటి అరుణ రెడ్డి. ఏన్ రెడ్డి ,జ్యోతి రెడ్డి. కృష్ణారెడ్డి రెడ్డి జాగృతి టౌన్ అధ్యక్షులు మెండు వెంకటరెడ్డి సోమిడి కరుణాకర్ రెడ్డి స్టూడెంట్స్ శ్రీకాంత్ రెడ్డి నితిన్ రెడ్డి అక్షిత్ రెడ్డి వినయ్ రెడ్డి, సాయి రెడ్డి అధ్యాయ్త్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** కోల్ మైన్స్ బొగ్గు పెన్షన్ దారులకు చెందిన కోట్లాది రూపాయల అవినీతి కుంభ కోణానికి పాల్పడిన సిఎంపిఎఫ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కలకత్తాలోని దన్బాద్ లో బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ సెంట్రల్ పబ్లిక్ సర్వీస్ కమీషనర్ దన్బాద్ ప్రధాన కార్యాలయంలో 3.64 కోట్ల విలువైన పెన్షన్ కుంభకోణం వెలుగులోకి వచ్చిందని,అందులో సిఎంపిఎఫ్ఓకు చెందిన 4గురు అధికారులు కోట్లాది రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారని,ఈ అధికారులు ఇతరులతో కుమ్మక్కై పదవి విరమణ చేసిన,మరణించిన బొగ్గు కార్మిక పెన్షన్ లను దుర్వినియోగం చేయడానికి నకిలీ పత్రాలను ఉపయోగించి బ్యాంకు ఖాతాలు తెరిచారని,ఆ తరువాత వారి నెల వారి పెన్షన్ లు,మొత్తం బకాయిలను ఈ ఖాతాలో జమ చేసుకొని కాజేశారని ఆరోపించారు.ఈ కుంభకోణంలో142మంది బొగ్గు కార్మికులు ఉండగా వారిలో 127మంది కార్మికులు మరణించినవారు ఉన్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా15మంది పదవి విరమణ చేసిన కార్మికుల పేర్లతో మోసపూరిత పెన్షన్ ధరకాస్తులు సమర్పించి కోల్ మైన్స్ బొగ్గు పెన్షన్ దారులకు చెందాల్సిన వేల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడారని,ఈ అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికారులను వెంటనే ఉద్యోగాల నుండి బర్తరఫ్ చేసి కేసులు పెట్టి కఠినంగా శిక్షించి,వారి ఆస్తులను జప్తి చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గత 28సంవత్సరాల నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ కరువు భత్యంతో కూడిన 50శాతం పెంచాలని,కనీస పెన్షన్ 15వేలుగా నిర్ణయించి,హెల్త్ కార్డుపై భార్య భర్తలకు 8 లక్షలకు బదులు 25లక్షల వరకు వైద్య సౌకర్యాలు కల్పించాలని,పెరిగిన గ్రాడ్యూటీ సీలింగ్ 2017నుండి 20లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం,తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న,ఉపాధ్యక్షులు గంగయ్య,సదాశివచారి,కోశాధికారి బింగి రాజేశం,నాయకులు దేవులపల్లి రామస్వామి,జి లక్ష్మీనారాయణ,శేషంక రావు,అడిగొప్పుల శంకర్,హనుమంత రావు,పి శ్రీహరి,ఇరుకుళ్ల జనార్ధన్,రేకుల పర్వతాలు,ఎండి ముస్తాక్ అలీ,డి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భీమనపల్లి చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** దేవరకొండ మండలం, కొమ్ము తండా లోని భీమనపల్లి చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.ఆదివారం అయన జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ తో కలిసి కొమ్ము తండా భీమనపల్లి చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకూడదని, లైటింగ్ ,గజ ఈతగాళ్లు, క్రేన్లు అన్ని ఏర్పాట్లు చేయాలని ,ఎప్పటికప్పుడు శానిటేషన్ సిబ్బంది పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, తాగునీరు ,ప్రథమ చికిత్స వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.నిమజ్జనం చేసే వినాయకులకు సంబంధించి ఒక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని, కొమ్ముతాండ చెరువుకు వచ్చే విగ్రహాల ను రిజిస్టర్లో నమోదు చేయాలని, విగ్రహాలు నిమజ్జనం చేసిన వెంటనే పారిశుధ్య కార్మికుల ద్వారా చెత్తను బయటికి తీసివేయాలని ,చెత్త కోసం ప్రత్యేకంగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని ,ఎలాంటి ప్రమాదం సంభవించకుండా గజఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలని, అలాగే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా తాగునీరు, విద్యుత్ శాఖ ద్వారా నిరంతరం విద్యుత్తు అందించాలని, ఏర్పాట్ల సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకూడదన్నారు.దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, డి.ఎస్.పి ,ఇతర శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# గ్రామస్థాయిలో వినాయక విగ్రహాల నిమజ్జనం చేసే చోట చీకటి పడక ముందే నిమజ్జనం చేయాలి

### జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. :** గ్రామస్థాయిలో వినాయక విగ్రహాల నిమజ్జనం చేసే చోట చీకటి పడకముందే నిమజ్జనం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నిర్వాహకులతో కోరారు.ఆదివారం అయన దేవరకొండ డివిజన్లోని నెరేడుగొమ్ము మండలం, పెద్ద మునిగాళ్ళలో వినాయక విగ్రహాల నిమజ్జనం చేసే ప్రదేశాన్ని జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ తో కలిసి సందర్శించి నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. పెద్ద మునిగాళ్లకు మారుమూల ప్రాంతాల నుండి వినాయక నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉన్నందున గ్రామాల నుంచి వచ్చే విగ్రహాలు ఎక్కువసేపు ఊరేగింపులో చీకటి పడే వరకు ఉండకుండా ముందుగానే నిమజ్జనం చేసుకోవాలని, తద్వారా ప్రమాదాలు సంభవించకుండా ఉంటాయని, ఈ విషయం వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అవగాహన కల్పించాలని రెవెన్యూ ,పోలీస్ అధికారులకు సూచించారు. నిమజ్జనం చేసే చోట లైటింగ్ తో పాటు ,బారికేడ్లు ,క్రేన్లు, తాగునీరు,గజ ఈతగాళ్ళు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.దేవరకొండ సబ్ కలెక్టర్

కరోలిన్ చింగ్ థియాన్ మావి,డి ఎస్ పి, వైద్య ఆరోగ్య,ఆర్ డబ్ల్యు ఎస్, రెవెన్యూ,పోలీస్ ,ఇతర శాఖల అధికారులు,తదితరులు ఉన్నారు.

# గణపతి అన్నప్రసాద కార్యక్రమానికి ఏసీపీ బాల గంగిరెడ్డికి ఆహ్వానం

### ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన జలిగాం రాకేష్, రాజారెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న గణపతి అన్నప్రసాద కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డిని బీఆర్ఎస్ నాయకులు జలిగాం రాకేష్, రాజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, అన్నప్రసాద కార్యక్రమ ఏర్పాట్ల గురించి ఏసీపీకి వివరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున కార్యక్రమాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# సత్య యాదవ్ కు బిజెపి నాయకుల ఘన సన్మానం



**నారాయణపేట సెప్టెంబర్ 20:** బిజెపి జిల్లా అధ్యక్షుడు కే.సత్య యాదవ్ జన్మదినం సందర్భంగా సత్య యాదవ్,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత దంపతులను బిజెపి నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రజా సేవా చేసేందుకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,కౌన్సిలర్ అప్పిరెడ్డి పల్లి రాము,జిల్లా నాయకులు మిర్చి వెంకటయ్య,పి.శ్రీనివాస్ రెడ్డి,నక్క సత్యనారాయణ, ప్రభంజన్ ,మాజీ కౌన్సిలర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:17.సత్య యాదవ్ ను గజమాలతో సన్మానించిన బిజెపి నాయకులు

# చిన్న మాధారం సర్పంచ్ ఎన్నికల్లో ఓట్ల గోల్ మాల్ - 10 పోస్టల్ ఓట్లు మాయం, 8 ఎక్స్ట్రా ఓట్లు ఎలా వచ్చాయి .

### కనగల్ మండలం చిన్న మాధారం సర్పంచ్ ఎన్నికల్లో జరిగిన తీవ్రమైన అవకతవకలు.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** చిన్న మాదారం సర్పంచ్ ఎన్నికల్లో ఓటు గోల్మాల్ అయ్యాయని, 10 పోస్టల్ ఓట్లు మాయం కాగా, 8 ఎక్స్ట్రా ఓట్లు ఎలా వచ్చాయని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "పోలింగ్ రోజు 1401 ఓట్లు పోల్ అయితే, నిన్న కోర్టు ఆదేశంతో జరిగిన రీకౌంటింగ్ లో 1409 ఓట్లు అని చూపించారు. అంటే 8ఓట్లు ఎక్స్ట్రాగా చూపించారు అన్నారు .అదేవిధంగా పోలింగ్ రోజు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 16 ఉంటే, నిన్న రీకౌంటింగ్ లో 6 ఓట్లు మాత్రమే ఉన్నట్టు చూపించారు అన్నారు. అంటే 10 పోస్టల్ ఓట్లు లేవు, ఎలా మాయమయ్యాయి.? ఈ లెక్కల తేడాకు ఎన్నికల అధికారులు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈ లెక్కల తేడానే ఓట్ చోరీకి నిదర్శనం అన్నారు.దేశంలో ఓట్ చోరీ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడినప్పుడు, మరి నల్గొండలో, మా చిన్న మాధారంలో ఓట్ చోరీ జరగలేదా? అని నేను ప్రశ్నిస్తున్నాను అన్నారు. మాకు వచ్చిన సమాచారం ప్రకారం ఈ ఎన్నికల్లో తీవ్రమైన అవకతవకలు జరిగాయి అన్నారు.ఈ ప్రెస్ మీట్ ద్వారా నేను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూటిగా ప్రశ్నిస్తున్నాను – మీరు ఈ ఎన్నికల అవకతవకలకు పాల్పడలేదని, మీకు ఎలాంటి సంబంధం లేదని మీరు ఎక్కడ ప్రమాణం చేస్తారు? ఏ గుడిలో, ఏ దేవుడి దగ్గరైనా చెప్పండి, ఇద్దరం బరాబర్ వచ్చి ప్రమాణం చేద్దాం, నేను సిద్ధంగా ఉన్నాను.మా బిజెపి బలపరిచిన అభ్యర్థికి అన్యాయం జరగకుండా, న్యాయం జరిగేంతవరకు భారతీయ జనతా పార్టీ ఎంతవరకైనా పోరాడుతుంది అన్నారు . ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు పిండి పాపిరెడ్డి,పాలకూరి రవి గౌడ్, పరసనబోయిన భిక్షం,పులకరం భిక్షం, కాలం విజయేందర్ రెడ్డి,కొత్త లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలపై ఘననాథున్ని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి.

### 5,వ.వార్డు సభ్యురాలు మంటి. జ్యోతి కుమార్.

### తుర్కఎనికే పల్లి గ్రామంలో గణపయ్యకు కుటుంబ సమేతంగా ఘనంగా ప్రత్యేక పూజలు.

### భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ.



**లోకల్ గైడ్, పరిగి.(పూడూర్ ) :** ఘననాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని 5 వ.వార్డు సభ్యురాలు మంటి.జ్యోతికుమార్ ఆకాంక్షించారు.ఆదివారం పూడూర్ మండల పరిధిలోని తుర్కఎనికే పల్లి గ్రామంలో మంటి. జ్యోతికుమార్ దంపతులు కుటుంబ సమేతంగా విగ్నేశ్వరునికి ఘనంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి,భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా మంటి.జ్యోతి కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చేపట్టే శుభ కార్యక్రమాల్లో తొలి పూజలు అందుకొనే అధిదేవుడు ఘననాథుడేనని అన్నారు. తుర్కఎనికే పల్లి గ్రామ ప్రజలందరి పట్ల విగ్నేశ్వరున్ని ఆశీస్సులు,కరుణ కటాక్షాలు వర్షించాలన్నారు.పాడిపంటలు బాగా పండి ఆనందంగా ఉండాలని వేడుకొన్నారు.ఈ కార్యక్రమంలో మంటి. జ్యోతి,మంటి.కుమార్, మంటి.శమంత,ప్రేమిల,విజేందర్,పోచమ్మ,రాములమ్మ,ఇందిరమ్మ, మంటి. గోపాల్, మంటి.ఎల్లయ్య,మంటి.యాదయ్య, మంటి.మైసయ్య,మంటి.సంటయ్య, మంటి.నరేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలంతా క్షేమంగా ఉండేలా గణపయ్య ఆశీర్వదించు

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి.







**రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ):** ప్రజలంతా క్షేమంగా ఉండేలా గణపయ్య ఆశీర్వదించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి వేడుకున్నారు. ఏడాదికోసారి వచ్చే వినాయక పండుగను ప్రజలందరూ సుఖ సంతో షాలతో జరుపుకోవాలని ఆయన కోరారు. పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపడతాయని ఆయన కొనియాడారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన విఘ్నేశ్వరుని పూజలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ఉత్సవ కమిటీల నిర్వాహకులు తోకల శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయా మండపాల ఉత్సవ కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com
సోమవారం - 21 - సెప్టెంబర్ - 2026

# తికమకపెట్టే ప్రశ్నలకు ఏఐ స్కోర్ ఎంతంటే..

## 'హ్యూమనిటీస్ లాస్ట్ ఎగ్జామ్'ను అధిగమించగలదా?




కృత్రిమ మేధ (ఏఐ) అసాధ్యాలను సుసాధ్యం చేస్తోంది. ఒకప్పుడు క్లిష్టంగా భావించిన మ్యాసివ్ మల్టీ టాస్కింగ్ ల్యాంగ్వేజ్ అండర్‌స్టాండింగ్ (ఎంఎంఎల్‌యూ) వంటి పరీక్షల్లో 90 శాతానికి పైగా స్కోరు సాధించి మనుషుల మేధస్సును సవాలు చేస్తోంది. అయితే, ఏఐ సామర్థ్యాన్ని కొలిచే పాత కొలమానాలు సరిపోవని భావించిన శాస్త్రవేత్తలు దానికి అత్యంత కఠినమైన పరీక్షలు సిద్ధం చేశారు. అదే 'హ్యూమనిటీస్ లాస్ట్ ఎగ్జామ్(హెచ్‌ఎల్‌ఈ). ఎంఎంఎల్‌యూ అనేది ఏఐ మోడల్స్ తెలివితేటలను, విజ్ఞానాన్ని, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని కొలవడానికి ఉపయోగించే ఒక అత్యంత ప్రజాదరణ పొందిన బెంచ్‌మార్క్ పరీక్ష. ప్రస్తుతం టెక్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారిన హెచ్‌ఎల్‌ఈ పరీక్ష వివరాలు, ఏఐ మోడల్స్ పనితీరుపై కథనం.

### ఏమిటీ హెచ్‌ఎల్‌ఈ?
### ఎందుకంత కఠినం?

ప్రపంచవ్యాప్తంగా 50 దేశాలకు చెందిన 500 సంస్థల నుంచి దాదాపు 1,000 మంది నిపుణులు సిద్ధం చేసిన 2,500 ప్రశ్నల సమాహారమే ఈ హెచ్‌ఎల్‌ఈ. సెంటర్ ఫర్ ఏఐ సేఫ్టీ, స్కేల్ ఏఐ పరిశోధకులు దీన్ని రూపొందించారు. ఏఐ మోడల్స్‌లోని లోపాలను ఎత్తిచూపడం, వాటి అసలు సామర్థ్యాన్ని పరీక్షించడం దీని లక్ష్యం. 100కు పైగా విభాగాల్లోని నిపుణులు పంపిన ప్రతి ప్రశ్న ప్రస్తుత ఏఐ మోడల్స్‌ను ఓడించడమే కాకుండా ఇద్దరు నిపుణుల సమీక్షను దాటాల్సి ఉంటుంది. ఈ ప్రశ్నలు ఎంత కఠినంగా ఉన్నాయంటే ఆయా రంగాల్లోని నిపుణుల మధ్యే 15.4% నుంచి 18% వరకు భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అంటే, ఏ ఒక్క మనిషి కూడా అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పడం అసాధ్యం.



### గెలుపు ఎవరిది?

ఈ పరీక్ష ప్రారంభమైనప్పుడు (జనవరిలో 'నేచర్' పత్రికలో ప్రచురితమైన సమయానికి) అత్యుత్తమ ఏఐ మోడల్స్ కూడా 10 శాతం కంటే తక్కువ స్కోరుకే పరిమితమయ్యాయి. కానీ, గత కొద్ది నెలల్లోనే ఈ పరిస్థితి వేగంగా మారుతోంది.

### ఆందోళన కలిగిస్తున్న అంశాలు

ఈ పరీక్షలో బయటపడిన ప్రధాన లోపం 'కాలిబ్రేషన్ ఎర్రర్'. సమాధానం తప్పు అని తెలిసినా ఏఐ మోడల్స్ అది 100% సరైనదని మొండిగా వాదిస్తున్నాయి. ఇది భవిష్యత్తులో వైద్య రంగం లేదా ఆర్థిక రంగంలో ఏఐని వాడేటప్పుడు తీవ్రమైన ప్రమాదాలకు దారితీయవచ్చు. 'ఒక తప్పు సమాధానాన్ని తప్పు అని ఏఐ గుర్తించలేకపోవడం అనేది సాంకేతిక లోపం కాదు, ప్రస్తుత ఏఐ డిజైన్ లోనే ఉన్న ఒక నిర్మాణాత్మక సమస్య' అని నిపుణులు చెబుతున్నారు.

### కొలమానమే కరిగిపోతోందా?

ఏఐ సామర్థ్యం ఎంత వేగంగా పెరుగుతుందంటే దాన్ని కొలిచే 'యార్డ్‌స్టిక్' కూడా సరిపోవడం లేదు. అందుకే పరిశోధకులు 'హెచ్‌ఎల్‌ఈ రోలింగ్' పేరుతో నిరంతరం అప్‌డేట్ అయ్యే డైనమిక్ టెస్టింగ్ విధానాన్ని ప్రకటించారు. ఇందులో అత్యుత్తమ స్కోరు సాధించినంత మాత్రాన దానికి జనరల్ ఇంటెలిజెన్స్ వచ్చినట్లు కాదని, కేవలం అకడమిక్ ప్రశ్నల్లో నిపుణత సాధించినట్లేనని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఏది ఏమైనా మనిషి సృష్టించిన పరీక్షను మనిషి కంటే వేగంగా ఏఐ ఛేదిస్తుండటం విశేషం.

# హీట్‌కు హాట్ సొల్యూషన్ ఇదిగో కూల్ గ్యాడ్జెట్లు!



వేసవి వచ్చిందంటే బయట అడుగు పెడితే చాలు, సూర్యుడు తన వేడి గాలిని ముఖంపై కొడుతూ 'ఇంట్లోనే ఉండు' అని హెచ్చరిస్తూనే ఉంటాడు. కాని, టెక్నాలజీ తెచ్చిన ఈ చిన్న గ్యాడ్జెట్లు, సూర్యుడు తన వేడి ఎంత పెరిగినా 'ఉఫ్' నుంచి 'ఆహా!'గా మార్చేస్తాయి.

### ఫోనుకి బుజ్జి ఏసీ!

సమ్మర్‌లో గేమ్స్ ఆడుతున్నప్పుడు లేదా వీడియోలు చూస్తున్నప్పుడు మీ ఫోన్ వేడి పెనంలా మారిపోతుందా? అయితే మీ ఫోన్ చల్లబరచడానికి వచ్చేసింది ఈ మొబైల్ కూలింగ్ ప్యాడ్! ఇది మామూలు ఫ్యాన్ కాదు, ఇందులో ఉన్న అడ్వాన్స్ సెమీ కండక్టర్ టెక్నాలజీ మీ ఫోన్ టెంపరేచర్‌ను కేవలం సెకన్లలోనే తగ్గించేస్తుంది. అంటే బయట ఎండలు మండిపోతున్నా, మీ ఫోన్ మాత్రం వింటర్ వాతావరణంలో ఉన్నట్టే చిల్ అవుతుంది! దీనికి ఉన్న ఎల్‌ఈడీ డిస్‌ప్లే ఫోన్ ఎంత చల్లగా ఉందో ఎప్పటికప్పుడు చూపిస్తుంది. పైగా ఇందులోని మ్యాగ్నెట్ ఫీచర్ వల్ల ఫోన్ వెనుక సులభంగా అతుక్కుపోతుంది, మీరు గంటల తరబడి గేమింగ్ చేసినా లేదా లైవ్ స్ట్రీమింగ్ చేసినా ఫోన్ హ్యాంగ్ అవ్వదు, బ్యాటరీ కూడా వేడెక్కదు. ఆండ్రాయిడ్ లేదా ఐఫోన్.. ఏదైనా సరే, సెట్ అయిపోతుంది. ధర రూ. 700 మాత్రమే!

### మ్యాజిక్ గ్లాసెస్!

ఫోన్ చూసి చూసి మీ కళ్లు 'ఫ్రై' అయిపోతున్నాయా? బయటకి వెళ్దామంటే సూర్యుడు సెగలతో సినిమా చూపిస్తున్నాడా? ఇలా ఒకేసారి కళ్లకు రక్షణ, మైండ్‌కి రిలాక్సేషన్ ఇచ్చేందుకు వచ్చేసింది ఈ స్మార్ట్ బ్లూటూత్ గ్లాసెస్! ఇందులో ఇన్--బిల్ట్ స్పీకర్లు కూడా ఉన్నాయి. అంటే మీరు కళ్లజోడు పెట్టుకుంటే చాలు, పక్కన ఎవరికీ వినిపించకుండా మీ చెవుల్లో మ్యూజిక్ వినిపిస్తుంది. ఫోన్ తీయకుండానే కాల్స్ కూడా మాట్లాడేయొచ్చు. సాంగ్స్ మార్చుకోవచ్చు. ఇక ఇందులో ఉన్న ఫోటోక్రోమిక్ లెన్సులు ఇంట్లో ఉన్నప్పుడు బ్లూ లైట్ నుంచి, అదే అడుగు బయట పెట్టగానే సెకన్లలో కూలింగ్ గ్లాసెస్‌లా మారి కళ్లకు రక్షణ ఇస్తాయి. పైగా వర్షం పడినా, చెమట పట్టినా ఏమీ కాకుండా దీనికి వాటర్ రెసిస్టెన్స్ కూడా ఉంది. ధర రూ. 1,200 మాత్రమే!

### మంచు కురిపించే గొడుగు!

బయట ఎండలు మండిపోతుంటే.. గొడుగు పట్టుకున్నా సెగలు తగులుతూ చిరాగ్గా ఉందా? అయితే మీ పర్సనల్ ఏసీలాంటి ఈ బీఎన్‌ఎఫ్ సన్ అంబ్రెల్లాని చూస్తే మీరు ఫిదా అయిపోతారు! దీని లోపల ఒక బుజ్జి ఫ్యాన్ ఉండటమే కాకుండా, ఇది చల్లని నీటిని మంచులా చల్లుతుంది. అంటే ఎండలో వెళ్తున్నా, మీ గొడుగు కింద ఒక చిన్న మంచువాన కురుస్తుంది. కేవలం నాలుగు ఏఏ బ్యాటరీలు ఉంటే చాలు.. గాలికి తిరగబడని విండ్‌ప్రూఫ్ డిజైన్‌తో, అటు గాలిని.. ఇటు మంచు జల్లులను మీకు అందిస్తుంది. ఫ్రెండ్స్‌కి గిఫ్ట్ ఇవ్వడానికి కూడా ఇది ఒక అదిరిపోయే ఆప్షన్. ధర రూ. 5,900.

# సెమీకాన్ మార్కెట్ 300 బిలియన్ డాలర్లు

## 2035 నాటికి మార్కెట్ అంచనా
## ఏఐ, డేటా సెంటర్స్ వృద్ధి దన్ను
## డెలాయిట్ నివేదిక



న్యూఢిల్లీ: దేశీ సెమీకండక్టర్ల మార్కెట్ 2030 నాటికి మూడు రెట్లు పెరిగి 120 బిలియన్ డాలర్లకు చేరనుంది. అలాగే 2035 నాటికి 300 బిలియన్ డాలర్ల స్థాయికి వృద్ధి చెందనుంది. కృత్రిమ మేధ వినియోగం పెరుగుతుండటం, ఆటోమోటివ్ పరిశ్రమ వృద్ధి చెందుతుండటం, డేటా సెంటర్లు విస్తరిస్తుండటం తదితర అంశాలు ఇందుకు దన్నుగా నిలవనున్నాయి. టెక్నాలజీ, మీడియా, టెలికమ్యూనికేషన్స్ భవిష్యత్తుపై డెలాయిట్ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం ప్రస్తుతం 90 శాతం సెమీకండక్టర్లను భారత్ దిగుమతి చేసుకుంటోంది. అయితే, 2035 ఆఖరు నాటికి దేశీ డిమాండ్‌లో 60 శాతం చిప్స్‌ను స్థానికంగానే ఉత్పత్తి చేసుకోనుంది. 'భారత్‌లో సెమీకండక్టర్ మార్కెట్ 2024--25 ఆర్థిక సంవత్సరంలో సుమారు 45--50 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉండగా, గత మూడేళ్లుగా వార్షికంగా 20 శాతం మేర వృద్ధి చెందుతోందని అంచనా. ఈ నేపథ్యంలో ఏఐ, ఆటోమోటివ్స్, డేటా సెంటర్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ ఊతంతో 2030 నాటికల్లా 120 బిలియన్ డాలర్లకు, 2035 నాటికి 300 బిలియన్ డాలర్లకు చేరొచ్చు' అని డెలాయిట్ పేర్కొంది. దేశీయంగా సెమీకండక్టర్ల డిమాండ్‌లో మొబైల్ ఫోన్లు, ఆటోమోటివ్, కంప్యూటింగ్, డేటా సెంటర్లలాంటి సెగ్మెంట్ల వాటా 70 శాతం పైగా ఉండనుంది.

### ఐదేళ్లలో 50 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ..

ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) కింద ఇప్పటికే 10 ప్రాజెక్టుల్లోకి 19 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. వీటిలో ఎనిమిది ఔట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ ..టెస్ట్ (ఓఎస్‌ఏటీ) ప్లాంట్లు, ఒక సెమీకండక్టర్ ఫ్యాబ్ ఉన్నాయి. సుమారు 20--25 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో మరో 18--20 ప్రతిపాదనలు వివిధ దశల్లో ఉన్నాయి. 'వచ్చే ఐదేళ్లలో భారత్‌లో సెమీకండక్టర్ పరిశ్రమలోకి మరో 50 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రావొచ్చు. అలాగే 2030--2035 మధ్య ఇంకో 75--80 బిలియన్ డాలర్లు వచ్చే అవకాశం ఉంది. దీంతో ఈ వ్యవస్థ మరింతగా విస్తరిస్తుంది' అని నివేదిక వివరించింది.

### భారీగా ఉద్యోగాలు..

సెమీకండక్టర్ల వ్యవస్థ విస్తరించడంతో భారీ స్థాయిలో ఉద్యోగాల కల్పన కూడా జరగనుంది. 2035 నాటికి పరిశ్రమలో సుమారు 20 లక్షల ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ఇందులో 30% ఉద్యోగాలు తయారీ కార్యకలాపాల్లో, 30% డిజైన్ సర్వీసుల్లో, మిగతా 40 శాతం ఇతరత్రా విభాగాల్లోనూ ఉంటాయి. ఈ నేపథ్యంలో పరిశ్రమ ఏటా 4,00,000--5,00,000 మందికి పరిశ్రమ సంబంధిత కోర్సులు, నైపుణ్యాల్లో శిక్షణనివ్వాల్సి ఉంటుందని నివేదిక వివరించింది. అయితే, ఈ సానుకూల పరిణామాలన్నీ కూడా వ్యూహాలను సరిగ్గా అమలు చేయడంపైనే ఆధారపడి ఉంటాయని వివరించింది. స్థలం, యుటిలిటీలు, మౌలిక సదుపాయాలకు సింగిల్ విండో విధానాన్ని అమలు చేసేందుకు కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం మరింత మెరుగుపడాల్సి ఉంటుందని పేర్కొంది. అలాగే, వార్షికంగా బడ్జెట్లో కేటాయింపులు, నిర్దిష్ట కాలపరిమితితో కూడుకున్న ప్రోత్సాహక స్కీములకే పరిమితం కాకుండా నిధుల లభ్యతపరంగా కచ్చితత్వం ఉండేలా జాతీయ స్థాయి ప్రోగ్రాంను రూపొందించాలని సూచించింది.

# ఇంధన భద్రతకు 'సౌర' భరోసా




ప్రస్తుత అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, గల్ఫ్ రీజియన్‌లో మారుతున్న పరిణామాలు ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థ ఎంత సున్నితమైందో మరోసారి గుర్తుచేశాయి. శిలాజ ఇంధనాల దిగుమతులపై భారీగా ఆధారపడే భారతదేశం వంటి దేశానికి ఇంధన భద్రత అనేది కేవలం ఆర్థిక అంశం మాత్రమే కాదు, అది ఒక వ్యూహాత్మక ప్రాధాన్యత. ఈ నేపథ్యంలో సౌరశక్తి వినియోగాన్ని గరిష్ఠ స్థాయికి చేర్చుకోవడమే మన ముందున్న ఏకైక మార్గం.

### దశాబ్ద కాలంలో ఇలా..

గడిచిన పదేళ్లలో భారత్ సౌరశక్తి రంగంలో అసాధారణ వృద్ధిని సాధించింది. భారీ సోలార్ పార్కులు, రూఫ్-టాప్ ఇన్‌స్టాలేషన్ల ద్వారా దేశీయ సోలార్ పవర్ సామర్థ్యం 130 గిగావాట్లకు చేరుకుంది. అయితే, సామర్థ్యం పెరుగుతున్న కొద్దీ ఆ విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించడంలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి.

భారీ ప్రాజెక్టులు.. వికేంద్రీకృత వ్యవస్థ

భారీ సోలార్ ప్లాంట్లు (ఎల్ఎస్ఎస్) తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వాటికి ప్రధాన అడ్డంకి ట్రాన్స్‌మిషన్ (సరఫరా) వ్యవస్థ. మారుమూల ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను నగరాలకు చేరవేయడానికి భారీ వ్యయంతో కూడిన కారిడార్లు అవసరం. దీనివల్ల విద్యుత్ నష్టాలు పెరగడం, మౌలిక సదుపాయాల కల్పనలో ఆలస్యం కారణంగా విద్యుత్ తరలింపు నిలిచిపోతోంది. దీనికి ప్రత్యామ్నాయంగా 'పీఎం సూర్య ఘర్' వంటి పథకాలు గృహ వినియోగదారులను ప్రోత్సహిస్తున్నాయి. ఇందులో భాగంగా విద్యుత్ ఎక్కడైతే ఉత్పత్తి అవుతుందో అక్కడే వినియోగిస్తున్నారు. దీనివల్ల గ్రిడ్‌పై ఒత్తిడి తగ్గుతుంది.

### గ్రిడ్ నిర్వహణలో సాంకేతిక ఇబ్బందులు



సాధారణంగా విద్యుత్ గ్రిడ్లు ఒకే దిశలో (పవర్ ప్లాంట్ నుంచి వినియోగదారుడికి) ప్రవహించేలా రూపొందించబడ్డాయి. కానీ రూఫ్-టాప్ సోలార్ వల్ల విద్యుత్ రెండు వైపులా ప్రవహిస్తుంది. దీనివల్ల గ్రిడ్ అస్థిరతకు దారితీసే ప్రమాదం ఉంది. సంపన్న వినియోగదారులు సోలార్ వైపు మళ్లడంతో డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు నష్టపోతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. కొన్ని రాష్ట్రాలు అదనపు ఛార్జీలు విధిస్తూ సోలార్ వినియోగాన్ని పరోక్షంగా నిరుత్సాహ పరుస్తున్నాయనే వాదనలున్నాయి.

### సవాళ్లు - పరిష్కారాలు

సౌర విద్యుత్ ఉత్పత్తి మధ్యాహ్నం వేళలో గరిష్ఠంగా ఉంటుంది, కానీ ఆ సమయంలో గృహాల్లో వినియోగం తక్కువగా ఉంటుంది. సాయంత్రం వేళల్లో డిమాండ్ పెరిగినప్పుడు సౌర ఉత్పత్తి ఉండదు. దీనినే అంతర్జాతీయంగా 'డక్ కర్వ్' సమస్య అంటారు. దీనిని అధిగమించడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. పగటిపూట మిగిలిన విద్యుత్‌ను భద్రపరిచి రాత్రి వేళల్లో వాడుకోవాలి. విద్యుత్ సమృద్ధిగా ఉన్న సమయంలో రేట్లు తగ్గించి వినియోగదారులను ఆ సమయంలోనే ఎక్కువ విద్యుత్ వాడేలా ప్రోత్సహించాలి.

### సరికొత్త వ్యూహం.. సోలార్, ఈవీ అనుసంధానం

ప్రస్తుతం భారత్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కొరత. ప్రభుత్వం పీఎం-డ్రైవ్ పథకం ద్వారా ఛార్జింగ్ స్టేషన్లను విస్తరించాలని చూస్తోంది. సగటున ఒక ఇంటిపై ఉండే 3 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ నుంచి వచ్చే మిగులు విద్యుత్ తక్కువగా ఉండొచ్చు. కానీ ఒక అపార్ట్‌మెంట్ లేదా కాలనీలోని ఇళ్లన్నీ కలిపి ఆ మిగులు విద్యుత్‌ను అక్కడే ఉండే పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ పాయింట్లకు మళ్లించవచ్చు. తూత్తుకుడిలోని వీవోసీ పోర్ట్ ఇప్పటికే ఈ నమూనాను విజయవంతంగా అమలు చేస్తోంది. స్థానిక సౌర విద్యుత్‌ను అక్కడే ఈవీ వినియోగానికి అనుసంధానించడం ద్వారా భారీగా ఖర్చు తగ్గించుకున్నారు. భారతదేశ ఇంధన భవిష్యత్తు సౌరశక్తి, ఎలక్ట్రిక్ వాహనాల అనుసంధానంలోనే ఉంది. డిస్కంలు సోలార్‌ను ఒక ముప్పుగా కాకుండా ఒక అవకాశంగా భావించి స్మార్ట్ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. అప్పుడే నిజమైన ఇంధన స్వయంసమృద్ధిని సాధించగలం.

# 'అసలుకు అచ్చుగుద్దినట్లు చేస్తే ఊరుకోం'

## సీడ్యాన్స్ 2.0ను నిలిపేసిన చైనా
## కాపీరైట్ నిబంధనల ఉల్లంఘనలే కారణం




**ప్రపంచవ్యాప్తంగా టిక్‌టాక్, క్యాప్‌కట్ వంటి యాప్‌లతో సంచలనం సృష్టించిన చైనా కంపెనీ 'బైట్‌డ్యాన్స్'కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తన ప్రతిష్టాత్మకమైన ఏఐ వీడియో జనరేషన్ మోడల్ 'సీడ్యాన్స్ 2.0' గ్లోబల్ లాంచ్‌ను కంపెనీ నిరవధికంగా నిలిపివేసింది. హాలీవుడ్ అగ్రశ్రేణి నిర్మాణ సంస్థల నుంచి కాపీరైట్ ఉల్లంఘన నోటీసులు రావడమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది.**

### వివాదానికి కారణం ఇదే..

సీడ్యాన్స్ 2.0 సృష్టించే వీడియోలు అచ్చం హాలీవుడ్ భారీ బడ్జెట్ చిత్రాలను తలపిస్తున్నాయి. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన కొన్ని క్లిప్స్ చిత్ర పరిశ్రమను విస్మయానికి గురిచేశాయి. అందులో హాలీవుడ్ నటులు బ్రాడ్ పిట్, టామ్ క్రూజ్ మధ్య జరిగిన పోరాట దృశ్యాలు రియలిస్టిక్‌గా ఉన్నాయి. ఐకానిక్ క్యారెక్టర్లుగా పేరున్న స్పైడర్ మ్యాన్, వెనమ్ వంటి సూపర్ హీరోలతో పాటు ప్రముఖ యానిమేషన్ క్లిప్‌లను ఈ ఏఐ మోడల్ అత్యంత నాణ్యతతో సృష్టించింది. దాంతో తమ మేధో సంపత్తిని అనుమతి లేకుండా ఈ మోడల్‌కు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించారని హాలీవుడ్ స్టూడియోలు మండిపడుతున్నాయి.

### హాలీవుడ్ దిగ్గజాల ధ్వజం

ప్రముఖ నిర్మాణ సంస్థ డిస్నీ గత నెలలోనే బైట్‌డ్యాన్స్‌కు 'సీజ్ అండ్ డెసిస్ట్' (నిలిపివేత) లేఖను పంపింది. తమ కంటెంట్‌ను అనుమతి లేకుండా వాడుకున్నారని డిస్నీ ఆరోపించింది. మరోవైపు, పారామౌంట్ స్కైడాన్స్ సైతం రంగంలోకి దిగింది. 'స్టార్ ట్రెక్, ది గాడ్ ఫాదర్, సౌత్ పార్క్ వంటి మా ఐకానిక్ చిత్రాల హక్కులను బైట్‌డ్యాన్స్ ఉల్లంఘించింది' అని పారామౌంట్ స్పష్టం చేసింది. సీడ్యాన్స్ 2.0 ప్రస్తుతం చైనాలో మాత్రమే అందుబాటులో ఉంది. ఈ ప్లాట్‌ఫామ్‌ను ప్రొఫెషనల్ ఫిల్మ్ మేకింగ్, ఇ-కామర్స్, అడ్వర్టైజింగ్ రంగాల్లో విప్లవాత్మక మార్పుల కోసం రూపొందించారు. ఒకవేళ ఇది గ్లోబల్ మార్కెట్లోకి వస్తే హాలీవుడ్ ఉనికికే ప్రమాదమని విశ్లేషకులు భావిస్తున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




## ప్రత్యేకత తెలంగాణ ఉద్యమకారుడు

## కవి రచయిత సంతపురి నారాయణరావు మృతి

**స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి. తెలంగాణ ఉద్యమకారులు.**

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, కవి రచయిత. సంతనూరు నారాయణరావు , ఆకస్మికంగా, మరణించారని తెలుపుటకు చింతిస్తున్నాం.. ఆదివారం సాయంత్రం గడియారం సెంటర్లో అమరవీరుల స్మారక స్థూపం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు.. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి వారి మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ.. తన ఆరోగ్యం సహకరించకపోయినా.. తెలంగాణ రాష్ట్రం మీద ఉన్న మమకారంతో ప్రతి కార్యక్రమంలోనూ ముందుండేవారని... కవిగా రచయితగా ఆదరణ పొందారని, వారి మరణం తెలంగాణ ఉద్యమకారులు అందరినీ కలచి వేసిందని... వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని... వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ గుండు వెంకటేశ్వర్లు, ఏఎంసీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్.. బక్క పిచ్చయ్య,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వేణు సంకోజు నగరపార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, బండారు శంకర్,సాగర్ల సత్తయ్య, మీ రెడ్డి యాదగిరి రెడ్డి,ల తో పాటు పలువురు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రఉద్యమకారులు.. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు.

## ఎమ్ఆర్పీఎస్, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షులుగా జగపతి అంజయ్య మాదిగ...



**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్ఆర్పీఎస్)ఎమ్ఎస్పీ వ్యవస్థాపకులు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎమ్ఆర్పీఎస్, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షులుగా జగపతి అంజయ్య, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ రావుగళ్ళ బాబు మాదిగ ప్రకటించారు ,నూతన కార్యవర్గం ఎమ్ఆర్పీఎస్ ఎమ్ఎస్పీ రాజ్యాధికార సూచన మేరకు, అధికార ప్రతినిధిగా సాంసంగ్ మాదిగ, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షులుగా సుదర్శన్ మాదిగ, ఎమ్ఎస్పీ అధికార ప్రతినిధిగా సింగారం దాసరి రాజు మాదిగ నియామకాలు జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మందా కృష్ణ మాదిగ ఆశీస్సులతో, రాజ్యాధికార సూచన మేరకు ఎమ్ఆర్పీఎస్ /ఎమ్ఎస్పీ శేరిలింగంపల్లి మండల కార్యక్రమాలను బలోపేతం చేస్తామని, మాదిగ రిజర్వేషన్ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐత రమేష్ మాదిగ, సింగ దాసరి,నరేష్ మాదిగ, రాజేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కులు, ప్రత్యేక గుర్తింపును కాపాడుకోవాలి

**క్షేత్రబంధన్ విముక్తి పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 20 :** నాందేడ్ జిల్లా కిన్వట్‌లోని ఎం.కె. గార్డెన్ మంగళ్ కార్యాలయంలో నిర్వహించిన ఆదివాసీ క్షేత్రబంధన్ ముక్తి దిన కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారు పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడారు. ఆదివాసీలకు ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం ఉన్నాయని, వారి ప్రత్యేక గుర్తింపు, హక్కులు, అస్తిత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఆదివాసీల ప్రత్యేక మత, సాంస్కృతిక గుర్తింపుకు జనగణనలో తగిన ప్రాధాన్యత కల్పించాలని, జనగణనలో ఆదివాసీల ప్రత్యేక మత, సాంస్కృతిక గుర్తింపుకు ప్రత్యేక కోడ్ కల్పించాలనే డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని అన్నారు. అలాగే భూమి--అటవీ హక్కులు, విద్య, ఉపాధి వంటి అంశాల్లో ఆదివాసీలకు న్యాయం జరిగేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.క్షేత్రబంధన్ నుంచి విముక్తి కోసం ఆదివాసీలు సాగించిన పోరాటం చరిత్రలో కీలక ఘట్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో ఆదివాసీల హక్కులు, ప్రత్యేక గుర్తింపు, సంస్కృతి పరిరక్షణ కోసం ప్రజాప్రతినిధులు, మేధావులు, యువత ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## LOC చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 20 :** అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు మంజూరైన గూజ చెక్కులను బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు. సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ గ్రామానికి చెందిన దండుగుల వర్షిని కుటుంబానికి మెరుగైన వైద్యం కోసం రూ.1 లక్షల గూజ చెక్కును అందజేశారు. అదేవిధంగా ఖానాపూర్ మండలం సుర్జాపుర్ చెందిన ఏలిశెట్టి మల్లయ్య కుటుంబానికి వైద్య చికిత్స నిమిత్తం రూ 1.50 లక్షలు గూజ చెక్కును అందజేశారు. ఆపద సమయంలో తమ కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు బ్రిక్స్ ఆమోదం: పహల్గాం దాడి, ఏకపక్ష సుంకాలు, గాజా, పాలస్తీనాపై డిక్లరేషన్ ఏం చెప్పింది



దిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ 2026 సదస్సు 'న్యూదిల్లీ డిక్లరేషన్'ను ఆమోదించింది. ఈ డిక్లరేషన్‌లో ఉగ్రవాదాన్ని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. కారణం, ఉద్దేశం ఏదైనప్పటికీ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సమర్థించలేమని స్పష్టం చేశాయి. 26 మంది ప్రాణాలను బలిగొన్న '2025 ఏప్రిల్ 22 నాటి జమ్మూకశ్మీర్ ఉగ్రదాడి'ని న్యూదిల్లీ డిక్లరేషన్ ఖండించింది. ఉగ్రవాదం, దానికి అందుతున్న ఆర్థిక సాయం, సరిహద్దుల ఆవల నుంచి సాగుతున్న ఉగ్రవాద కార్యకలాపాలతో పాటు వారికి ఆశ్రయం కల్పించే చర్యలను ఉమ్మడిగా ఎదుర్కొంటామని బ్రిక్స్ దేశాలు పునరుద్ఘాటించాయి. ఉగ్రవాదానికి ఆర్థిక సహాయం, మానవ అక్రమ రవాణా, ఆయుధాల అక్రమ రవాణా, మనీలాండరింగ్, సైబర్ నేరాలు, అవినీతి, డిజిటల్ మోసాల కట్టడికి పరస్పర సహకారాన్ని మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపాయి. ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న వ్యవస్థీకృత ముఠాలను మట్టుబెట్టడం, నేరాల ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకోవడం, బాధితులకు రక్షణ కల్పించడం లాంటి అంశాలపై డిక్లరేషన్ దృష్టి సారించింది.

## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్:** దేవరకొండ మండలం కొమ్ముతండాలోని భీమనపల్లి చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి సంబంధించి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌తో కలిసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదివారం నిమజ్జన ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.నిమజ్జనానికి వచ్చే భక్తులు, వినాయక విగ్రహాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. చెరువు వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్ళు, రెస్క్యూ సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన చోట క్రేన్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.నిమజ్జన ప్రాంతంలో తగినంత లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిమజ్జనానికి వచ్చే ప్రతి వినాయక విగ్రహాన్ని రిజిస్టర్‌లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,విగ్రహాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నట్లు వెల్లడించారు.భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు.అవసరమైన ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు నిమజ్జన ప్రాంతానికి వచ్చినప్పుడు వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.వినాయక నిమజ్జనంలో పాల్గొనే నిర్వాహకులు, భక్తులు పోలీస్ శాఖ సూచించే భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కోరారు. గజ ఈతగాళ్లు, పోలీసు సిబ్బంది సూచనలను పాటిస్తూ ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, పారిశుద్ధ్య తదితర శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి,డీఎస్పీ,శ్రీనివాసరావు,వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోదీకి అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ ఫోన్ కాల్.. ఏం చెప్పారంటే..?



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు సందర్భంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (ఖాజు) అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ శుక్రవారం (సెప్టెంబర్ 18) ఫోన్ చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారత్-యూఏఈ సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు.న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు సందర్భంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (ఖాజు) అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ శుక్రవారం (సెప్టెంబర్ 18) ఫోన్ చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారత్-యూఏఈ సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఇంధనం, రక్షణ, సాంకేతికత, పెట్టుబడులు, ఆరోగ్యం వంటి కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించేందుకు కొత్త చర్యలపై చర్చించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. భారత్-యూఏఈ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై ఇరువురు నేతలు దృష్టి సారించారు. అలాగే, న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాన్ని భారత్ విజయవంతంగా నిర్వహించినందుకు ఖాజు అధ్యక్షుడు ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. భారత అధ్యక్షతన బ్రిక్స్‌లో ఖాజు చురుకైన భాగస్వామ్యాన్ని మోదీ ప్రశంసించారు. ముఖ్యంగా అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖాలెద్ బ్రిక్స్ సదస్సులో పాల్గొనడాన్ని, ఖాజు సహకారాన్ని మోదీ అభినందించారు.ఇదే సమయంలో పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న పరిణామాలపై ప్రధాని మోదీ, షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వాన్ని ప్రోత్సహించే ప్రయత్నాల్లో పరస్పర సహకారం, సమన్వయాన్ని కొనసాగించాలని ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు.

## ఏపీలో రూ.15,000 కోట్ల పెట్టుబడి..

## 45 వేల మందికి ఉపాధి అవకాశాలు.. సీఎం కీలక ఒప్పందం!





ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి కీలక అడుగు పడింది. దుగరాజపట్నంలో వీణూ భాగస్వామ్యంతో రూ.15 వేల కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటు కానుంది, 45 వేల ఉద్యోగాలు. ఎస్ఐపీబీ ద్వారా మరో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు, 19 వేల ఉద్యోగాలకు ఆమోదం లభించింది. పోర్టులు, తయారీ, ఐటీ, గ్రీన్ ఎనర్జీ రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది బలం.అమరావతి, సెప్టెంబర్ 18: ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటు కోసం మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (వీణూ)తో ఏపీ ప్రభుత్వం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీ మారిటైమ్ బోర్డు--విశాఖపట్నం పోర్టు అథారిటీలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన చీంఎస్ఐ-ఊగా సంస్థతో వీణూ ఈ ఒప్పందం చేసుకుంది.

రూ.15 వేల కోట్ల పెట్టుబడి.. 45 వేల మందికి ఉపాధి

దుగరాజపట్నం గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ కోసం రానున్న ఐదేళ్లలో సుమారు రూ.15 వేల కోట్ల పెట్టుబడి పెట్టాలని వీణూ ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 45 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. షిప్‌బిల్డింగ్‌తో పాటు మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, రిపేర్, సర్వీసెస్, అనుబంధ పరిశ్రమలకు కూడా ఈ ప్రాజెక్టు ఊతమివ్వనుంది. ప్రతిపాదిత షిప్‌యార్డ్‌కు ఏడాదికి 12 లక్షల గ్రాస్ టన్నుల నౌకల నిర్మాణ సామర్థ్యం ఉండనుంది. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, ఇతర భారీ ప్రత్యేక నౌకలను నిర్మించేలా దీనిని అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సామర్థ్యాన్ని మరింత విస్తరించే అవకాశం కూడా ఉంది. దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్టు ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి సుమారు రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. ఈ క్లస్టర్‌కు వీణూను యాంకర్ షిప్‌యార్డ్‌గా ఎంపిక చేశారు.

రూ.22,177 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం

మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 21వ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. మొత్తం రూ.22,177.84 కోట్ల పెట్టుబడులు, సుమారు 19,739 ఉద్యోగాల కల్పనకు బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంధనం, ఐటీ, కమ్యూనికేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, తయారీ, పర్యాటకం, క్వాంటమ్ టెక్నాలజీ, షిప్‌బిల్డింగ్ తదితర రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులు ఇందులో ఉన్నాయి. మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డ్ రూ.8,000 కోట్ల పెట్టుబడితో ప్రాజెక్టును చేపట్టనుంది. దీనివల్ల 3,000 ప్రత్యక్ష, 5,000 పరోక్ష ఉద్యోగాలు కలగనున్నాయి. మై హోమ్ ఇండస్ట్రీస్ పల్నాడులో రూ.3,000 కోట్ల పెట్టుబడితో ప్రాజెక్టు ఏర్పాటు చేయనుంది.

హార్డ్‌వేర్ తయారీ హబ్ ఏర్పాటు!

అమరావతిలో క్వాంటమ్ హార్డ్‌వేర్, క్వాంటమ్ ఏఐ, బయోటెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో పలు సంస్థలకు కూడా ఆమోదం లభించింది. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ తయారీ హబ్‌లను అభివృద్ధి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సెమీకండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్, క్వాంటమ్ టెక్నాలజీ, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు.

పోర్టులు--లాజిస్టిక్స్--పరిశ్రమలకు అనుసంధానం

రాష్ట్రంలోని పోర్టులను కేవలం కార్గో రవాణా కేంద్రాలుగా కాకుండా లాజిస్టిక్స్, షిప్‌బిల్డింగ్, గోదాములు, తయారీ, అనుబంధ పరిశ్రమల సమగ్ర ఎకోసిస్టమ్‌గా అభివృద్ధి చేయాలని చంద్రబాబు సూచించారు. పోర్టులు, రైల్వేలు, రోడ్లు, ఎయిర్ కార్గో, అంతర్గత జల రవాణాను అనుసంధానం చేసి ఏపీని లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ తయారీ ఎకోసిస్టమ్ అభివృద్ధికి తైవాన్‌తో సంప్రదింపులు జరుగుతున్నట్లు మంత్రి నారా లోకేష్ తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించేందుకు 10వ తరగతి నుంచే స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు.

రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీపై ఫోకస్

రేర్ ఎర్త్ మినరల్స్ ప్రాసెసింగ్, విలువ ఆధారిత పరిశ్రమలు, పరిశోధన, తయారీ రంగాలను అనుసంధానం చేసే అవకాశాలను పరిశీలించాలని చంద్రబాబు ఆదేశించారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్ర లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వంటి రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటివరకు జరిగిన 21 ఎస్ఐపీబీ సమావేశాల్లో కలిపి 387 ప్రాజెక్టులకు ఆమోదం లభించినట్లు ప్రభుత్వం తెలిపింది. వీటి ద్వారా సుమారు రూ.14.05 లక్షల కోట్ల పెట్టుబడులు, 10.79 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉందని వెల్లడించింది. తాజాగా దుగరాజపట్నం షిప్‌యార్డ్‌తో పాటు భారీ పెట్టుబడులకు ఆమోదం లభించడంతో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి, పోర్ట్ ఆధారిత ఎకానమీపై ప్రభుత్వం మరింత దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

## చైనా అవసరాలే దానిని భారత్‌కు దగ్గర చేస్తున్నాయా



కిర్గిజిస్తాన్ రాజధాని బిష్కెక్‌లో ఈ నెల ప్రారంభంలో జరిగిన షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీతో కరచాలనం చేయడానికి ముందే బ్రిక్స్ సదస్సులో పాల్గొనడానికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌ను సందర్శించవచ్చనే ఊహాగానాలు మొదలయ్యాయి. సెప్టెంబర్ 12న 18వ బ్రిక్స్ సమావేశం కోసం షీ జిన్‌పింగ్ దిల్లీ చేరుకోవడం ద్వారా ఈ ఊహాగానాలు నిజమేనని నిరూపించారు. గత ఏడేళ్లలో జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. గల్వాన్ లోయలో భారత్- చైనా సైనికుల మధ్య హింసాత్మక ఘర్షణ తర్వాత 2025లో ప్రధాని మోదీ ఎస్‌సీఓ సమావేశానికి హాజరైనప్పుడు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు సడలి, సంబంధాలు మెరుగుపడుతున్న సంకేతాలు కనిపించాయి. గల్వాన్‌లోయలో ఘర్షణ తర్వాత పెరిగిన విద్వేషాల నడుమ జిన్‌పింగ్ భారత్ రావడానికి అంగీకరించేలా ఏం జరిగిందన్నదే ప్రశ్న. బీబీసీ న్యూస్ తెలుగు వాట్సాప్ చానల్ ఫోటో క్యాప్షన్,బీబీసీ న్యూస్ తెలుగు వాట్సాప్ చానల్‌లో చేరడానికి ఇక్కడ క్లిక్ చేయండి ప్రపంచంలో వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు చైనా ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లలోనే ఈ ప్రశ్నకు సమాధానం దాగి ఉందని నిపుణులు అంటున్నారు.భారత్- చైనా మధ్య సరిహద్దు వివాదం ఉన్నప్పటికీ వాణిజ్యపరంగా అవి ప్రధాన భాగస్వాములు.భారత, చైనా సైన్యాల మధ్య చాలాసార్లు ఉద్రిక్తతలు తలెత్తినప్పటికీ, అది ఇరు దేశాల పరస్పర వాణిజ్యాన్ని ప్రభావితం చేయలేదు. రెండు దేశాల మధ్య వాణిజ్యం 151.5 బిలియన్ డాలర్లని అయితే 2025-26లో చైనాతో భారత వాణిజ్య లోటు 112.16 బిలియన్ డాలర్లకు పైనే ఉంటుందని అంచనా.


Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\